www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
ప్రకాశం
బుధవారం 9, ఆగస్టు 2017



అనారోగ్యానికి గురైన వ్యక్తిని డోలీలో తీసుకెళ్తున్న గిరిజనులు

గిరిజనం బతుకు దుర్భరం

- విద్య, వైద్యానికి దూరం
- కొన్ని చోట్ల రవాణాకు ఆటంకం
- రోగమొస్తే డోలీయే దిక్కు
- అమలుకాని అటవీ భూ హక్కులు
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..



ఇంకొల్లు ప్రాంతంలో వర్షానికి జీవం పోసుకున్న మొక్కజొన్న పైరు

చినుకు.. చిగురు

- జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో వర్షం
- ఎండుతున్న పైర్లకు జీవం
- ఖరీఫ్ సాగుకు ఊతం
- ఒంగోలులో భారీ వాన
- లోతట్టు కాలనీలు జలమయం

15లో

వానొచ్చింది..! రైతుల్లో మోడువారుతున్న ఆశలను చిగురింపజేసింది. ఎండుతున్న పైర్లకు జీవం పోసింది. ఖరీఫ్ సాగుకు సానుకూలతను కల్పించింది. తాగునీటి ఇక్కట్ల నుంచి కొంత వరకు ఊరటనిచ్చింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా అడపాదడపా జల్లులు కురిశాయి. కొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షం పడింది. మంగళవారం అత్యధిక ప్రాంతాల్లో భారీ వాన కురిసింది. ఒంగోలులో గంటసేపు ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. కాలువలు పొంగి పొర్లడంతో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. దీంతో ప్రజలు కొంత ఇబ్బంది పడ్డారు. మొత్తంమీద తాజా వర్షం జిల్లా ప్రజలకు ఉపశమనాన్నిచ్చింది. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న సమాచారం రైతుల్లో ఆనందాన్ని నింపింది.



ఒంగోలులోని బండ్లమిట్టలో నీరు చేరిన ఇంట్లోనే వంట చేస్తున్న మహిళ



మూడో కన్ను చూస్తుంది!

- ప్రధాన పట్టణాల్లో నిఘా నేత్రాలు
- ఒంగోలుతోపాటు, ఎనిమిది ప్రాంతాల్లో సీసీ కెమెరాలు
- జిల్లా, రాజధానిలోని కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం
- ప్రైవేటు సంస్థకు బాధ్యతలు

15లో

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రధాన పట్టణాల్లో నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు శాఖ నిర్ణయించింది. అందులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సంకల్పించింది. జిల్లాలో తొలి విడత ఒంగోలు నగరంతోపాటు, దర్శి, కనిగిరి, మార్కాపురం, అద్దంకి, చీమకుర్తి, చీరాల, గిద్దలూరులలో 808 కెమెరాలు ఏర్పాటు కానున్నాయి. వీటిని ఒంగోలులోని జిల్లా కమాండ్ కంట్రోల్ రూం, రాష్ట్ర రాజధాని అమరావతిలోని సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయనున్నారు. దీని వలన ఆయా పట్టణాల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలు, ఇతరత్రా సమాచారం ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా చూసి పర్యవేక్షించే అవకాశం కలగనుంది.

ర్యాగింగ్ చేస్తే జైలుకే



గుంటూరు రేంజ్ డీఐజీ గోపాలరావు బాధ్యతల స్వీకరణ అనంతరం తొలిసారి మంగళవారం జిల్లాకు వచ్చారు. పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ర్యాగింగ్ నివారణ, రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్‌లను ఎస్పీ ఏసుబాబుతో కలిసి వాహనాలకు అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు.

3లో

గణపతి బొప్పా రావయ్యా..!

-నవరాత్రులకు సిద్ధమవుతున్న వినాయక విగ్రహాలు

-ఊరూవాడా సందడే!

ఒంగోలు కల్చరల్ : 'జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై', 'గణపతి బొప్పా మోరియా' అంటూ చిన్నాపెద్దా, ఊరువాడా ఉల్లాసంగా సందడి చేస్తూ నిర్వహించే గణపతి నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలుచోట్ల వినాయక విగ్రహాల తయారీ ఊపందుకుంది. ముఖ్యంగా నాలుగు నెలల నుంచి తయారీదారులు విగ్రహాల తయారీలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బొజ్జ గణపయ్యలు అమ్మకానికి కొలువుదీరారు. జిల్లా మొత్తమ్మీద ఏటా వందలాది వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. ఒక్క ఒంగోలు నగరంలోనే చిన్నాపెద్దా విగ్రహాలు దాదాపు 300 వరకు పూజలందుకుంటాయి. ఈ నెల 22వ తేదీ నుంచి భాద్రపదమాసం ప్రారంభం కాబోతోంది. భాద్రపద శుక్ల చవితిని వినాయకచవితిగా జరుపుకుంటాం. ఆ రోజు నుంచి వినాయక నవరాత్రులు ప్రారంభమవుతాయి.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణానికి పెనుముప్పు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసి రసాయనాలతో కూడిన రంగులు అద్దిన విగ్రహాల వాడకం పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తుందనే వాదన కొన్నేళ్లుగా పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థల వారు వినిపిస్తున్నారు. సహజంగా నవరాత్రులలో పూజించిన తర్వాత వినాయక విగ్రహాలను సముద్రంలోకానీ, దగ్గరలోని చెరువులో కానీ నిమజ్జనం చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో ఉండే హానికారక పదార్థాలు భూమిలోనూ, నీటిలోనూ కలిసి పర్యావరణాన్ని దెబ్బతీయటమే కాక నీరు కలుషితమై ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుందని వారు అంటున్నారు.

రకరకాల ఆకృతులు

ఏటేటా వినాయక విగ్రహాలు రకరకాల ఆకృతుల్లో తయారవుతున్నాయి. కొన్ని చోట్ల ఉత్సవ కమిటీ నిర్వాహకులు తమకు కావాల్సిన రీతిలో బొమ్మను ముందుగానే చెప్పి చేయించుకుంటారు. వీటిలో వినాయకుని వాహనమైన ఎలుక వాహనమే కాకుండా, సింహవాహనం, పులివాహనం, నెమలి వాహనం తదితర వాహనాలపై ఉన్న విఘ్నేశ్వరుడు, శివపార్వతులతో కూడిన విఘ్నేశ్వరుడు ఇలా ఎన్నో రకాల ఆకృతులలో విగ్రహాలను తయారు చేస్తున్నారు. మూడు అడుగుల ఎత్తు నుంచి పదిహేను అడుగుల ఎత్తు వరకు ఉండే విగ్రహాలు సైతం అమ్మకానికి సిద్ధమవుతున్నాయి.



విగ్రహాలకు రంగులు అద్దుతున్న పెయింటర్

ఖరీదూ ఎక్కువే

వినాయక విగ్రహాల ధరలు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. ఐదు అడుగుల ఎత్తు ఉండే విగ్రహం దాదాపు 5వేల రూపాయలు ఉండగా పది అడుగుల విగ్రహం ఖరీదు ఆకృతిని బట్టి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఉంది. ఇంత ధరకు అమ్మినా తమకు మిగిలేది పెద్దగా ఏమి ఉండదని తయారీదారులు వాపోతున్నారు. విగ్రహాల తయారీలో వాడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కర్రలు, రంగుల ధరలు విపరీతంగా పెరగటం, తయారు చేసే నైపుణ్యం కలిగిన పనివాళ్ల కూలి రేట్లు, స్థలం అద్దెలు పెరగటం ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఒక్కొక్క సంవత్సరం కొన్ని విగ్రహాలు అమ్ముడుపోకుండా మిగిలిపోయి నష్టం చవిచూడాల్సివస్తుందని తయారీదారులు వాపోతున్నారు.





అందంగా ముస్తాబైన వినాయకులు



తుదిమెరుగుల్లో విగ్రహాలు

పోరాటంతోనే దళితులకు భూములు

దేవరపల్లి ఘటనలో రాష్ట్ర మంత్రి ఆనంద్‌బాబు కృషి అభినందనీయం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

పర్చూరు : దేవరపల్లి చెరువు భూములు దళితులకు అప్పగించటం వెనుక ప్రజా సంఘాల పోరాటం ఎంతో ఉందని, అందులో రాష్ట్ర మంత్రి ఆనంద్‌బాబు కృషి అభినందనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు చెప్పారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల ఆడిటోరియం ఆవరణలో దేవరపల్లి దళిత రైతుల భూసాధన సంఘీభావ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి పెంట్యాల హనుమంతురావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి మధు మాట్లాడుతూ దేవరపల్లి చెరువు భూములను స్థానికులు కొందరు ఆలోచన పరిజ్ఞానం లేకుండా లాక్కున్నారని, ప్రభుత్వం తిరిగి దళితుల సమస్యలను ఆలకించి వారి భూములను వారికి ఇవ్వటం హర్షణీయమని చెప్పారు. సమన్వయంతో ఐక్యంగా ముందుకు వెళితే ఎంతటి సమస్యను అయినా సాధించుకోవచ్చన్నారు. మంత్రి ఇచ్చిన మాట ప్రకారం 3, 4 రోజుల్లో చెరువును చదును చేసి దళితులకు అప్పగించాల్సిన బాధ్యత వారిపై ఉందని చెప్పారు. నియోజకవర్గంలో నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా భూములు కోల్పోయిన గ్రామాల్లో తిరిగి పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. తాము తలపెట్టే పాదయాత్రకు దేవరపల్లి దళితులే నాయకత్వం వహిస్తారని చెప్పారు. జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సీపీఐ. ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు సింగరాజు వెంకట్రావ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు తొండెపు బుచ్చయ్య, కందిమళ్ల రామకోటేశ్వరావు, ఆర్.మోహన్, కోటా హరిప్రసాద్, తోకల కృష్ణమోహన్, కొసనా రాంప్రసాద్, జాలా అంజయ్య, అహ్మద్, కరువది సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మధు వేదికపై అఖిల పక్ష నేతలు

పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం

- వారి ఖాతాల్లో రూ.8.74కోట్లు జమ

- 2015 రెండు సీజన్లలో రైతులు చెల్లించిన ప్రీమియం రూ.10కోట్లు

- లబ్ధిపొందింది 20శాతమే

- ఇక పంటల బీమా ప్రీమియం సమాచారమే లేని అధికారులు

ఒంగోలు వ్యవసాయం : రైతులకు స్వల్ప చేయూత లభించింది. వర్షాభావం వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం మంజూరైంది. వాతావరణ బీమా పథకాల కింద 2015 ఖరీఫ్, రబీలో పంటలు నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్టపరిహారం సోమవారం జమ అయింది. 2016 రబీలో పంటలు నష్టపోయిన రైతులకూ మరో నెలలో పరిహారం అందనుంది.

2015 ఖరీఫ్, రబీలో వివిధ పంటలు సాగు చేసిన 36,396మంది రైతులు రూ.10,04,16,542 ప్రీమియం చెల్లించారు. వీరిలో 7,290 (20శాతం) మంది రైతులకు సంబంధించిన పంటలు దెబ్బతిన్నాయి. ఈ మొత్తానికి పరిహారం కింద రూ.8.74కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. మొత్తం మీద రైతులు చెల్లించిన ప్రీమియం కన్నా వారు పొందిన లబ్ధి తక్కువే కావడం గమనార్హం.

ఖరీఫ్‌లో లబ్ధి పొందిన రైతులు 2,746

జాతీయ వ్యవసాయ బీమా పథకం కింద జిల్లాలో 11,569మంది రైతులు 3,33,33,578 ప్రీమియం చెల్లించారు. పంట నష్టపోయిన రైతుల సంఖ్య 2,746. వీరి ఖాతాలకు రూ.2,85,26,441 జమ అయింది. ఈ మొత్తం రైతులు చెల్లించిన ప్రీమియం కన్నా తక్కువే.

రబీలో 913 మంది...

జాతీయ వ్యవసాయ బీమా పథకం కింద 913మంది రైతులు రూ.24,10,071 ప్రీమియం చెల్లించారు. వీరందరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ గుర్తించింది. రైతుల ఖాతాల్లో



రూ.1,38,54,100 పరిహారం జమ అయింది. ఆ సీజన్‌లో మొత్తం రైతులు నష్టపోవడం వల్ల వీరు చెల్లించిన ప్రీమియం కన్నా పరిహారం అదనంగా వచ్చింది.

2016 నుంచి ప్రధానమంత్రి ఫసల్ బీమా

2016 ఖరీఫ్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యెజన కింద 23,914 మంది రైతులు రూ.6,46,72,893 ప్రీమియం చెల్లించారు. పంట దెబ్బతిన్న 3,901మంది రైతులకు రూ.4,50,76,673 వారి ఖాతాల్లో జమ అయింది. చెల్లించిన ప్రీమియం కన్నా లబ్ధి పొందిన మొత్తం తక్కువగానే ఉంది.

ఫసల్ బీమా యోజన సమాచారంపై అధికారుల మధ్య గందరగోళం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం గడువు జూలై 31వ తేదీతో ముగిసింది. ఇప్పటి వరకు అధికారుల వద్దకు బీమా తీసుకున్న వారి సమాచారం రాలేదు. పంటల బీమా పథకం ప్రీమియం చెల్లింపు వివరాలు చెప్పడంలో అధికారుల మధ్య పొంతన లేదు. ఒకరు, చెప్పే, దానికి మరొ కరు చెప్పేదానికి సామీప్యత లేదు. వ్యవసాయశాఖ అధికారులను ప్రీమియం వివరాలు అడిగితే తమ వద్ద లేదని, ఎల్‌డీఎం చెబుతారని బదులిచ్చారు. ఎల్‌డీఎంను అడిగితే తన వద్దకు సమాచారం రాదని చెప్పారు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకునే రైతుకు నేరుగా బ్యాంకు అధికారులే ప్రీమియం జమ చేస్తారు. ఆ సమాచారమే అధికారుల వద్ద సక్రమంగా ఉండడంలేదు. బ్యాంకుల్లో రుణాలు తీసుకోని రైతుల పరిస్థితి గందరగోళంగా ఉంది. మీ సేవలో, ప్రైవేటు ఏజెన్సీల వద్ద రైతులు ప్రీమియం చెల్లిస్తారని, అక్కడ నుంచి తమకు సమాచారం రావడంలేదంటూ వ్యవసాయ అధికారులు చేతులు దులిపేసుకుంటున్నారు.

ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చేస్తే జైలుకే!

● వాహనాలకు పోస్టర్లు అంటించిన డీఐజీ గోపాలరావు ● శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌పై పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఐజీ గోపాలరావు, ఎస్పీ ఏసుబాబు

ఒంగోలు క్రైం: శాంతి భద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ అనేక చర్యలు చేపట్టిందని గుంటూరు రేంజి డీజీఐ కేవీవీ గోపాలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష అనంతరం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ గుంటూరు రేంజి పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డీజీపీ సాంబశివరావు ఆదేశాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ర్యాగింగ్, ఈవిటీజింగ్ పాల్పడవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ఆలాంటి చర్యలకు పాల్పడి జైలు పాలు కావద్దన్నారు. దొంగతనాలు అరికట్టేందుకు సీసీటీవీ కేమెరాలను వినియోగంలోకి తెస్తున్నామన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ జిల్లాలో ప్రవేశపెట్టారన్నారు. సాంకేతికతో కేసుల దర్యాప్తు సాగుతోందన్నారు. చీరాల సబ్‌డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారించామని అక్కడ పోలీసింగ్ పరిస్థితి సక్రమంగా లేదని ఆయన అంగీకరించారు.

మానవ అక్రమ రవాణాపై రేంజి పరిధిలో సమీక్ష నిర్వహించి మిస్సింగ్ కేసులపై దృష్టి పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేవరపల్లి ఘటనలో శాంతి భద్రతల సమస్య తలత్తెకుండా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. తొలుత జిల్లా పోలీసు అధికారులతో ఐటీకోర్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.

అనంతరం రహదారి భద్రత, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు సం బంధించి పోస్టర్లను బస్సు, ఆటోలకు డీఐజీతో పాటు ఎస్పీ బి.సత్యఏసుబాబు స్వయంగా అంటిం చారు. సబ్‌డివిజన్ స్థాయి అధికారులకు పోస్టర్లను డీఐజీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఏబీటీఎస్ ఉదయ రాణి, శివారెడ్డి, డీఎస్పీలు జి. శ్రీనివాసరావు, ప్రకాశరావు, ప్రేమ్‌కాజల్, ఓఎస్డీ లావణ్యలక్ష్మి, ట్రాఫిక్ డీఎస్పీ రాంబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మరియ దాసు తదితరులు పాల్గొన్నారు.

దారి దోపిడీ

● ఆటో డ్రైవర్‌పై కత్తులతో దాడి ● రూ.10వేలతో పరార్



దాడిలో గాయపడ్డ సయ్యద్ అబ్దుల్లా

మార్టూరు: జాతీయ రహదారిపై దారి దోపిడీ జరిగింది. ఇద్దరు దోపిడీ దొంగలు ఆటో డ్రైవర్‌పై కత్తులతో దాడి చేసి రూ.10వేలు అపహరించుకుపోయారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన సయ్యద్ అబ్దుల్లా టాటా ఏస్ వాహనంలో భద్రాచలం సమీపంలోని రాయగూడెం నుంచి జామాయిల్ మొక్కల లోడుతో అద్దంకి వచ్చేందుకు సోమవారం బయలు దేరాడు. మంగళవారం వేకువజామున 4 గంటల సమయానికి మార్టూరు మండలం ఇసుక దర్శి సమీపానికి చేరుకున్నాడు. జాతీయ రహదారి వెంబడి రంగనాయక స్వామి దేవాలయం ఎదురు లారీ పార్కింగ్ చేసి ఉండటంతో టాటా ఏస్ వాహనం కూడా ఆపి బహిర్భూమికి వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత బయలుదేరుతుండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తులతో బెదిరించారు. వారితో వాగ్వివాదం జరుగుతుండగా పలు చోట్ల కత్తులతో దాడి చేసి టాటా ఏస్ వాహనంలో ఉన్న రూ.10వేలు తీసుకొని పరారయ్యారు. గాయాలతో అబ్దుల్లా టోల్ గేట్ వరకు వచ్చి అక్కడ సిబ్బందికి విషయం చెప్పటంతో వాహనాన్ని అక్కడే పార్కింగ్ చేయించి హైవే అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అద్దంకి పోలీసులు వివరాలు నమోదు చేసుకొని కేసును మార్టూరు స్టేషన్‌కు బదలాయించారు.

అర్థరాత్రి పేకాట స్థావరంపై దాడి



పట్టుబడిన జూదరులు, స్వాధీనపర్చుకున్న నగదు, సెల్‌ఫోన్లు చూపుతున్న డీఎస్పీ

● 15 మంది అరెస్టు ● తప్పించుకోబోయి ఒకరికి గాయాలు
● రూ.3లక్షలు నగదు, 2 కార్లు, 2 మోటార్ సైకిళ్లు, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం

పొదిలి : పోలీసులకు సోమవారం అర్థరాత్రి వచ్చిన సమాచారంతో అప్రమత్తమై పేకాట స్థావరంపై దాడి చేసి 15 మంది జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3లక్షల 600 నగదు, రెండు కార్లు, రెండు బైక్‌లు, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఒకరికి తీవ్రగాయాలు కాగా ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆ వివరాలను దర్శి డీఎస్పీ రాంబాబు విలేకరులకు తెలిపారు. పొదిలి ప్రాంతంలో పలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని పేకాట నిర్వహిస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పొదిలి ఎస్ఐ ఎస్.సుబ్బారావు వ్యూహాత్మకంగా తమ సిబ్బందితో ఆముదాల పల్లి గ్రామపరిధిలో చదలగుంట వాగు దగ్గర పేకాట శిబిరంపై దాడి చేసి జూదరులను అరెస్టు చేశారని డిఎస్పీ రాంబాబు తెలిపారు. దర్శి మండలం చందలూరుకు చెందిన గాజుల వెంకటపతి పేకాట శిబిరం నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించాడన్నారు. జిల్లాలోని దర్శి, కొండెపి, చీమకుర్తి, ఒంగోలు, చీరాల పాటు పొరుగున ఉన్న గుంటూరు జిల్లా నుంచి కూడా జూదరులు కూతముక్క ఆటలో పాల్గొన్నారని చెప్పారు. పట్టుబడిన వారిపై ఆర్డీవో కోర్టుకు అప్పచెప్పనున్నట్లు తెలిపారు. జూదరులపై రౌడీషీట్ తెరుస్తామన్నారు. జూదం, వ్యభిచారం, కోడిపందాలు, క్రికెట్ బెట్టింగులు, బెల్టు దుకాణాల నిర్వహణ వంటి అసాంఘిక చర్యలకు పాల్పడి వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. దాబా హోటల్‌లో మద్యం తాగడం నిషేధమని, మద్యం తాగుతూ పట్టుబడితే రెస్టారెంటు యాజమానులతో మద్యం దుకాణం యాజమానులపై కేసులు పెట్టతామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుబ్బారావు, సిబ్బందిని ఎస్పీ సత్యఏసుబాబు అభినందించారని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ ఎం.శ్రీనివాసులు, ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: కూనిపాలెం పొలాల్లో పేకాట శిబిరంపై ఎస్ఐ వావిలాల సుబ్బారావు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.60వేలు స్వాధీనపర్చుకుని, కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు మట్కా బుకీల అరెస్టు రూ.13,835 స్వాధీనం

కొమరోలు : మట్కా ఆడుతున్న 6 గురి బుకీలను అరెస్టు చేసి, వారి నుంచి రూ.13,835 నగదు స్వాధీనం చేసుకున్న సంఘటన కొమరోలులో మంగళవారం జరిగింది. ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మట్కా ఆడుతున్నట్లు అందిన సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించి ఖాజావలి, క్రిష్ణమాచారి, సుబ్బరాయుడు, రామయ్య, మహబూబ్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న స్లిప్‌లతోపాటు నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. వారిని బుధవారం గిద్దలూరు కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈదాడిలో కానిస్టేబుళ్లు చౌదరి, విజయ్‌కుమార్, శివక్రిష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో సారా బట్టీల జోరు

● ఎక్సైజ్ అధికారుల దాడులు
● బెల్లం ఊట ధ్వంసం
● 5 లీటర్ల స్వాధీనం

పుల్లలచెరువు : గ్రామాల్లో బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపటంతో సారా విక్రయాలు జోరుగా అందుకున్నాయి. మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులు పుల్లలచెరువు మండలంలోని కొమరోలు పంచాయతీ మూలమడుగు తాండ, యండ్రపల్లి పంచాయతీలోని చిన్న పీఆర్‌సీ, పెద్ద పీఆర్సీ తాండాల్లోని అటవీ ప్రాంతంలో కాస్తున్న నాటు సారా బట్టీలపై దాడులు జరిపారు. దీంతో 500 వందల లీటర్ల బెల్లపు ఊటతోపాటు 5 లీటర్ల సారాను స్వాధీనపర్చుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనువాసరావు తెలిపారు. గామాల్లో మద్యం విక్రయాలు నిలిచిపోవడంతో మద్యం ప్రియులు తక్కువ ధరకు దొరికే సారాను తాగుతున్నారని అన్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలు, సారా అమ్మకాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.



సారాను స్వాధీనపర్చుకుంటున్న ఎక్సైజ్ అధికారులు

బాల్యవివాహాలను అడ్డుకున్న అధికారులు

కొమరోలు : బాల్య వివాహం చేస్తున్నట్లు 1098 టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం రావడంతో మంగళవారం చైల్డ్‌లైన్ ప్రతినిధులు బాల్య వివాహాన్ని నిలుపుదల చేసిన సంఘటన కొమరోలు మండలం కూరాకువానిపల్లె గ్రామంలో జరిగింది. జిల్లా చైల్డ్‌లైన్ ప్రతినిధి మరియ దాసు, జిల్లా హ్యూమన్‌రైట్స్ ప్రతినిధి పరమేశ్వరరావు, ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, చింతలపల్లె గ్రామసర్పంచ్ జనార్దన్ నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ భారతీ భాయి, అంగన్‌వాడీ కార్యకర్త కాశమ్మ కూరాకువానిపల్లెకు చేరుకొని బా లిక పెళ్లిని అడ్డుకోవడంతోపాటు కుటుంబ పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లలోపు వివాహం చేయడం నేరమని తెలిపారు.

పాలకవీడు (రాచర్ల) : రాచర్ల మండలంలోని పాలకవీడు గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న బాలికకు ఈనెల 15వ తేదీన పెళ్లి నిశ్చయించచారు. ఇటీవలె నిశ్చితార్థం నిర్వహించారు. విషయం తెలుసుకున్న జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారి సాగర్ మండల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గాలమ్మ, చైల్డ్‌లైన్ కమిటీ సభ్యులు మరియదాసు, బాలిక చదువుతున్న అనుమలవీడు జడ్పీ పాఠశాల హెచ్‌ఎం కాశిరంగారెడ్డి పాలకవీడు గ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను విచారించి, కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, యువతిని పాఠశాలకు పంపించాలని సూచించారు. వివాహం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


నేటి నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

కంభం : మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఈ నెల 9, 10 తేదీల్లో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఎంఈవో సీహెచ్ మాధవకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సగం మంది ఉపాధ్యాయులు ఒక రోజు మిగిలిన వారు మరుసటి రోజు హాజరుకావాలన్నారు. అలాగే 11న జరిగే టెలీకాన్ఫరెన్స్‌కు ఉన్నత పాఠశాలల నుంచి తెలుగు, గణితం, బయాలాజికల్ సైన్స్, సోషల్ సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొనాలని వివరించారు.

పర్యవేక్షణ కరువై..

- అధ్వానంగా కంభం రైల్వేస్టేషన్
- కనీస వసతులు శూన్యం
- నాసిరకంగా అభివృద్ధి పనులు
- వెయిటింగ్ రూమ్‌కు తాళాలు
- పనిచేయని మంచినీటి కొళాయిలు


అలంకార ప్రాయంగా ఉన్న తాగునీటి కొళాయిలు


ఏడాదికే గుంతలు పడిన ఫ్లాట్‌ఫారం



వెయిటింగ్ రూమ్‌కి తాళాలు వేసిన దృశ్యం

కంభం : కంభం రైల్వేస్టేషన్‌లో నిర్లక్ష్యం అలుముకుంది. అధికారులు పర్యవేక్షణ లోపంతో అభివృద్ధి పనులు సక్రమంగా జరగకపోగా, కనీస వసతులు సైతం కానరావడం లేదు.

స్టేషన్ పరిస్థితి ఆదాయం బారెడు.. సౌకర్యాలు బెత్తెడు అన్న చందాన మారింది. ఇక్కడ నుంచి రోజుకు సుమారు రూ.లక్ష, ఏడాదికి రూ. 3.80 కోట్లు ఆదాయం వస్తున్నా ఆ స్థాయిలో వసతులు కల్పించడంలేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

ఏడేళ్లుగా రెండవ ఫ్లాట్‌ఫారం పనులు నత్తనడకన సాగుతున్నాయి. నాసిరకంగా చేపడుతున్నా.. పర్యవేక్షించేవారు కరువైయ్యారు. కొళాయిలు అలంకారప్రాయంగా మారాయి. అట్టహాసంగా ప్రారంభించిన నీటిశుద్ధి యంత్రాలు, కూలింగ్ మిషన్లు మూతపడ్డాయి.

ఇక్కడికి కనిగిరి, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల నుంచి నిత్యం 2 వేల మందికి పైగా ప్రయాణికులు వస్తుంటారు. వారికి సరైన రక్షణ, సౌకర్యాలు లేవు. రైళ్ల కోసం వేచి ఉండే మహిళా, పురుష ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన వెయిటింగ్ రూమ్‌లకు (ప్రయాణికులు వేచి ఉండే గదులకు) ఎప్పుడూ తాళాలు వేసే ఉంటాయి. దీంతో దూర ప్రాంతాల నుంచి రాత్రి వేళ రైల్వేస్టేషన్‌కు వచ్చే మహిళా ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఫ్లాట్‌ఫారంపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. పైపెచ్చు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గాఢాంధకారంలోనే ఉండాల్సిన దుస్థితి.

మార్కాపురం, గిద్దలూరు రైల్వేస్టేషన్‌లలో ఉన్నట్లే ఆర్‌పీఎఫ్ సిబ్బందిని ఇక్కడ కూడా ఏర్పాటుచేసి, తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నాణ్యతకు తిలోదకాలు

స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతకు తిలోదకాలు ఇచ్చాడు. స్టేషన్ ముందు సిమెంట్‌తో నిర్మించిన ఫ్లాట్‌ఫారం, స్టేషన్‌కు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయ్యాయి. పనులు చేసే సమయంలో అధికారులు పత్తా లేకపోవడమే ఇందుకు కారణం.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గిద్దలూరు : నిత్యం యోగాసాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురూజీ బీవీఎస్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కుసుమ హరనాథ మందిరం ఆవరణలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో జరిగిన యోగా శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగా సాధన, ప్రాణాయం, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని, క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. సుదర్శన క్రియ ద్వారా అనేక రకాలైన ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సత్యసాయి ధ్యానమండలి అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వలంటీర్ డి.నిరంజన్ పాల్గొన్నారు.

వరినారు కొసలను తుంచి నాటాలి


సూచనలిస్తున్న ఏవో మీరయ్య

కంభం : వరినారు కొసలను తుంచి నాటుకుంటే అందులో ఉండే పురుగు గుడ్లు వేరుచేయబడతాయని ఏవో జి.మీరయ్య తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగా మంగళవారం మండలంలోని హెచ్ గూడెం, పోరుమామిళ్లపల్లి గ్రామాల్లో పొలాల పరిశీలించారు. వరినాట్లు వేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. ప్రధాన మడిలో నారు నాటేటప్పుడు ప్రతి 2 మీటర్లకు ఒక అడుగు లేక 20 సెమీ. గానీ బార్డర్ తీసుకోవాలన్నారు. నారు నాటిన 2 లేదా 3 రోజుల తర్వాత కలుపు మందు ఎకరాకు బోటోక్లోర్ 1 లీటరు నుంచి 1.5 లీటర్లు స్ప్రే చేసుకోవాలని సూచించారు. దీని వల్ల ప్రధాన మడిలో కలుపు నెల రోజుల రాకుండా నివారించవచ్చన్నారు. కలుపు మందులు ప్రిటిలాక్లోర్ ఎకరాకు 400 నుంచి 500 మి.లీ. వరకు లేదా ఆక్సిడయార్గిన్ ఎకరాకు 20 నుంచి 100 గ్రాములు వాడవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏఈవో రామకృష్ణ, ఎంపీఈవో కవిత పాల్గొన్నారు.

పూడిపోతున్న కాశిరెడ్డి కుంట

- చెత్తాచెదారం, మురుగుతో దుర్వాసన
- నిర్లక్ష్యం, నిర్వహణ లోపమే కారణం
- ఆక్రమణలతో మరింత అధ్వానం


డంపింగ్ యార్డులా మారిన కుంట

గిద్దలూరు : పట్టణ శివార్లలోని నరవ రోడ్డు వద్ద ఉన్న కాశిరెడ్డి కుంట పూడిపోతోంది. చెత్తాచెదారం, కొబ్బరి బొండాల చిప్పలు, మురికినీటి నిండి, డంపింగ్ యార్డులా దర్శనమిస్తోంది. దీంతో దుర్వాసన వెలువడుతూ దోమలకు, పందులకు నిలయంగా మారింది. నాలుగైదు దశాబ్దాల పాటు పశువులకు తాగునీరు అందించడమే కాకుండా బట్టలు ఉతుక్కునేందుకు దోబీఘాట్‌గా ఉపయోగపడిన ఈ కుంట కొంతమేర ఆక్రమణలకు గురికాగా మిగిలిన భాగాంలో ఎక్కువ భాగం పూడిపోయింది. కొద్ది మేర మాత్రమే ప్రస్తుతం నీరు నిలువ ఉంటోంది. దీంతో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు కూడా రోజురోజుకు తగ్గుముఖం పడుతూ, బోర్లలో నీరురాని పరిస్థితి నెలకొంది. తొలుత 10 నుంచి 15 అడుగుల లోతు ఉన్న ఈ కుంట ప్రస్తుతం మూడు నాలుగు అడుగుల ఉందంటే ఏమేరకు పూడిక చేరిందో అర్థం చేసుకోవచ్చు.

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఇటీవలే మున్సిపల్ మంత్రి నారాయణ కుంటను సందర్శించి అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేస్తానని, అయితే ఇప్పటికే మున్సిపాలిటీకి మంజూరు చేసిన రూ. 10 కోట్లు నిధులను ఖర్చు చేస్తే కుంటకు నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. దీని బట్టి పాలకులు, మున్సిపల్ అధికారులు మంజూరైన నిధులను ఖర్చు చేసి కుంట అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కుంట బాగుపడితే వర్షపు నీరు నిల్వ ఉండి చుట్టు పక్కల ఉన్న వీధుల్లో భూగర్భజలాల పెరిగి, బోర్లకు పుష్కలంగా నీరు అందుతుంది. అలాగే ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్ల వెంట వాకింగ్ చేసి ప్రమాదాలకు గురికాకుండా, అందుకు చిన్నపాటి పార్కులా కుంటను అభివృద్ధి చేస్తే బాగుంటుందని పలువురు భావిస్తున్నారు.

వృద్ధాప్య పింఛన్లలో ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం నిజమే

- కార్యదర్శి విచారణ.. ఉన్నతాధికారులకు నివేదిక
- ఆంధ్రజ్యోతి వార్తకు స్పందన

రాచర్ల : మండలంలోని అనంపల్లె గ్రామంలో నలుగురి పేర్ల మీద వృద్ధాప్య పింఛన్లను ఫీల్డ్ అసిస్టెంట్ స్వాహా చేసిన విషయాన్ని ఆంధ్రజ్యోతి పత్రికలో రావడంతో అధికార యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామంలో పర్యటించి వృద్ధాప్య పింఛన్ల స్వాహాపై విచారణ జరిపారు. శిరిగిరి రంగమ్మ, శిరిగిరి గోవిందయ్య భార్య, మృతిచెందిన వారైన గురులింగాచారి, గల్లా రంగయ్య పేర్ల మీద ఫీల్డ్ అసిస్టెంట్ రూ. 16 వేలు దారి మళ్లించనట్టు గుర్తించారు. దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో నివేదికను ఎంపీడీవోకు అందచేసినట్లు కార్యదర్శి సురేష్ ఈ సందర్భంగా తెలిపారు.

కాగా, పింఛన్ల పక్కదారి పట్టిన విషయం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకోవడంతో ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో అధికారులు రంగంలోకి దిగారు.

ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలి

- ఎస్సై మల్లికార్జున

గిద్దలూరు : ప్రతి ఒక్కరూ చట్టాలతోపాటు వ్యక్తిగత హక్కులు, బాధ్యతలు తెలుసుకుని సమాజంలో ముందుకు వెళితే అందరూ సంతోషంగా ఉండవచ్చని ఎస్సై కె.మల్లికార్జున అన్నారు. మండలంలోని అంబవరం గ్రామంలో మంగళవారం హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్‌వలి మాట్లాడుతూ పిల్లలను పనులకు పంపకుండా బడులకు పంపాలని, పెద్దవారు కూడా అక్షరజ్ఞానం కలిగి ఉంటే ప్రభుత్వ పథకాలను, చట్టాలను తెలుసుకుని తద్వారా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకుడు లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై మల్లికార్జున

కొలతల ప్రకారమే పనులు చేయాలి

కొమరోలు : టీఏలు, ఎఫ్ఏలు ఇచ్చిన కొలతల ప్రకారమే ఉపాధి పనులను నిర్వహించాలని బేస్తవారపేట ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ పద్మావతి తెలిపారు. రాజుపాలెంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఉపాధి పనులు సక్రమంగా జరగడం లేదని గుర్తించిన ఆమె మంగళవారం గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. పనులు ఎందుకు జరుగడం లేదని పద్మావతి కూలీలను ప్రశ్నించగా గిట్టుబాటు కూలి అందడం లేదని, అందువల్లే పనులు చేయడం లేదని వారు సమాధానం ఇచ్చారు.

రూ. 294 గిట్టుబాటు ధరను కల్పిస్తున్నామని, సంబంధిత టీఏలు, ఎఫ్ఏలు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ఖచ్చితంగా కూలి రేట్లు పెరుగుతాయని ఆమె తెలిపారు. ఆమె వెంట ఏపీవో పుష్పారాణి ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

చినగానిపల్లి (రాచర్ల) : విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని టీడీపీ మండల అధ్యక్షుడు పగడాల శ్రీరంగం అన్నారు. చినగానిపల్లె ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రామకృష్ణమోహన్, రాజేశ్వరిలను మంగళవారం పాఠశాలలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- గౌతమ్‌నంద
శ్రీనివాస	- దర్శకుడు
వెంకటేశ్వర	- ఫిదా
నటరాజ్	- నక్షత్రం

బెల్టు షాపులు నిర్వహిస్తే సహించం

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జోసఫ్ హెచ్చరిక

మార్కాపురం: బెల్టు షాపులు నిర్వహించే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటి కమిషనర్ జి.జోసఫ్ అన్నారు. మంగళవారం మార్కాపురంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దాదాపు పూర్తిస్థాయిలో బెల్టు షాపులను అరికట్ట గలిగామన్నారు. ఇంకా ఎక్కడైనా రహస్యంగా గ్రామాలలో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జులై నెలలో 72 కోట్ల మద్యం అమ్మకాలు లక్ష్యం కాగా రూ.85 కోట్ల మద్యం వ్యాపారం జరిగినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన దుకాణ దారులు కూడా ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్మకాలు జరపాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని, రాత్రి పది గంటల తరువాత దుకాణాలు తెరిచి మద్యం అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

అనంతరం మద్యం నిల్వల గోడౌన్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. మొక్కలు నాటటం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ఆనందరావు, సీఐ శ్రీనివాసరావు, ఏఈఎస్.చంద్రశేఖరరెడ్డి, గోడౌన్ మేనేజర్ రామారావు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న డిప్యూటీ కమిషనర్ జోసఫ్

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా పొదిలి పెద్ద చెరువు

కేంద్రమంత్రిని కోరిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


కేంద్రమంత్రితో మాట్లాడుతున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్: పొదిలి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మార్చాలని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కేంద్రమంత్రిని కోరారు. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర తాగు నీటి, గ్రామీణాబివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌ను ఎంపీ కలిసి సమస్యను వివరించారు. పొదిలి ప్రాంతంలో తాగునీటి సమస్యతో పాటు ఫ్లోరిన్, అర్సెనిక్ బోరు నీటిలో అత్యధికంగా ఉందన్నారు. పొదిలి మండలం రాజుపాలెలో 11పీపీఎం ఉందని, గత్యంతరంలేక ఆ నీటిని తాగి ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారని అన్నారు. సీపీడబ్ల్యూఎస్ స్కీం కింద పొదిలి మండలంలో 29 గ్రామాలకు నీటిని ఇస్తున్నారని తెలిపారు. అయితే, ఈ పథకం 30 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేయడంతో సక్రమంగా పని చేయడం లేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. పొదిలి పెద్ద చెరువు సుమారు 700 ఎకరాల్లో ఉందని, కనీసం వంద ఎకరాల్లో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మారిస్తే అక్కడి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రూ.90 కోట్లు నిధులు విడుదల చేస్తే సమ్మర్ స్టోరేజీ నిర్మాణం పూర్తి చేయవచ్చునని ఎంపీ వైవీ తెలిపారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మార్చేందుకు నిధులు మంజూరు చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

పీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరు

ఒంగోలు కలెక్టరేట్: ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సిఫార్సుల మేరకు అనారోగ్యాంతో బాధపడుతున్న విష్ణువర్దన్‌కు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరైంది. బల్లికురవకు చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు కుమారుడు విష్ణువర్ధన్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఈ విషయాన్ని లేఖ ద్వారా పీఎం కార్యాలయానికి పంపారు. ఆ నివేదికలను పరిశీలించిన పీఎం కార్యాలయం ప్రధానమంత్రి సహాయ నిధి కింద వైద్యం కోసం రూ.3 లక్షలు మంజూరు చేస్తూ ఎంపి వైవీ సుబ్బారెడ్డికి లేఖ రూపంలో పంపారు.

నేడు ఎంపీ వైవీ రాక

ఒంగోలు లోక్ సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి బుధవారం ఒంగోలు రానున్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు విజయవాడలో బయలుదేరి రాత్రి ఏడు గంటలకు ఒంగోలు చేరుకుంటారు. స్థానిక లాయర్‌పేటలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొంటారు.


మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ పద్మావతి

ఏఆర్‌టీ కేంద్రంలో బాధితులకు మధ్యాహ్న భోజనం

ఒంగోలు నగరం: రిమ్స్‌లోని ఏఆర్‌టీ కేంద్రంలో మదర్ ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ ఈ కేంద్రానికి మందుల కోసం అనేకమంది హెచ్ఐవీ బాధితులు వస్తుంటారు. అనేక మంది బక్కచిక్కిన బాధితులు కాస్తంత కూటి కోసం ఇక్కడ అలమటించే దృశ్యాలు నిత్యం కనిపిస్తూనే ఉంటాయి. దీన్ని గుర్తించిన మదర్ ల్యాండ్ సొసైటీ ప్రతినిధులు ఇక నుంచి ప్రతిరోజూ బాధితులకు భోజనం అందించాలని నిర్ణయించారు. సీడీ-4 పరీక్షల కోసం వచ్చే వారికి భోజనం ఉచితంగా అందించే కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా అదనపు వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ ల్యాండ్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ సుజాత, శ్రీలక్ష్మి, చర్చి పాస్టర్ నతానియేలు పాల్గొన్నారు.

'మీ సేవా కేంద్రాల' పరీక్షలు రద్దు

- అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ
- త్వరలో మరలా పరీక్షలు నిర్వహణ

ఒంగోలు కలెక్టరేట్: మీ సేవా కేంద్రాల ఏర్పాటుకోసం నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. గత నెల 23న మీసేవా కేంద్రాల ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్ధులకు పరీక్షలు నిర్వహించారు. వీటికోసం 2232 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1135 మంది అర్హత ఉన్నట్లు గుర్తించారు. అయితే, మీ సేవా కేంద్రాల సీఎంఎస్ ఏజెన్సీ కేవలం 801 మందికి మాత్రమే హాల్ టిక్కెట్లు ఇచ్చినట్లు డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికి ఫిర్యాదులు అందాయి. అదే విధంగా గత నెల 23న మీసేవా కేంద్రాల ఏర్పాటు కోసం అభ్యర్థులకు పెట్టిన పరీక్షల్లో కూడా పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో వాటిపై డీఆర్వో డాక్టర్ ఎన్‌ప్రభాకర్ రెడ్డి విచారణ చేశారు. మీ సేవా కేంద్రాల కోసం ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నారు, అందులో ఎంత మందికి అర్హత ఉంది, ఎంత మందికి హాల్ టిక్కెట్లు ఇచ్చారు తదితర అంశాలపై విచారణ చేసినట్లు తెలుస్తుంది.

అయితే, 1135 మంది మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు పరీక్ష రాసేందుకు అర్హత ఉంటే కేవలం 801 మందికి మాత్రమే హాల్ టిక్కెట్లు జారీ చేయడాన్ని జిల్లా అధికారులు తీవ్రంగా పరిగణించినట్లు తెలిసింది. మరోవైపు మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు జరిగిన పరీక్షా పత్రాలను కూడా పరిశీలన చేసినట్లు తెలిసింది. ఆ పరిశీలనలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారించి ఆ పరీక్షలను రద్దు చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు నిర్వహించిన పరీక్షలను రద్దు చేయడం జరిగిందని, త్వరలో ఈ పరీక్షలను మరలా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఆర్వో ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్

ఒంగోలు నగరం: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజిని కలెక్టర్ వినయ్‌చంద్, ఇతర అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో ఉన్న ఆయన్ను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీసుధ తదితరులు కలిశారు.


కారెం శివాజీకి బొకే ఇస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

12 నుండి మనగుడి కార్యక్రమం

ఒంగోలు కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 9వ విడత మనగుడి కార్యక్రమం ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జరుగుతుందని ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రావినూతల రామకృష్ణ తెలిపారు. 12న ప్రతి మండలంలో ఒక దేవాలయంలో ఆలయశుద్ధి, 13న నగర సంకీర్తన, 14వ తేదీ ఉదయం గోపూజ, సాయంత్రం ఉట్టి ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 12 నియోజక వర్గాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని శ్రీవారి సేవకులు, భజన సమాజములు, దింసా సాహిత్య ప్రాజెక్ట్ తదితర సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

భూసేకరణను వేగవంతం చేయాలి

జేసీ నాగలక్ష్మి ఆదేశం



ఒంగోలు కలెక్టరేట్: వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక జేసీ చాంబర్‌లో మంగళవారం సాయంత్రం నడికుడి-శ్రీకాళహస్తి, చీరాల నుంచి త్రోవగుంట రోడ్డు విస్తరణపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి సత్వరమే భూసేకరణను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

భూసేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆవసరాలకు అనుగుణంగా భూసేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. ఆయా మండలాల వారీగా చేయాల్సిన భూసేకరణపై పలు సూచనలు, సలహాలును ఇచ్చారు. సమావేశంలో ఒంగోలు, కందుకూరు ఆర్డీవోలు కె.శ్రీనివాసరావు, మల్లికార్జున, సర్వే శాఖ ఎడి సురేంద్రతో పాటు పలు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

10న విద్యాసంస్థల బంద్

పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ఒంగోలు నగరం: విద్యా రంగ సమస్యల పరిష్కారానికై పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 10న జిల్లాలో విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు సంఘాల నాయకులు తెలిపారు. ఈమేరకు ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.

స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ కుమారి నంద, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్, భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సుధాకర్, ప్రగతిశీల విద్యా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగం సమస్యల వలయంలో ఉందని, వాటిని పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని మూసివేస్తూ ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న జరిగే బంద్‌లో విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు కోరారు.

అగ్రిగోల్డ్ బాధితుల కోసం చైతన్య బస్సుయాత్ర

● అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు


అగ్రిగోల్డ్ ఏజెంట్లతో మాట్లాడుతున్న నాయకులు

అద్దంకిటౌన్ : అగ్రిగోల్డ్ బాధితులు గత 30 నెలలుగా ఇబ్బందులుపడుతున్నా వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కనీసం ప్రతి పక్షం కూడా ప్రశ్నించడం లేదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు విమర్శించారు. మంగళవారం అద్దంకి మార్కెట్ యార్డులో అద్దంకి ప్రాంతంలోని అగ్రిగోల్డ్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతు సీపీఐ సహకారంతో పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను ప్రభుత్వం ప్రజా సమస్యగా తీసుకోకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అవుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో బాధితుల నిరసనతో 120 రోజులలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోలేదని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులందనీ చైతన్య పర్చుకుంటు ఈ నెల 16 తేదీ నుంచి సెప్టెంబర్ 15 తేదీ వరకు ఇఛ్చాపురం నుంచి అమరావతి వరకు అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య బస్సుయాత్రను చేపట్టడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా సెప్టెంబర్ 1న యాత్ర అద్దంకి వస్తుందని, నియోజకవర్గం పరిధిలోని అగ్రిగోల్డ్ బాధితులందరు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు మానం వెంకటనారాయణ, గొల్లపూడి వెంకటేశ్వర్లు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జి.శేషగిరిరావు, బాపుజీ, సుభానీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

● ఎమ్మెల్సీ కరణం బలరాం


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కరణం బలరాం

బల్లికురవ: తెలుగుదేశం పార్టీకి ఓట్లేసిన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ఉద్యోగులు రాజకీయాలు చేయవద్దని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి స్పష్టం చేశారు. మంగళవారం బల్లికురవ ప్రజా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో బలరాం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన టీడీపీ కార్యకర్తలు గృహాలు, పింఛన్లు అర్హులకి ఇవ్వడం లేదని, అధికారులు కూడా కొందరికే పనులు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా బలరాం గృహ నిర్మాణ ఏఈ ఉమామహేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గృహాలకి బేస్‌మెంట్ కప్పులు వేసుకున్న వారి వివరాలు ఎందుకు తీసుకోలేదని, జన్మభూమి కమిటీ ఇచ్చిన ఇళ్ల జాబితాలు ఎందుకు మంజూరుకు పంపించలేదని బలరాం ప్రశ్నించారు. అధికారులు లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని, కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తే ప్రజలే వారికి తగిన విదంగా బుద్ది చెబుతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకెళ్లానని, త్వరలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సారెద్దు పుల్లమ్మ, ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్, తహసీల్దార్ సుధాకర్, వాటర్‌షెడ్ పీవో సుస్మిత, పీఆర్ ఏఈ మాధవరెడ్డి, ఏపీవో మురళీ, టీడీపీ నాయకులు అమరనేని భాస్కరరావు, సారెద్దు వీరాస్వామి, చింతల శ్రీనివాసరావు, ఏల్చూరి రవీంద్ర, అడుసుమల్లి హర్ష, అమరనేని కాశయ్య తదితర్లు పాల్గొన్నారు.

దళితులకు పట్టాలిచ్చి ఆర్థికసాయం అందించాలి


మాట్లాడుతున్న నాయకులు

చీరాలఅర్బన్ : పర్చూరు దేవరపల్లిలో చెరువు తవ్వకం చేపట్టిన సాగు భూములను తిరిగి దళితులకే ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం సాయంత్రం చీరాల డ్రైనేజి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులకు తిరిగి భూములు దక్కాలని పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వం వెంటనే దేవరపల్లి దళితులకు సాగుభూములు కేటాయిస్తూ పట్టాలు అందజేయాలని, ప్రతి ఒక్క కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ బాపట్లపార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అమృతపాణి, చుండూరు వాసు, బలహీనవర్గాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గోశాల ఆశీర్వాదం, వైహెచ్‌పీఎస్ అధ్యక్షుడు ఎన్.ఎం.ధర్మా, కౌన్సిలర్ పోదిలి ఐస్వామి, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర చేనేత జనసమాఖ్య నాయకులు దేవనవరనాగేశ్వరరావు, దళిత గిరిజన ఫ్రంట్ కన్వీనర్ పులిపాటి బాబూరావు, దళిత చేనేత సమాఖ్య నాయకులు మద్దు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

చీరాల : చీరాలలోని గోరంట్ల సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీరాల, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.


పుస్తకాలను అందజేస్తున్న ఎస్ఐ ప్రసాద్

విద్యార్థికి ఈపూరుపాలెం ఎస్ఐ చేయూత

చీరాల : చీరాల మండల పరిధిలోని ఈపూరుపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ రమేష్, రోజా దంపతులు ఇటీవల మరణించారు. ఈనేపథ్యంలో వారి కుమారుడు ప్రవీణ్‌కు ఈపూరుపాలెం ఎస్ఐ దాసరి ప్రసాద్ స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, బూట్లు మంగళవారం అందజేశారు. అంతేగాకుండా విద్యాభారతి స్కూల్‌లో చేర్పించారు. ప్రత్యేకశ్రద్ధతో ప్రవీణ్‌కువిద్యాబుద్ధులు నేర్పాలని స్కూల్ నిర్వాహకులను ఎస్ఐ కోరారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆమంచి


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమంచి

చీరాల : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో చీరాల ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ముమ్మరంగా పాల్గొంటున్నారు. ప్రచారంలో తనదైన బాణీలో ఓటర్లను ఆకర్షించేందుకు, ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్థానిక నాయకులతో పాటు చీరాల నుంచి వెళ్లిన ఎమ్మెల్యే ఆమంచి అనుచరులు పేర్కొన్నారు.

ప్రచారంలో యడం బాలాజీ

వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ మంగళవారం నంద్యాలలో వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోండ్రు బాబ్జీ, పలువురు చీరాల నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పై అపోహలొద్దు


వ్యాక్సిన వేస్తున్న డాక్టర్ జయచంద్ర

శింగరకొండ(అద్దంకిరూరల్): పిల్లల్లో వచ్చే ప్రాణాంత కరమైన వ్యాధులు దరి చేరకుండా నిరోధించేందుకు ఎంఆర్ టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని మోదేపల్లి డాక్టర్ జయచంద్ర తెలిపారు. మంగళవారం శింగరకొండ గురుకుల పాఠశాల, వెంపరాల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా జయచంద్ర మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ఎంఆర్ టీకాలను వేయిస్తుందన్నారు. దీనిపై తల్లిదండ్రులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రామకోటేశ్వరరావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయుడి సంతాప సభ

చీరాలటౌన్ : చీరాల కేజీఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.డీ.వజ్రం సంతాపసభ బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. యూటీఎఫ్ పట్టణ కార్యవర్గ సమావేశం మంగళవారం ఉపాధ్యక్షుడు కుర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలు, పదోన్నతలు నిర్వహించాలని, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పండితుల పదోన్నతల్లో జాప్యం లేకుండా చూడాలని కోరారు. పురపాలక పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న ఫ్యాప్టో పిలుపు మేరకు మరోసారి ఉపాధ్యాయులు ధర్నాకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కె.వీరాంజనేయులు, కుర్రా శ్రీనివాసరావు, జానీభాషా, ఎ.వెంకటేశ్వరరావు, ఎస్.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకు వద్ద జంగిల్ క్లియరెన్స్

చీరాల : చీరాల పట్టణం కారంచేడు రోడ్డులోని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు వద్ద మంగళవారం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పారిశుధ్యకార్మికులు పిచ్చిమొక్కలను, చిల్లచెట్లను తొలగించారు. ప్రస్తుతం వర్షాల సీజన్ కావడంతో చిల్లచెట్లు, పిచ్చిమొక్కలు మరీ ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారకముందే వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ గణపతి, అధికారులు పాల్గొన్నారు.

వరి నారుమడి పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

చీరాలటౌన్ : వరి నారుమడి పెంపకంలో జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడి పెంచుకోవచ్చని ఏవో ఫాతిమా పేర్కొన్నారు. చీరాల మండలంలోని చీరాలనగర్, కొత్తపాలెం పంచాయతీల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి నారుమడి పెంపకంలో జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. మొలక కట్టిన విత్తనాలను 5సెంట్లలో 25కిలోలు చల్లుకుంటే ఒక ఎకరం విస్తీర్ణానికి సరిపోతుందన్నారు. విత్తనాలు చల్లే ముందే దుక్కిలో నత్రజని, భాస్వరం, పొటాష్ కిలో చొప్పున వేయాలన్నారు. చీడపీడల రక్షణకై 10రోజుల తరువాత కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160గ్రాములు చొప్పున వేయాలన్నారు. రెండు వారాల తరువాత కిలో నత్రజని, నారు పీకే వారం ముందు మరోసారి కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకుంటే నాణ్యమైన నారు తయారవుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సరిత, ఆత్మ ఏటీఎం హారిక, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ వాహనాల్లో ప్రమాణికులను తరలిస్తే చర్యలు

అద్దంకి రూరల్: ట్రాన్స్‌పోర్ట్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే పెద్ద మొత్తంలో జరిమానలు విధిస్తామని వీఆర్ ఎస్ఐ హుస్సేన్ బాషా అన్నారు. మంగళవారం చీరాల పట్టణంలోని దామావారిపాలెం సమీపంలో ఆర్టీసీ డీఎంరామ్‌మోహనరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న పలు ఆటోలను ఆపి అందులోని ప్రయాణికులను బస్సుల్లో ఎక్కించారు. సరైన ధృవపత్రాలు చూపని 11 ఆటోలకు రూ.1200 జరిమానా విధించారు.

జాతీయస్థాయి క్రీడా విజేతలకు అభినందనలు


విజేతలను అభినందిస్తున్న ప్రతినిధులు

చీరాలఅర్బన్ : జాతీయస్థాయిలో తైక్వాండో ఛాంపియన్‌షిప్ సాధించిన రహమత్‌బాషా, డెఫ్ అండ్ డమ్ ఒలింపిక్స్‌లో అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన జయశ్రీలను చీరాల రోటరీకమ్యూనిటీహాలులో మంగళవారం సాయంత్రం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు డాక్టర్ వరికూటి అమృతపాణి, ముప్వల వెంకటరమణారావు, సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధి షేక్.హుమయూన్‌కబీర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే సహించం

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జోసఫ్ హెచ్చరిక

మార్కాపురం: బెల్టు షాపులు నిర్వహించే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటి కమిషనర్ జి.జోసఫ్ అన్నారు. మంగళవారం మార్కాపురంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దాదాపు పూర్తిస్థాయిలో బెల్టు షాపులను అరికట్ట గలిగామన్నారు. ఇంకా ఎక్కడైనా రహస్యంగా గ్రామాలలో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జులై నెలలో 72 కోట్ల మద్యం అమ్మకాలు లక్ష్యం కాగా రూ.85 కోట్ల మద్యం వ్యాపారం జరిగినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన దుకాణ దారులు కూడా ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్మకాలు జరపాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని, రాత్రి పది గంటల తరువాత దుకాణాలు తెరిచి మద్యం అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

అనంతరం మద్యం నిల్వల గోడౌన్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. మొక్కలు నాటటం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ఆనందరావు, సీఐ శ్రీనివాసరావు, ఏఈఎస్.చంద్రశేఖరరెడ్డి, గోడౌన్ మేనేజర్ రామారావు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డిప్యూటీ కమిషనర్ జోసఫ్

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా పొదిలి పెద్ద చెరువు

కేంద్రమంత్రిని కోరిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



కేంద్రమంత్రితో మాట్లాడుతున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్: పొదిలి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేటీ ట్యాంకుగా మార్చాలని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కేంద్రమంత్రిని కోరారు. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర తాగు నీటి, గ్రామీణాబివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌ను ఎంపీ కలిసి సమస్యను వివరించారు. పొదిలి ప్రాంతంలో తాగునీటి సమస్యతో పాటు ఫ్లోరిన్, అర్సెనిక్ బోరు నీటిలో అత్యధికంగా ఉందన్నారు. పొదిలి మండలం రాజుపాలెంలో 11పీపీఎం ఉందని, గత్యంతరంలేక ఆ నీటిని తాగి ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారని అన్నారు. సీపీడబ్ల్యూఎస్ స్కీం కింద పొదిలి మండలంలో 29 గ్రామాలకు నీటిని ఇస్తున్నారని తెలిపారు. అయితే, ఈ పథకం 30 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేయడంతో సక్రమంగా పని చేయడం లేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. పొదిలి పెద్ద చెరువు సుమారు 700 ఎకరాల్లో ఉందని, కనీసం వంద ఎకరాల్లో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మారిస్తే అక్కడి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రూ.90 కోట్లు నిధులు విడుదల చేస్తే సమ్మర్ స్టోరేజీ నిర్మాణం పూర్తి చేయవచ్చునని ఎంపీ వైవీ తెలిపారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా మార్చేందుకు నిధులు మంజూరు చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

పీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరు

ఒంగోలు కలెక్టరేట్: ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సిఫార్సుల మేరకు అనారోగ్యాంతో బాధపడుతున్న విష్ణువర్ధన్‌కు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరైంది. బల్లికురవకు చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు కుమారుడు విష్ణువర్ధన్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఈ విషయాన్ని లేఖ ద్వారా పీఎం కార్యాలయానికి పంపారు. ఆ నివేదికలను పరిశీలించిన పీఎం కార్యాలయం ప్రధానమంత్రి సహాయ నిధి కింద వైద్యం కోసం రూ.3 లక్షలు మంజూరు చేస్తూ ఎంపి వైవీ సుబ్బారెడ్డికి లేఖ రూపంలో పంపారు.

నేడు ఎంపీ వైవీ రాక

ఒంగోలు లోక్ సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి బుధవారం ఒంగోలు రానున్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు విజయవాడలో బయలుదేరి రాత్రి ఏడు గంటలకు ఒంగోలు చేరుకుంటారు. స్థానిక లాయర్‌పేటలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొంటారు.



మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ పద్మావతి

ఏఆర్‌టీ కేంద్రంలో బాధితులకు మధ్యాహ్న భోజనం

ఒంగోలు నగరం: రిమ్స్‌లోని ఏఆర్‌టీ కేంద్రంలో మదర్ ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటుచేశారు. ప్రతిరోజూ ఈ కేంద్రానికి మందుల కోసం అనేకమంది హెచ్ఐవీ బాధితులు వస్తుంటారు. అనేక మంది బక్కచిక్కిన బాధితులు కాస్తంత కూటి కోసం ఇక్కడ అలమటించే దృశ్యాలు నిత్యం కనిపిస్తూనే ఉంటాయి. దీన్ని గుర్తించిన మదర్ ల్యాండ్ సొసైటీ ప్రతినిధులు ఇక నుంచి ప్రతిరోజూ బాధితులకు భోజనం అందించాలని నిర్ణయించారు. సీడీ-4 పరీక్షల కోసం వచ్చే వారికి భోజనం ఉచితంగా అందించే కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా అదనపు వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ ల్యాండ్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ సుజాత, శ్రీలక్ష్మి, చర్చి పాస్టర్ నతానియేలు పాల్గొన్నారు.

'మీ సేవా కేంద్రాల' పరీక్షలు రద్దు

- అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ
- త్వరలో మరలా పరీక్షలు నిర్వహణ

ఒంగోలు కలెక్టరేట్: మీ సేవా కేంద్రాల ఏర్పాటుకోసం నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు అదికారులు నిర్ధారించారు. గత నెల 23న మీసేవా కేంద్రాల ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు. వీటికోసం 2232 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1135 మంది అర్హత ఉన్నట్లు గుర్తించారు. అయితే, మీ సేవా కేంద్రాల సీఎంఎస్ ఏజెన్సీ కేవలం 801 మందికి మాత్రమే హాల్ టిక్కెట్లు ఇచ్చినట్లు డీఆర్వో డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డికి ఫిర్యాదులు అందాయి. అదేవిధంగా గత నెల 23న మీసేవా కేంద్రాల ఏర్పాటు కోసం అభ్యర్థులకు పెట్టిన పరీక్షల్లో కూడా పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో వాటిపై డీఆర్వో డాక్టర్ ఎన్‌ప్రభాకర్ రెడ్డి విచారణ చేశారు. మీ సేవా కేంద్రాల కోసం ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నారు, అందులో ఎంత మందికి అర్హత ఉంది, ఎంత మందికి హాల్ టిక్కెట్లు ఇచ్చారు తదితర అంశాలపై విచారణ చేసినట్లు తెలుస్తుంది.

అయితే, 1135 మంది మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు పరీక్ష రాసేందుకు అర్హత ఉంటే కేవలం 801 మందికి మాత్రమే హాల్ టిక్కెట్లు జారీ చేయడాన్ని జిల్లా అధికారులు తీవ్రంగా పరిగణించినట్లు తెలిసింది. మరోవైపు మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు జరిగిన పరీక్షా పత్రాలను కూడా పరిశీలన చేసినట్లు తెలిసింది. ఆ పరిశీలనలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారించి ఆ పరీక్షలను రద్దు చేస్తూ జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు నిర్వహించిన పరీక్షలను రద్దు చేయడం జరిగిందని, త్వరలో ఈ పరీక్షలను మరలా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఆర్వో ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్

ఒంగోలు నగరం: రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజిని కలెక్టర్ వినయ్‌చంద్, ఇతర అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో ఉన్న ఆయన్ను కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీసుధ తదితరులు కలిశారు.



కారెం శివాజీకి బొకే ఇస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

12 నుండి మనగుడి కార్యక్రమం

ఒంగోలు కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 9వ విడత మనగుడి కార్యక్రమం ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జరుగుతుందని ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రావినూతల రామకృష్ణ తెలిపారు. 12న ప్రతి మండలంలో ఒక దేవాలయంలో ఆలయశుద్ధి, 13న నగర సంకీర్తన, 14వ తేదీ ఉదయం గోపూజ, సాయంత్రం ఉట్టి ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 12 నియోజక వర్గాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని శ్రీవారి సేవకులు, భజన సమాజములు, దింసా సాహిత్య ప్రాజెక్ట్ తదితర సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

భూసేకరణను వేగవంతం చేయాలి

జేసీ నాగలక్ష్మి ఆదేశం



ఒంగోలు కలెక్టరేట్: వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక జేసీ చాంబర్‌లో మంగళవారం సాయంత్రం నడికుడి-శ్రీకాళహస్తి, చీరాల నుంచి త్రోవగుంట రోడ్డు విస్తరణపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి సత్వరమే భూసేకరణను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

భూసేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆవసరాలకు అనుగుణంగా భూసేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. ఆయా మండలాల వారీగా చేయాల్సిన భూసేకరణపై పలు సూచనలు, సలహాలును ఇచ్చారు. సమావేశంలో ఒంగోలు, కందుకూరు ఆర్డీవోలు కె.శ్రీనివాసరావు, మల్లికార్జున, సర్వే శాఖ ఎడి సురేంద్రతో పాటు పలు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

10న విద్యాసంస్థల బంద్

పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ఒంగోలు నగరం: విద్యా రంగ సమస్యల పరిష్కారానికై పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 10న జిల్లాలో విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు సంఘాల నాయకులు తెలిపారు. ఈమేరకు ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.

స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ కుమారి నంద, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్, భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సుధాకర్, ప్రగతిశీల విద్యా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగం సమస్యల వలయంలో ఉందని, వాటిని పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని మూసివేస్తూ ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న జరిగే బంద్‌లో విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు కోరారు.

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

నేడు ఎస్జీటీల బదిలీల ఉత్తర్వులు

ఒంగోలు విద్య: జిల్లాలో బదిలీ అయిన సెండరీగ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులు బుధవారం విడుదలవుతాయని జిల్లా విద్యాశాఖాధికారి బి.విజయభాస్కర్ తెలిపారు. మంగళవారం టీచర్ల బదిలీ ఉత్తర్వులు పాత తేదిలతో వస్తుండడంతో వాటిని నిలిపివేశారు. పాత తేదీలతో బదిలీ ఉత్తర్వులు వస్తున్న విషయాన్ని డీఈవో కమిషనర్ కార్యాలయ దృష్టికి తెచ్చారు. దీంతో కమిషనర్ బదిలీ ఉత్తర్వుల్లో పాత తేదీలను మారుస్తూ 9న ప్రస్తుత పాఠశాల నుంచి రిలీవ్ అయి, 10న కొత్తపాఠశాలల్లో చేరేలా ఉత్తర్వులిచ్చారు. ఆ ఉత్తర్వుల ప్రకారం బుధవారం బదిలీ ఉత్తర్వులు సాఫ్ట్‌వేర్‌ను మార్చి కొత్త తేదీలతో ఉత్తర్వుల వచ్చేలా ఐటి సెల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం 10 గంటల తరువాత కొత్త తేదీలతో బదిలీ ఉత్తర్వులు సిద్ధంగా ఉంటాయి. ఈ ఉత్తర్వులు డౌన్‌లోడ్ చేసుకొని ఎంఈవోలకు రిలీవింగ్, జాయినింగ్ ఉత్తర్వులు తీసుకొని కొత్త పాఠశాల్లో చేరాలని విజయభాస్కర్ కోరారు.

నేడు వివరణలు

భాషా పండితుల పదోన్నతులకు సంబంధించి అభ్యంతరాలపై కమిషనర్ కార్యాలయం బుధవారం వివరణ ఇస్తుందని డీఈవో విజయభాస్కర్ తెలిపారు. ఆ వివరాల ప్రకారం సీనియారిటీ జాబితాలను అప్‌డేట్ చేసి భాషా పండితులకు వెంటనే పదోన్నతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారమే ప్రమోషన్ కమిటీ ఆమోదం తీసుకొని గురువారం పదోన్నతులు ఇచ్చేందుకు ఫైలు సిద్ధం చేసినట్లు డీఈవో తెలిపారు.

టెలికాన్ఫరెన్స్ వాయిదా

ఉపాధ్యాయులకు ఈనెల 9,10, 11 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన టెలికాన్ఫరెన్స్‌ను వాయిదా వేస్తూ ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎంవీ.రాజ్యలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొదట జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం 9న 50శాతం మంది, 10న మిగిలిన 50శాతం మంది సెండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు, 11న స్కూలు అసిస్టెంట్లకు టెలి కాన్ఫరెన్స్‌కు హాజరు కావాల్సి ఉంది.

అయితే, 9,10తేదీల్లో బదిలీ అయిన సెంకండరీ గ్రేడ్ టీచర్లు ప్రస్తుత పనిచేస్తున్న పాఠశాలలనుంచి రిలీవ్ అయి కొత్తపాఠశాలల్లో చేరాల్సి ఉన్నందున టెలీకాన్ఫరెన్సును వాయిదా వేశారు.

ముద్రా రుణాలను పంచుకున్నారు!

- దళారుల ఇష్టారాజ్యం
- లబ్ధిదారులకు చేరింది అంతంతమాత్రమే
- కొంతమందికి సొమ్ము చేరకుండానే నొక్కేసిన దళారులు
- రికవరీలో బయటపడుతున్న వైనం

అద్దంకి: చిరు వ్యాపారులకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ముద్ర రుణాలను అందజేసింది. ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల రుణం ఇచ్చి ఎటువంటి వడ్డీ లేకుండా కిస్తీల వారీగా చెల్లించుకునే అవకాశం కల్పించింది. అయితే, ఈ ముద్రా రుణాల మంజూరు ఆయా బ్యాంక్ మేనేజర్ల అంగీకారం మేరకు జరుగుతుండటంతో పెద్ద ఎత్తున దళారులు రంగ ప్రవేశం చేశారు. ఈ రుణాల మంజూరుపై అప్పట్లోనే పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో ఆంధ్రజ్యోతి మినీలో కథనాలు ప్రచురితం కూడా అయ్యాయి. నిబంధనల మేరకు ఒక్కో కుటుంబంలో ఒకరికి మాత్రమే ముద్రా రుణం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంది.

అయితే, ఇందిరా నగర్‌లోని పోలేరమ్మ గుడి ప్రాంతంలో ఓ కుటుంబంలోని భార్యాభర్తలు ఇద్దరి పేర్లతో లక్ష రూపాయల చొప్పున ము ద్రా రుణాలు తీసుకున్నారు. వీరిద్దరి రుణాలకు ఒకరికొకరు షూరిటీగా ఉన్నారు. అదే సమయంలో వీరిద్దరి చేత మరో నలుగురికి కూడా షూరిటీ పెట్టించారు. ఆ నలుగురిలో ఒక మహిళకు రూపాయి కూడా చెందకుండానే మధ్య దళారి లక్ష రూపాయలు నొక్కేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక ప్రతి ఒక్క ముద్రా రుణం లబ్దిదారునికి చెందాల్సింది లక్ష రూపాయలు కాగా వారికి చేతికి వచ్చింది మాత్రం రూ.50 వేలు మాత్రమే. అందులో కూడా ఖర్చుల పేరుతో మరో రూ.7500 దళారి నొక్కేయడం గమనార్హం. దీంతో లబ్ధిదారునికి చేరింది రూ.42500 మాత్రమే. మిగిలిన మొత్తం ఏమయ్యాయో దళారులకు, బ్యాంక్ అధికారులకే ఎరుక.

ముద్రా రుణాల మంజూరు సమయంలోనే పెద్ద ఎత్తున దళారులు రంగ ప్రవేశం చేసి 50-50 వాటాలు పంచుకునేలా లబ్దిదారులతో ఒప్పందాలు చేయించుకొని రుణాలు మంజూరు చేయించారు. దళారులు మాటల్లో మొత్తం తమకేమి కాదని బ్యాంక్ అధికారులకు కూడా వాటాలు ఇ వ్వాల్సి ఉంటుందని అప్పట్లో లబ్ధిదారులతో బహిరంగంగానే వ్యాఖ్యానించినట్లు తెలుస్తుంది. ఒక మహిళా లబ్ధిదారురాలు దళారికి గతంలో బాకీ ఉండటంతో ముద్రా రుణం ద్వారా వచ్చిన మొత్తం పాత బాకీకి జమ వేసుకొని నయా పైసా కూడా లబ్ధిదారురాలుకి చెందకుండా చేశారు. అప్పట్లో రుణాలు మంజూరు చేసిన బ్యాంక్ అధికారులు బదిలీ కావడంతో కొత్తగా బాధ్యతలు తీసుకున్న అధికారులు రుణాల రికవరీపై దృష్టి పెట్టారు. దీంతో పలువురు ము ద్రా రుణాల లబ్ధిదారుల వద్దకు రుణాల రికవరి కోసం వెళ్తుండంతో అసలు బండారం బయట పడుతుంది.

అయితే, బ్యాంక్ అధికారులు మా త్రం తమ బ్యాంక్ పరువు ఎక్కడ పోతుందోనని ఏమి జరగనట్లు కప్పిపుచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. మా చేతికి వచ్చిన రుణం వరకు మాత్రమే చెల్లిస్తామని, మిగతా విషయం తమకేమి సంబంధమని ముద్రా రుణాల లబ్ధిదారులు బ్యాంకు అధికారులతో వాదిస్తున్నారు. ఇంకా ఒత్తిడి చేస్తే అప్పట్లో రుణం ఇచ్చిన అధికారులు, దళారులుపై పోలీసు స్టేషన్‌లో కేసులు పెడతామని లబ్ధిదారులు అంటున్నారు. ము ద్రా రుణాలపై లోతైన విచారణ జరిపితే మరెన్నో అ క్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.


ముద్రా రుణాల లబ్ధిదారులతో బకాయిలు చెల్లించాలని అడుగుతున్న బ్యాంక్ మేనేజర్

10.2 మి.మీ. వర్షపాతం నమోదు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మంగళవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 10.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా వేటపాలెం మండలంలో 91.0 మీ.మీ., వర్షపాతం నమోదు కాగా పొన్నలూరులో 1.0 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఎర్రగొండపాలెంలో 40.2మీ.మీ., తాళ్ళూరులో 36.4, మార్కాపురంలో 34.6, పర్చూరులో 32.4, చీరాలలో 31.8, సంతనూతలపాడులో 20.6, పెద్దారవీడులో 20.4, జె. పంగులూరు 19.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే, ఇంకొల్లు 17.6మీ.మీ., కంభంలో 17.6, రాచర్ల లో 15.4, తర్లుబాడులో 12.8, మార్టూరులో 11.6, కారంచేడులో 11.2, బేస్తవారిపేటలో 11.0, కొరిశపాడులో 10.6, పామూరులో 10.6, ఒంగోలులో 10.4, నాగులుప్పలపాడులో 10.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.

మర్రిపూడి ఎంఈగా డాంగే షరీఫ్

ఒంగోలు విద్య: మర్రిపూడి మండల విద్యాధికారిగా షేక్ కె.డాంగేషరీఫ్‌కు పూర్తి ఆదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగిస్తూ పాఠశాల విద్య గుంటూరు ఆర్‌జేడీ కేవీ.శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మర్రిపూడి ఎంఈవోగా పనిచేసిన రఘురామిరెడ్డి ప్రధానోపాధ్యాయునిగా తిరిగి వెళ్ళడంతో ఆయన స్థానంలో కొనకనమిట్ల ఎంఈవోగా పనిచేస్తున్న డాంగే షరీఫ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎంఈవోగా ఎఫ్ఏసీ రాకపోవడంతో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆగస్టు నెల జీతాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం డాంగే షరీఫ్‌కు ఎఫ్ఏసీ ఉత్తర్వులు రావడంతో ఉపాధ్యాయుల జీతాలు సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. ఆర్‌జేడీ కార్యాలయం నుంచి వచ్చిన ఉత్తర్వులను డీఈవో కార్యాలయం నుంచి ఎంఈవో మెయిల్‌కు పంపించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎస్సీ కార్పొరేషన్ పథకాలపై అవగాహన కల్పించాలి

మేనేజింగ్ డైరెక్టర్ విజయకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఎండీ విజయకుమార్

ఒంగోలు నగరం: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న అన్ని పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీఎస్‌ఆర్‌కేఆర్ విజయకుమార్ కోరారు. స్థానిక బచ్చల బాలయ్య కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కార్పొరేషన్ ద్వారా ఎంపికచేసిన ఫెసిలిటేటర్లకు ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న పథకాలపై అంతగా అవగాహన ఉండటం లేదన్నారు. ఎస్సీలను ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం ఎన్నో విలువైన పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాలపై అవగాహన లేక పోవటం వల్లనే అవి వారి దరి చేరటం లేదన్నారు. కొత్తగా ఎంపికచేసిన ఫెసిలిటేటర్లు ఈ పథకాలపై పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీలకు అవగాహన కల్పించాలన్నారు. అనేకమంది ఎస్సీలకు శక్తి సామర్థ్యాలు ఉన్నప్పటికీ అవకాశాలు లేక అభివృద్ధిచెందలేక పోతున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి వారికి కార్పోరేషన్‌పథకాలను అందించటం ద్వారా అభివృద్ధికి బాటలు వేయవచ్చునని అన్నారు.

ఫెసిలిటేటర్లు సొంత లాభం మానుకుని తోటి ఎస్సీలకు సాయపడాలనే ఉద్దేశంతో పనిచేయాలని విజయకుమార్ పేర్కొన్నారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొంతమంది అవగాహన లేకపోవటంతో యూనిట్లను సమర్థవంతంగా నిర్వహించలేక పోతున్నారన్నారు.

సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయరామ్, స్టెప్ సీఈవో డాక్టర్ బి.రవి, కన్సల్టెంట్ వర్ధన్, చీఫ్ మేనేజర్ మస్తానయ్య పాల్గొన్నారు.

దేవరపల్లి దళితులను ఆదుకుంటాం

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి


మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

ఒంగోలు నగరం: దేవరపల్లి దళితులను అన్ని విధాలా అదుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఆయన విలేఖరులతో మాట్లాడారు. దళితు లు సాగు చేసుకుంటున్న భూములు వారికే అప్పగిస్తున్నారన్నారు. చిన్న ఉద్యోగి తప్పిదం కారణంగా దళితులు సాగు చేసుకుంటున్న భూములను చెరువు కింద అబివృద్ధి చేయటం జరిగిందన్నారు. చిన్న విషయాన్ని రాద్ధాంతం చేశారన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా దేవరపల్లి దళితుల సమస్యలను కమిషన్ సుమోటాగా స్వీకరించిందన్నారు. బాధితులు గాని, రాజకీయ నాయకులు గాని, ఉద్యమ కారులు గాని ఎవరూ కమిషన్‌కు ఫిర్యాదు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ దళితులకు సమస్య వచ్చినా స్పందిస్తామన్నారు. గరగపర్రులో కూడా కమిషన్ పర్యటించి న్యాయం చేసిందన్నారు. దేవరపల్లి దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. దేవరపల్లి ఘటనతో పాటు రాష్ట్రంలో ఎక్కడ దళితులకు అన్యాయం జరిగినా ముందుగా స్పందించేది కమిషన్ మాత్రమేనని అన్నారు. కమిషన్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా దేవరపల్లి దళితులకు తిరిగి భూములను అప్పగించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో దేవరపల్లిలోని దళిత కుటుంబాలకు వంద రోజులు పని కల్పిస్తామని చెప్పారు. అందరికీ నిత్యావసర సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. దళితుల సమస్యల పట్ల ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పుడు , వారికి న్యాయం చేసే విధంగా ఉద్యమాలు ఉండాలన్నారు. అయితే, ఆ ఉద్యమాలు రాజకీయ లబ్దికోసం చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు.

పలు సంఘాల నాయకులు విజ్ఞప్తులు: జిల్లాకు కమిషన్ ఛైర్మన్ కారెం శివాజికి పలు సంఘాల నాయకులు వినతులు అందజేశారు. దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కారించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఎస్సీ ఉద్యోగుల, దళిత సంఘాల నాయకులు ఛైర్మన్ కారెం శివాజీని కలిసి జిల్లాలో దలితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

సంఘమిత్రలో జీపీఎస్ నేవిగేషన్ ద్వారా మోకీళ్ల మార్పిడి

వైద్య బృందాన్ని అభినందించిన ఎండీ తిరుమలరెడ్డి


మోకీళ్ల మార్పిడి చేయించుకున్న మహిళతో డాక్టర్లు

ఒంగోలు నగరం: ఒంగోలులోని సంఘమిత్ర ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. జిల్లాలో ప్రప్రథమంగా జీపీఎస్ నేవిగేషన్ టెక్నోలజీ ద్వారా మోకీళ్ల మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. 14 సంవత్సరాల నుంచి మోకీళ్ల నొప్పులతో బాధపడుతున్న కె. సత్యవతి అనే మహిళ ఇటీవల సంఘమిత్ర వైద్యశాలకు వచ్చారు. ఈమెను పరీక్షించిన ఆర్థోపెడిక్ డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి రెండు మాకీళ్లు పూర్తిగా అరిగిపోయినట్లు గుర్తించారు. కీళ్ల మార్పిడి అవసరమని చెప్పారు. గత నెల 12న సత్యవతికి అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ రవీంద్రరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ పాల్, డాక్టర్ రమేష్‌ల బృందం జీపీఎస్ నేవిగేషన్ టెక్నాలజీ ద్వారా శస్త్ర చికిత్స చేశారు. ఇది విజయవంతమైంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శస్త్రచికిత్స చేసిన ఆర్థో, ఫిజియో, అనస్థీషియా వైద్యుల బృందాన్ని సంఘమిత్ర వైద్యశాల ఎండీ డాక్టర్ తిరుమలరెడ్డి అభినందించారు. ఈ కొత్త విధానం ద్వారా శస్త్ర చికిత్స చేసుకున్న వ్యక్తికి నొప్పి తక్కువగా ఉండటంతోపాటు, త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. వైద్యరంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా రోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో సంఘమిత్ర ముందుంటుందన్నారు.

పశుగ్రాసం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

డీడీ మురళీకృష్ణ


భూములను పరిశీలిస్తున్న డీడీ మురళీకృష్ణ


ఇంకొల్లు: పశుపోషకులకు కేజీ రూ.1చొప్పున పశుగ్రాసం అందజేయటమే ప్రభుత్వలక్ష్యమని పశుసంవర్థకశాఖ ఒంగోలు రీజియన్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఆర్.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం ఇంకొల్లులో జరిగిన విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ పశుగ్రాస కొరతతో పశువులను వలస తోలడం, కళేబరాలకు తరలించటం నివారించటం కోసమే ఊరు ఊరునా పశుగ్రాసక్షేత్రాలను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. వేసవికాలంలో సైతం పశుగ్రాస కొరత లేకుండా చూడటమే ముఖ్య ఉద్దేశమన్నారు. మండలంలో పావులూరు, నాగండ్ల, సూదివారిపాలెం, చింతలపాలెం, చిననక్కలపాలెం గ్రామాల్లో నీటి పారుదల ఉన్న 65ఎకరాల భూమిని పశుగ్రాసక్షేత్రాలకు కౌలుకు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం పావులూరులో 5.62ఎకరాలలో పశుగ్రాస విత్తనాలను ట్రాక్టర్‌తో ఎదపెట్టించారు. 45రోజులలో పశుగ్రాసం సిద్ధమవుతుందని, పశుపోషకులకు కేజీ రూ.1కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇంకొల్లు ఏడీఏ బెల్లంకొండ నాంచారయ్య, టెక్నికల్ మానిటర్ ఇస్సాక్, అశోక్, నాప్కాం ఇంజనీర్ కమాల్ భాషా, ఇంకొల్లు, పంగులూరు మండలాల పశువైద్యులు పాల్గొన్నారు.


డిప్యూటీ డైరక్టర్‌ను కలిసిన గంగవరం రైతులు

మంగళవారం ఇంకొల్లు వచ్చిన పశుసంవర్థక శాఖ ఒంగోలు రీజియన్ డిప్యూటీ డైరక్టర్ ఆర్.మురళీకృష్ణను మండలంలోని గంగవరం గ్రామ రైతులు కలిసి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. గంగవరంలో కొంతకాలంగా పశువైద్యులు లేక ఇబ్బందులుపడుతున్నామని, వెంటనే పశువైద్యుడ్ని నియమించాలని విన్నవించారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా పోస్ట్ అప్‌గ్రేడ్ కావడంతో ఈ సమస్య తలెత్తిందని, త్వరలో వైద్యుడి పోస్టు భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటామని మురళీకృష్ణ హామీ ఇచ్చారు.


అభివృద్ధికి దూరంగా గిరిపుత్రులు

- విద్య, వైద్యానికి దూరం
- కొన్ని చోట్ల రవాణాకు ఆటంకం
- చెల్లని చెక్కుగా అటవీ భూ హక్కులు
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


ఎండు మిర్చిని రోటిలో దంచుతూ...


గిరిజనుల వంట విధానం


పౌష్టికాహార లోపంతో ఉన్న మహిళ


అడవి నుంచి కట్టెలు తెచ్చుకుంటూ...

ఎర్రగొండపాలెం రూరల్: వారంతా అడవి బిడ్డలు.... అడవిని నమ్ముకుని జీవనం సాగిస్తూ అటవీ ఉత్పత్తులను సేకరిస్తూ కొందరు ఉపాధి పొందుతున్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వారి జీవన విధానంలో కొద్దిపాటి మార్పు మాత్రమే కనిపిస్తుండగా నల్లమలలో నివసించే పలు చెంచు గూడాలలో పాత ఆచారాలు, అలవాట్లు, జీవన శైలిలో మార్పు కనిపించటం లేదు. చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభు త్వం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటు చేసినప్పటికి గిరిజనుల అభివృద్ధి నేటికీ గిరికీలు కొడుతూనే ఉంది. కనీస వసతులు కనిపించని గూడాలు ఇప్పటికీ కాలినడకనే ఇంటికి చేరుకోవాల్సిన పరిస్థితి... అత్యవసర వైద్యం కోసం ఆసరాగా మారిన డోలీలు....ఇదీ ప్రస్తుతం గిరిజన గూడాలలో కనిపిస్తున్న అభివృద్ధి... నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం.

ఐటీడీఏలో పోస్టుల ఖాళీ

శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధీనంలో రాష్ట్ర విభజన తరువాత కర్నూలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఉన్నాయి. ప్రకాశం జిల్లా పరిధిలో 82 చెంచు గూడాలు, కర్నూలు పరిధిలో 42, గుంటూరు పరిధిలో 42 గూడాలలో కలిపి మొత్తం దాదాపుగా 28 వేల మంది చెంచులు జీవనం సాగిస్తున్నారు. ఇందులో ప్రకాశం జిల్లాలో 9 వేల మంది ఉన్నారు. వీరందరికీ విద్య, వైద్యం ఇతర వసతుల కల్పనలో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. అయితే ఐటీడీఏ కార్యాలయంలో పలు పోస్టులలో అధికారులు లేక ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. సహాయ ప్రాజెక్టు అధికారి, పరిపాలనాధికారి, వ్యవసాయ సహాయాధికారి, ఉద్యానవన శాఖాధికారి, విద్యాశాఖలో సహాయ ప్రాజెక్టు అధికారి, గృహ నిర్మాణ శాఖలో డీఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమైన రంగాలలో పర్యవేక్షణ బాధ్యతలు చూడాల్సిన ఈ పోస్టులు ఖాళీగా ఉంటే గిరిజనుల అభివృద్ధి ఎంతమేరకు జరుగుతుందో తెలుసుకోవచ్చు.

వైద్యం నాస్తి


గిరిజన గూడెంలో ఎవరికైనా రోగం వస్తే గతంలో ఆకు పసరు, నాటు వైద్యం ఆశ్రయించి స్వయంగా వైద్యం చేసుకునేవారు. ఐటీడీఏ ద్వారా ప్రతి గిరిజన గూడెంకు సిబ్బందిని నియమించి వారి వైద్యసేవల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పర్యవేక్షిస్తున్నారు. కానీ, ఇది క్షేత్రస్థాయిలో గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధతో వారికి అందుతున్న దాఖలాలు కనిపించటం లేదు. ఏ గిరిజన గూడెంలో చూసినా పౌష్టికాహార లోపంతో బక్క చిక్కిన ఆకారాలు, వ్యాధుల బారిన పడి ఇంటి వద్దే మంచంలో మగ్గుతున్న కొందరు వ్యక్తులు కనిపిస్తారు. రవాణా సౌకర్యాలు ఉన్న గూడెం తప్ప మిగిలిన నల్లమలలో నివాసం ఉన్న పలువురి పరిస్థితి ఇదే విధంగా కనిపిస్తుంది. ఎక్కువగా క్షయబారిన పడిన వ్యక్తులు గిరిజన గూడెంలలో కనిపిస్తుండగా వీరి కోసం డాట్స్ విధానంలో అందిస్తున్న మందులను వారి ద్వారా వినియోగించేలా చూసే సిబ్బంది కరువయ్యారు. పైగా టీబీ పేషంట్లకు పౌష్టికాహారం అందాలనే ఉద్దేశంతో రాగి, జొన్న పిండి, శనగలు, పెసలు, నూనె తదితర 12 వస్తువులను ప్రభుత్వం వారికి అందిస్తుంది. ఇవి సక్రమంగా వారి దరికి చేరటం లేదు. విద్య పరంగా పలు గూడెంలలో చెంచు కుటుంబాలలో నుంచే ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించి విద్యాబుద్ధులు నేర్పాలని చెప్పినప్పటికీ వారి నిర్లక్ష్యం కారణంగా పలువురు పాఠశాలకు దూరంగా ఉంటున్నారు.

పక్కాగా మోసం

గిరిజనులకు పక్కా ఇళ్లు నిర్మించే విషయంలో మొదటి నుంచి మోసం జరుగుతూనే ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని పక్కాగృహాలు నిర్మించినట్లు కాగితాల్లో లెక్కలు చూపినా గిరిజన గూడెంలలో మాత్రం పూరిళ్లే దర్శనమిస్తున్నాయి. గతంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరు చేసిన పక్కా ఇళ్లను గిరిజనులు నిర్మించుకోలేరనే కారణంతో వాటిని నిర్మాణాలు చూసేందుకు కాంట్రాక్టర్ల పేరుతో కొందరు బయట వ్యక్తులకు అప్పగించారు. వారు కొంత స్వార్థంతో నిర్మించిన కట్టడాలు గాలి మేడలుగా మారిపోయాయి. కొన్ని చోట్ల పైకప్పులు నిలువక కొద్దిపాటి వర్షానికి కూడా కారుతుండగా కొన్ని చోట్ల గోడలు సిమెంటు పూతలు లేక ఒక్కొక్క రాయి విడిపోతూ ఇళ్లు కూలిపోతున్నాయి. వీటి కంటే పూరిళ్లే నయమని గిరిజనులు ఇప్పటికీ వాటిపైనే ఆధారపడుతున్నారు. గృహ నిర్మాణ శాఖతో పాటు ఐటీడీఏ పరిధిలో కొన్ని గృహాలు నిర్మించినట్లు చూపుతుండగా ఇవన్నీ గూడెంలలో ఉన్న కుటుంబాలను మించిపోయిన కనిపిస్తున్నాయి. ప్రస్తుతం దోర్నాల, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో ఆర్‌డీటీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాలు జరుపుతుండగా ఇవి కొంతమేరకు గిరిజనులకు ఉపయోగపడుతున్నాయి.

రోడ్ల ఏర్పాటుకు అటవీ అడ్డంకి


నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న కొన్ని గిరిజన గూడెంలకు ఇప్పటికీ రోడ్డు మార్గం లేక అత్యవసర సమయంలో గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం రోడ్ల నిర్మించేందుకు నిధులు మంజూరు చేసినప్పటికీ అటవీ శాఖ అనుమతులు లేవనే కారణంతో రోడ్ల ఏర్పాటు జరగటం లేదు. ఎర్రగొండపాలెం మండలం పాలుట్ల గిరిజన గూడెం నుంచి ఎర్రగొండపాలెకు చేరుకునేందుకు దాదాపు 47 కిలోమీటర్లు దూరం ప్రయాణించాలి. అత్యవసర వైద్యం కోసం వచ్చే సమయంలో కొన్నిసార్లు గిరిజనులు డోలీ కట్టుకుని మోసుకువచ్చిన సందర్భాలు ఉన్నాయి. పాలుట్లకు చేరేందుకు కొన్ని సమయాలలో లారీలు, జీపులను ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ రోడ్డు మార్గం లేని రాళ్ల కారణం గా మరమ్మతులకు గురైతే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు సర్వే పూర్తి చేసి ప్రభుత్వం నుంచి రూ.17 కోట్లు మంజూరుకు సిద్ధమైనప్పటికీ అటవీ శాఖ అనుమతులు లేవనే కారణంతో నిలిచిపోయింది. రవాణా మార్గం లేని గూడాలు ఇంకా కొన్ని ఉండగా అడవిని వదిలి మైదాన ప్రాంతాలకు రావాలని అధికారులు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. కానీ, పునరావాసంపై గిరిజనులకు నమ్మకం లేకపోవటం అడవిపై వారికున్న మమకారం కారణంగా అడవిని వదిలి వచ్చేందుకు ఇష్టపడటం లేదు.


చెల్లని పాసుపుస్తకాలు


పాలుట్ల రోడ్డును సర్వే చేస్తున్నప్పటి దృశ్యం

చెల్లని చెక్కుగా పాసుపుస్తకాలు

గిరిజనులను వ్యవసాయ పరంగా ఆదుకునేందుకు వారికి అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2008లో అటవీ హక్కుల చట్టం రూపొందించారు. ఇందులో భాగంగా అడవిలోని భూములను సాగు చేసుకుంటున్న వారికే పట్టాలు, పాస్ పుస్తకాలు ఇచ్చి వాటిపై హక్కు కల్పించారు. అయితే అవి కేవలం భూమిని సాగు చేసుకునేందుకే తప్ప దేనికీ ఉపయోగపడటం లేదు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకునేందుకు ఇవి అటవీ భూములు కావటంతో వారు అంగీకరించటం లేదు. అటవీ భూములను రెవెన్యూ పరంగా 1బీ రికార్డులలో కానీ, ఆన్‌లైన్‌లో కానీ నమోదు చేయటం లేదు. ఈ కారణంగా పంట వేసి నష్టపోయినా పరిహారం కూడా వారికి దక్కేది లేదు. ఇటువంటి ఉపయోగం లేని పుస్తకాలను ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నిస్తున్నారు. ఎర్రగొండపాలెం మండలంలో 2569 ఎకరాలకు గాను 574 మందికి, పుల్లలచెరువు మండలంలో 1669 ఎకరాలకు 338 మందికి, దోర్నాల మండలంలో 1047 ఎకరాలకు 349 మందికి పాస్ పుస్తకాలు ఇచ్చారు. కనీసం జలసిరి బోర్లు వేసుకునేందుకు కూడా ఈ పట్టా లు, పాస్ పుస్తకాలు ఉపయోగపడక పోవటంతో అవి చెల్లని చెక్కులుగా మారాయి. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని ఏళ్లు గడిచినా గిరిజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న దానికి ఇంకా ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. కేవలం ఓట్ల సమయంలో మాత్రమే గిరిజనుల అభివృద్ధి గుర్తు చేసుకోవటం కాకుండా పాలకులు వారి సమస్యలపై దృష్టి పెంచాల్సిన అవసరం ఉంది.


పక్కా గృహం దుస్థితి

వర్షపు నీటిని ఒడిసి పట్టేలా...



- వట్టిపోయిన బోరు చుట్టూ రీచార్జ్ ఫిట్
- నీటి లభ్యత పెంచేందుకు చర్యలు
- ఎన్‌జీఆర్ఐ ఆధ్వర్యంలో గురుకులంలో ఏర్పాటు

అద్దంకి: వర్షాభావ పరిస్థితుల్లో బోర్లలో నీరు అడుగంటి తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటిలో నీటి లభ్యత పెంచేందుకు ప్రభుత్వం పలు మార్గాలను సూచిస్తుంది. అయితే ఆచరణలో మాత్రం కొద్ది మంది మాత్రమే అనుసరిస్తున్నారు. పొలాల్లో వ్యవసాయ బోర్లకు రీచార్జ్ చేసేందుకు పంట కుంటల నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అద్దంకి సమీపంలోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలలో సుమారు 600 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరికి రోజువారీ అవసరాల కోసం ఆవరణలో డీప్ బోరు ఏర్పాటు జరిగింది. అయితే వర్షాభావ పరిస్థితులతో కొంత కాలంగా బోరులో నీటి లభ్యత పూర్తిగా తగ్గిపోయింది. దీంతో గుండ్లకమ్మ నది నుంచి వచ్చే కొద్దిపాటి నీరే ఆధారంగా నిలిచింది. ఈ పరిస్థితుల్లో డీప్ బోరులో ఊట వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్న ఆలోచనకు వచ్చారు. అద్దంకి ప్రాంతంలో భూకంప తీవ్రతను తెలుసుకునేందుకు గురుకుల పాఠశాలలో సిస్మోమీటర్ ఉంది. దీని పరిశీలన కోసం తరచూ శాస్త్రవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో గురుకుల పాఠశాలల నీటి ఎద్దడి గురించి తెలుసుకుని నేషనల్ జియాలజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్‌జీఆర్ఐ)కు వివరించారు. ఎన్‌జీఆర్ఐ ద్వారా గురుకుల కళాశాల ఆవరణలో వర్షాకాలంలో భవనాలపై పడ్డ నీటిని వృధాగా పోకుండా డీప్ బోరు వద్దకు మరల్చేలా ప్రణాళిక రూపొందించారు. భవనాలపై నుంచి నీరు వచ్చే పైపులకు కొత్తగా పైపులు లింకప్ చేసి రీచార్జ్ ఫిట్‌కు అనుసంధానం చేశారు. సుమారు రూ.1.5 లక్షల వ్యయంతో వర్షపు నీటిని రీచార్జ్ ఫిట్‌కు మరల్చుకునే ఏర్పాటు జరిగింది. బోరు చుట్టూ వర్షపు నీరు భూమిలోకి సులువుగా ఇంకిపోయేలా రీచార్జ్ ఫిట్ నిర్మాణం చేస్తున్నారు. రీచార్జ్ ఫిట్ వినియోగంలోకి వస్తే బోరులో నీటి మట్టం పెరిగి విద్యార్థులకు సరిపడా నీటి లభ్యతకు అవకాశం ఉంటుంది.


భవనాల పై నుంచి కిందకు రీఛార్జ్ ఫిట్‌కు ఏర్పాటు చేసిన పైపులు





ఎన్‌జీఆర్ఐ సహకారంతో ఏర్పాటు

వాసవి, ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాల, అద్దంకి

గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో ఉన్న డీప్ బోరులో నీటి లభ్యత పూర్తిగా తగ్గిపోవడంతో గుండ్లకమ్మ నది నుంచి ఏర్పాటు చేసిన పైపులైన్ నీటిని వినియోగించుకుంటున్నాం. భూకంప శాస్త్రవేత్తలు సిస్మోమీటర్ పరిశీలనకు వచ్చిన సమయంలో నీటి ఎద్దడి గుర్తించి ఎన్‌జీఆర్ఐకు సూచనలు చేశారు. దాని నుంచి రూ.1.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులతో రీ చార్జ్ ఫిట్ నిర్మాణంతో పాటు భవనాలపై వర్షపు నీరు రీచార్జ్ ఫిట్‌కు చేరే విధంగా పైపులైన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వర్షపు నీరు వృథా కాకుండా రీచార్జ్ ఫిట్‌లోకి చేరడం ద్వారా డీప్ బోరులో నీటి లభ్యత పెరిగే అవకాశం ఉంది.


శింగరకొండ సమీపంలో గురుకుల కళాశాల

ఆడబిడ్డలకు వరం....

సుకన్య సమృద్ధి యోజన

- పుట్టిన పాప నుంచి 10 ఏళ్ల బాలికలు అర్హులు
- ఇంటికి ఇద్దరు ఉన్నా అర్హులే



వేటపాలెం: ఆడబిడ్డ పుట్టిందని తల్లిదండ్రులు దిగులు చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పుట్టిన ఆడబిడ్డ ఇంటికి అదృష్ట దేవతగా మార్చే బృహత్తర పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2014 డిసెంబర్ 2న సుకన్య సమృద్ధి యోజన పేరుతో ప్రవేశ పెట్టింది. అపుడే పుట్టిన బిడ్డ నుంచి 10 సంవత్సరాల లోపు వారు అర్హులు. ఒకే ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు న్నా, ఒకే కాన్పులో ముగ్గురు ఆడబిడ్డలు జన్మించినా వీరికి ఈ పథకం వర్తింస్తుంది. స్థానిక బ్యాంకు లేదా పోస్టాఫీసులో కనిష్ఠంగా ఏడాదికి రూ.12 వేలు, గరిష్ఠంగా రూ.1.50 లక్షలు పొదుపు చేస్తే పాపకు 21 ఏళ్ల నాటికి కనిష్ఠంగా పొదుపు చేసుంటే రూ.6 లక్షలు, గరిష్ఠంగా పొదుపు చేసుకుంటే రూ.75 లక్షలు నగదు పొందవచ్చు..

పొదుపు వివరాలు

నెలకు రూ.1000 లెక్కన ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తే మీరు మీ పాప పేరున 14 ఏళ్ల పాటు మొత్తం రూ.1.68 లక్షలు పొదుపు చేసినట్లయితే 21 ఏళ్ల తర్వాత ప్రస్తుతం ఉన్న 9.20 శాతం వడ్డీ ప్రకారం రూ.6,07,2128 ఇస్తారు. అదే నెలకు రూ.10 వేల చొప్పున అయితే ఏడాదికి రూ.1.20 లక్షల వంతున 14 ఏళ్ల పాటు రూ.16.80 లక్షలు పొదుపు చేస్తే వారికి 21 ఏళ్ల తర్వాత రూ.60,71,280 లక్షల నగదు మీరు తీసుకుంటారు.

ఎంత పొదుపు చేస్తే...ఎంత వస్తుంది...

నెలకు కట్టాల్సింది	ఏడాదికి....	14 ఏళ్లకు...	21 ఏళ్లకు వచ్చేది...
రూ.1000	రూ.12 వేలు	రూ.1.68 లక్షలు	రూ.6.07.128
రూ.2,500	రూ.30 వేలు	రూ.4.20 లక్షలు	రూ.15,17,820
రూ.5,000	రూ.60 వేలు	రూ.8.40 లక్షలు	రూ.30,35,640
రూ.7.500	రూ.90 వేలు	రూ.12.60 లక్షలు	రూ.45,53.460
రూ.10 వేలు	రూ.1.20 లక్షలు	రూ.16.80 లక్షలు	రూ.60,71,250
రూ.12,500 వేలు	రూ.1.50 లక్షలు	రూ.21 లక్షలు	రూ.75,89,103

ఒకేసారి కట్టుకునే వెసులుబాటు....

నెలకు రూ.1,000 చెల్లించే వారు ఏదైనా కారణం చేత ఒక నెల చెల్లించకపోయినా ఆ తర్వాత నెలలో రెండు నెలల మొత్తం కట్టుకోవచ్చు. అలాగే ఏడాదికి సరిపడా మొత్తం డబ్బు ఒకసారి కట్టుకునేందుకు కూడా అవకాశం ఉంది. 18 ఏళ్ల తర్వాత 50 శాతం నగదును పాప పెళ్లి కోసం, పై చదువుల కోసం తీసుకునే అవకాశం కల్పించారు. ఈ పథకం కింద ఎవరైనా పోస్టాఫీసు, ఏదైనా బ్యాంకులో డబ్బు పొదుపు చేస్తున్నట్లు అయితే వారికి ఆదాయ పన్ను చట్టం- 1961 ప్రకారం సెక్షన్ 80 ద్వారా పన్ను రాయితీ ఉంటుంది.

పేస్‌లో 'గల్ఫ్' చిత్ర యూనిట్ సందడి

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గల్ఫ్ చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్ర ప్రచారం నిమిత్తం వచ్చిన బృందం విద్యార్థులతో సినీ విశేషాలను పంచుకుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పి.సునీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది యువత ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాల బాట పడుతున్నారన్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత యువత పడే కష్టాలను కళ్లకు కట్టినట్లు చిత్రంలో చూపించటం జరిగిందని తెలిపారు. యువతకు నచ్చే విధంగా చిన్న ప్రేమకథతో ముడిపడినట్లు ఉంటుందని తెలిపారు. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. ఆడియో పాటలను ఆన్‌లైన్‌లో వినవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో చేతన్, హీరోయిన్ డింపుల్ వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు యక్కల రవీంద్రబాబు, ఎం.ఎస్.రామ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసన్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బొడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దర్శకుడు సునీల్‌కుమార్‌రెడ్డి

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్తా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్తా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు. అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంథొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంథొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హాలీ కమిటీ
3) మాడిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

పొరహక్కులపై గ్రామసభ

త్రిపురాంతకం : పౌరహక్కులపై అంబేద్కర్ కాలనీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా కుల వివక్షపై విచారణ చేయగా ఎటువంటి సమస్యలు లేవని, గృహాలు నిర్మించుకునేందుకు స్థలాలు మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. ఈసందర్భంగా డీటీ హరనాథబాబు మాట్లాడుతూ భూమిలేని దళితులకు భూములు ఇచ్చేందుకు దువ్వలి, గణపవరం, ఎండూరివారిపాలెం రైతులు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎన్.చెన్నమ్మ, ఆర్ఐ నరసింహం, వీఆర్వో చాంద్‌బాషా పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై బోర్డులు


పోలీసులు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నిబంధనల బోర్డు

ఎర్రగొండపాలెం రూరల్: ప్రమాదాల నివారణలో భాగంగా ఇప్పటికే పలు చర్యలు తీసుకున్న పోలీసులు పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే సమస్యలను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేశారు. సి. ఐ. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో, అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ వాహనాలు నడిపితే ఎదురయ్యే సమస్యలు, జరిమానా వివరాలు అందరికి అర్థమయ్యేలా సెక్షన్‌లతో సహా ఈ బోర్డులో ఉంచారు. అతిక్రమించిన వారికి విధించే జరిమానా, రుసుము వివరాలు కూడా బోర్డు ద్వారా ప్రదర్శిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సి. ఐ. మల్లికార్జునరావు కోరారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో నాయక్

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

పెద్ద దోర్నాల: క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఎంఈవో మస్తాన్ నాయక్ అన్నారు. మండలంలోని చిన్న దోర్నాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎంఈవో మస్తాన్ నాయక్ మంగళవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి గ్రామ ప్రజలు పుస్తకాలను, కుర్చీలను వితరణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తూ బదిలీపై దోర్నాల పాఠశాలకు వెళ్తున్న సుధారాణిని సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీ ఎలియాజర్, ఎస్ఎంసీ చైర్మన్ సామేల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

19న మెగా జాబ్ మేళా

పెద్ద దోర్నాల: భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలో ఈ నెల 19వ తేదిన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ మీరావలి, కళాశాల చైర్మన్ రమణారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటాయని, 10 పాస్, ఫెయిల్, ఇంటర్మీడియట్, డిగ్రీ, పిజి, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఎంటెక్ వారు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పత్తిలో మెగ్నీషియం లోపాలు నివారించాలి

పుల్లలచెరువు : ప్రస్తుతం సాగులో వున్న పత్తిలో మెగ్నీషియం లోపాలు కన్పిస్తున్నాయని అది లేకుండా పత్తిని కాపాడాలని వ్యవసాయ అధికారి జవహర్‌లాల్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొమరోలులో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో మెగ్నీషియం లోపాలను నివారించేదుకు 5గ్రాముల మెగ్నీషియం సల్ఫేటు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అంతర సేద్యం చేసే ముందు చాళ్ళ వెంబడి ఎకరానికి 5-10 కేజీల మెగ్నీషియం సల్ఫేటును దుక్కిలో చల్లితే ఆ లోపాన్ని నవరించుకోవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ముర్రుపాలు తాగించాలి

పెద్ద దోర్నాల : చిన్నగుడిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, బాలా కుమారి, లూకియా తదితరులు పాల్గొన్నారు.

జగన్ మాటలు వక్రీకరించిన టీడీపీ

పెద్ద దోర్నాల: జగన్ మాటలను టీడీపీ నాయకులు వక్రీకరించి అమానుష చర్యలకు పాల్పడుతున్నారని వైసీపీ మండల కన్వీనర్ జంకె ఆవులరెడ్డి అన్నారు. మండల కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె ఆవులరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో యక్కంటి మల్లారెడ్డి, గంటా మస్తాన్ రెడ్డి, వి.పవన్ కుమార్, చంద్రనాయక్, గొలమారి ఆంజనేయ రెడ్డి, గాలెయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతదేహానికి నివాళి

పెద్ద దోర్నాల: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ సురేష్ మృత దేహన్ని ఎమ్మెల్యే డేవిడ్ రాజు, టీడీపీ నాయకులు, పోలీసు అధికారులు మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఎమ్మెల్యే డేవిడ్‌రాజుతోపాటు ఎంపీపీ ఎంపీ ప్రభార్, టీడీపీ మండల కన్వీనర్ వీరారెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు ఎన్.వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి నాయుడు, ఆర్గనైజర్ కార్యదర్శి రామనాథం, సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ రామ కోటయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ లాంఛనాలతో దహన సంస్కారాలు జరిపారు.

మట్టిఖర్చుల నిమిత్తం రూ.20వేలు దేవమ్మకు అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాల దుకుంటుందని ఎమ్మెల్యే డేవిడ్ రాజు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, మౌలాలి, నాయకులు పాల్గొన్నారు.


కానిస్టేబుల్ సురేష్ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, పోలీస్ అధికారులు

ప్రభుత్వ పథకాలపై సమీక్ష


సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో మాణిక్యరావు

త్రిపురాంతకం : ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పలు పథకాలపై ఎంపీడీవో కే.మాణిక్యరావు మంగళవారం సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపడుతున్న సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయితీ భవనాలు, స్మశానవాటికలు, మట్టిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చేపడుతున్న మరుగుదొడ్లు, ఎన్టీఆర్ గృహాలు, ఉపాధి హామీ పనులు, నీటికుంటలు, అవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్ ప్లాంటేషన్, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏడు ప్రాధాన్యతాంశాలపై ప్రతి మంగళ, శుక్రవారాల్లో సమీక్ష ఉంటుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. త్వరితగతిన మిగిలిన మరుగుదొడ్లన్నీ పూరిచేయాలన్నారు. 23 గ్రామపంచాయితీలలో 5945 నిర్మించాల్సి ఉంది. వీటిలో 1447 వివిద దశల్లో ఉండగా 1322 ప్రారంభించలేదన్నారు. నూతనంగా 3126 మరుగుదొడ్లను మంజూరైనట్లు తెలిపారు. 2017-18 సంవత్సరానికి 232, 18-19 కి 255 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, హౌసింగ్ ఏఈఈలు నాగేశ్వరరావు, మహంకాళయ్య, రాజేశ్వరరావు, ఎంఈవో మల్లికార్జుననాయక్, ఏపీఎం ఇందిర, ఏపీవో ఉస్మాన్ ఆలీ, ఈసీ శ్యాంబాబు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

పెద్ద దోర్నాల: ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రామకోటయ్య అన్నారు. కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డును ఆక్రమించి అమ్మకాలు జరుపుతుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కూరగాయల షాపుల నిర్వాహకులు రామకోటయ్యకు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ఒప్పందానికి వచ్చారు. మార్కెట్‌లో సంచరించే ఆవులను 10 రోజుల్లో తీసుకెళ్లాలని యజమానులకు సూచించారు. లేకుంటే ఆవులను శ్రీశైలం దేవస్థానానికి తరలిస్తామని ఎస్ఐ తెలిపారు.

అర్జీలపై అలక్ష్యం

- 'మీకోసం' తీరుపై అసహనం
- అధికారుల డుమ్మా
- ఎన్నిసార్లు తిరిగినా కాని పరిష్కారం
- ఫిర్యాదుదారుల ఆవేదన


అధికారుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

పెద్దారవీడు: ప్రజా ఫిర్యాదుల విభాగం మీకోసం కార్యక్రమం అధికారులకు పట్టడంలేదు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం మనకెందుకులే అన్నట్లు కొందరు అధికారులు హాజరు కూడా కావడంలేదు. మరోవక్క ప్రతి సారీ మీకోసం విభాగంలో పలు సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్నా, పరిష్కార చర్యలు చూపడంలేదని, అక్కోలపై అలక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి కార్యాలయానికి వస్తున్నా ప్రయోజనం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు.

తహసీల్దార్, ఎంపీడీవో అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు విధిగా ఆహాజరుకావాలి. ప్రజా విజ్ఞప్తులను స్వీకరించిన అధికారులు అప్పటికప్పుడే పరిష్కార చర్యలు తీసుకోవాలి, లేదా నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సి వుంది. అయినా అలా జరగడంలేదని, కాళ్లరిగేలా తిరుగుతున్నామని, సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ఫిర్యాదుదారులు వాపోతున్నారు.

అధికారుల గైర్హాజరు

మీ కోసంపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మీ కోసం పదుల సంఖ్యలో అధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. సోమవారం తహసీల్దార్ తప్ప ఎవరూ హాజరుకావడంలేదని అర్జీదారులు అంటున్నారు. ప్రధానంగా సర్వేయర్ లేకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని పలువురు పేర్కొన్నారు. ఇన్‌చార్జి సర్వేయర్ ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై వెళ్తుండడంతో సమస్యలు పరిష్కారం కావడంలేదని చెప్తున్నారు.

సర్వేయర్ కొరత ఉందని తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు.

జాదరుల అరెస్టు

తర్లుపాడు : మండలంలోని కేతగుడిపి పంచాయతీలో బుడ్డపల్లిలో పేకాట స్థావరాలపై ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ. 3,500 స్వాధీనం చేసుకున్నారు. వీరిని బుధవారం పొదిలి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అల్లా ఉద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంటులో బీసీ కమిషన్ బిల్లు

● కేబినెట్ తీర్మానం.. త్వరలో ఆమోదం ● బీజేపీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంగారురాజు బాబు వెల్లడి

పొదిలి : బీసీ కమిషన్‌కు చట్టబద్రత కల్పిస్తూ కేబినెట్ తీర్మానం చేసిందని, త్వరలో పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని బీజేపీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కె.బంగారురాజు బాబు వెల్లడించారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి 69 సంవత్సరాలు దాటుతున్నా నేటికీ బీసీలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను ఓటు బ్యాంకులో ఉపయోగించుకున్నారే తప్ప వారికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని ఆరోపించారు. త్వరలో కేంద్రంలో మంత్రిత్వ శాఖ, ఓబీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా బీజేపీ యువ మోర్చా నాయకులు షేక్ ఖాదర్‌బాషా, మండల యువ మోర్చా అధ్యక్షుడు దాసరి మల్లి, బీజేపీ నాయకులు ఎ.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంగారు రాజు బాబు

రేపు విద్యార్థులకు పోటీలు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని స్థానిక కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి చిత్రలేఖనం పోటీలు, రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిన్నిక నాగేశ్వరరావు, కాళంగి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం, సంస్థ 20వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ నెల 10న స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో 16 సంవత్సరాలలోపు బాల బాలికలకు పోటీలు జరుగుతాయన్నారు. ఎంపికైన వారిని 15న రీడింగ్ రూమ్‌లో ఆర్కెస్ట్రాపై పాడించి విజేతలను ఎంపిక చేస్తారని తెలిపారు. 17 సంవత్సరాల పైబడిన సీనియర్స్ విభాగంలో 15న 3 గంటల నుంచి పాటల పోటీలు జరుగుతాయని చెప్పారు. 9059927121, 9052866392, 8331885209 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైభవంగా పూర్వారాధన



ప్రత్యేక అలంకరణలో ప్రహ్లాద రాయులు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని గురు రామవేంద్ర స్వామి మఠంలో వెలసిన రాఘవేంద్ర సార్వభౌముని 346వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్వారాధన వైభవంగా నిర్వహించారు. అర్చకులు బిళిగిరి రాఘవేంద్రాచార్యులు ఆధ్వర్యంలో ప్రశాంతాచార్యులు స్వామి మూల విరాట్‌ను, ప్రహ్లాదరాయులను ప్రత్యేకంగా తీర్చిదిద్ది, విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాతం, నిర్మాల్య విసర్జన, ఉత్సవరాయుల పాదపూజ, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, తులసి అర్చన చేపట్టారు. మహిళా మండలి విష్ణు సహస్ర నామ భజన నిర్వహించారు. గణపతిపూజ, గో పూజ, ధ్వజారోహణం, ప్రార్థనోత్సవం, లక్ష్మీ పూజ, ధాన్య పూజ, హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాలు చేపట్టారు. బృందావన్ సేవా సమితి అధ్యక్షుడు కొత్త లక్ష్మీనారాయణ, కార్యదర్శి మొగిలి లక్ష్మీ సుబ్బయ్య, కోశాధికారి ఇమ్మడిశెట్టి శ్రీనివాస మూర్తి సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ఆనంద లహరి కార్యక్రమం ప్రారంభం

మార్కాపురం వన్‌టౌన్: మండలంలోని జమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆనందలహరి కార్యక్రమం మంగళవారం ఎంపీపీ మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాలకొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఎంఈవో రాందాస్ నాయక్ మాట్లాడుతూ విద్యాశాఖ ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఆనందలహరి అభ్యసన కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. ఎంజీఎంఎల్ విద్యా విధానం, మంచి ఫలితాలు ఇస్తుందని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ట్యాబ్ ఆధారిత విద్యా విధానం అమలు జరుగుతుందన్నారు. తొలుత కరపత్రాలు ఆ విష్కరించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయికుమార్, మాస్టర్ కోచ్‌లు ఎస్‌ఎండీ హనీఫ్, బీసీహెచ్ వెంకటేశ్వర్లు, జి.కాశయ్య, సంజీవరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టి. తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక విధానాలు, సంస్కరణలతో వాణిజ్య శాస్త్రానికి ప్రాచుర్యం

● వ్యాపార వాణిజ్య శాస్త్ర నిపుణుడు బాల సుబ్బారావు

మార్కాపురం వన్‌టౌన్ : సరికొత్త ఆర్థిక విధానాలు, సంస్కరణలతో వాణిజ్య శాస్త్రానికి అధిక ప్రాచుర్యం లభిస్తుందని వ్యాపార వాణిజ్య శాస్త్ర నిపుణులు ఎస్‌వీకేపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, రీడింగ్ రూమ్ అధ్యక్షుడు డాక్టర్ ఇమ్మడిశెట్టి బాల సుబ్బారావు అన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం బీకాం విద్యార్థులకు వాణిజ్య శాస్త్రంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన సాంకేతిక పరిజ్ఞాన మెళకువలు, నైపుణ్యాలు తెలుసుకుంటే భవిత బంగారు మయమవుతుందన్నారు. వృత్తి నైపుణ్యాలతో సామాజిక స్పృహ, సేవాభావం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ అధ్యయనంతో పాటు నైపుణ్యాలు అవసరమన్నారు. డైరెక్టర్ ఎంవీ, కృష్ణారెడ్డి మాట్లాడుతూ జీఎస్‌టీ అమలు నేపథ్యంలో యువత నవీన ఆర్థిక విధానాలు నేర్చుకుంటూ ఉపాధి మార్గాలకు సోపానాలుగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.రోశయ్య, వి.సుబ్బారావు, ఎ. రమేష్, జి.శ్రావణి, సమన్వయకర్తలు పి.శ్రీధర్ కుమార్, ఎం.శేషుకుమార్, ఎన్.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న బాల సుబ్బారావు, పాల్గొన్న విద్యార్థులు

దివ్య దర్శన యాత్ర ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న తహసీల్దార్ చంద్రలీల

తర్లుపాడు : దివ్య దర్శన యాత్రల బస్సులను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ బి.చంద్రలీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ పేద భక్తులకు ప్రభుత్వం దివ్య దర్శనాన్ని కల్పిస్తుందన్నారు. యాత్రకు 200 మంది అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయకళావతి, వీఆర్వో శేఖర్ రెడ్డి, రిటైర్డ్ ఎంఈవో బసిరెడ్డి, గుంటు రత్నకుమార్, దేవాలయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ రంగనాయకులు మృతి

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సంగా రంగనాయకులు(70) మంగళవారం మృతి చెందారు. గుంటూరులోని కోస్టల్ కేర్ హాస్పిటల్‌లో కిడ్నీ సంబంధిత వ్యాధితో వారం రోజులుగా చికిత్స పొందుతూ ఉదయం 11 గంటలకు కన్నుమూశారు.



మార్కాపురం మున్సిపల్ చైర్మన్‌గా 1987 నుంచి 1992 వరకు పని చేశారు. 40 సంవత్సరాలుగా వైద్యుడిగా సేవలందిస్తూ పేదల డాక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లో పార్టీలకు అతీతంగా పని చేస్తూ మంచి వైద్యుడిగా గుర్తింపు పొందారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డికి సన్నిహితుడు. ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్, వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, పట్టణ ప్రముఖులు రంగనాయకులు మృత దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈయనకు భార్య జలజాక్షి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు

మార్కాపురం వన్‌టౌన్ : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సందర్భంగా రూరల్ సీడీపీవో షేక్ రమిజాభాను ఆధ్వర్యంలో స్థానిక జార్జి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతమని, కల్తీ లేనివి పేర్కొన్నారు. ఆధునిక మోజులో పడి బిడ్డలకు పాలు ఇవ్వడం మానరాదన్నారు. అనంతరం మానవహారం ఏర్పాటు నిర్వహించారు. కాగా, ఐసీడీఎస్ కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు యానిపారాలు, జిల్లా శ్రీ శిశు సంక్షేమ సంస్థ ద్వారా అందించిన సాల్టర్ స్కేల్, ఎత్తు స్కేలు తదితర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హారతి, సుబ్బమ్మ పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ



ఉపాధ్యాయుడితో మాట్లాడుతున్న ఎంపీపీ ఏసుదాసు

తర్లుపాడు : మండలంలోని ఓబాయపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీపీ పులివేముల ఏసుదాసు తనిఖీ చేశారు. రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టీలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ఆలస్యంగా రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయం పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అక్బర్ వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస	- వైశాఖం
రాధాకృష్ణ	- డీజె
సాయిబాలాజి	- ఫిదా
విశ్వేశ్వర	- దండుపాళ్యం-2
జగదీశ్వరీ	- గౌతమ్‌నంద
విజయ	- నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర	- ఫిదా
హరికృష్ణ	- గౌతమ్‌నంద
రామవేంద్ర	- నక్షత్రం

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్



బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

చినుకు.. చిగురు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : జిల్లాలో చాలా కాలం తర్వాత ఉపయుక్తమైన వర్షం కురిసింది. అత్యధిక ప్రాంతాల్లోని ప్రజలకు ఉపశమనం కల్పించింది. ఖరీఫ్ సాగుకు ఊతం ఇచ్చింది. జిల్లాను గత ఏడాది కరువు పరిస్థితులు వెంటాడాయి. ఈ సంవత్సరం ఆగస్టు వచ్చినా జల్లులు తప్ప జడివాన కరువైంది. దీంతో ఖరీఫ్ సాగు ముందుకు సాగకపోగా, వేసిన అరకొర పైర్లు కూడా ఎండుముఖం పట్టాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పాడిపరిశ్రమ కూడా డీలా పడింది. ఆగస్టు వచ్చినా తాగునీటి అవస్థలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం జిల్లాలో వర్షాలు మొదలయ్యాయి. అక్కడక్కడా ఒక మోస్తరు వర్షం కురిసింది. మంగళవారం అత్యధిక ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. కొన్ని మండలాల్లో ఇంకా చినుకు జాడ కరువైనప్పటికీ వాన పడిన చోట్ల మాత్రం వ్యవసాయం, పాడి పరిశ్రమ, తాగునీటికి ఉపయుక్తంగా కనిపిస్తున్నది.



నగరంలోని ఓ ప్రధాన సెంటర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

రెండు రోజుల్లో 17.2 మి.మీ. సగటు వర్షపాతం

జిల్లాలో ఆగస్టులో సాధారణ వర్షపాతం 107 మి.మీ. కాగా, తొలివారం రోజుల్లో 29.6 మి.మీ. నమోదైంది. అందులో ఆది, సోమవారాల్లోనే 17.2 మి.మీ. కురిసింది. జిల్లామొత్తంగా ఆ వర్షం లేకపోయినప్పటికీ చీరాల,. పర్చూరు, మార్టూరు, అద్దంకి, దర్శి, ఒంగోలు తదితర సబ్ డివిజన్‌లలోని పలు మండలాల్లో ఒక మోస్తారు నుంచి భారీ వర్షమే పడింది. ఎర్రగొండపాలెం, మార్కాపురం సబ్ డివిజన్లలోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్ష ప్రభావం కనిపించింది. ఈనెలలో ఇప్పటి వరకు అత్యధికంగా వేటపాలెం మండలంలో 123.4 మి.మీ వర్షపాతం నమోదు కాగా అద్దంకిలో 125.4 మి.మీ, దొనకొండలో 108.6 మి.మీ, చిన్నగంజాంలో 108.4 మి.మీ కురిసింది. మరో 20 మండలాల్లో ఒక మోస్తారు వర్షాలు కురిశాయి. తిరిగి ఇంచుమించు అదే ప్రాంతంలో మంగళవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది.

ఒంగోలులో భారీ వర్షం

ఒంగోలులో ఇటీవల కాలంలో ఈ ఏడాదిలోనే తొలిసారిగా భారీ వర్షం పడింది. గంటసేపు ఏకధాటిగా కురిసిన వర్షంతో నగరంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. మురుగు నీరు పొంగి పొర్లడంతో ప్రధాన రోడ్లు చెరువులను తలపించాయి. చీరాల, పర్చూరు, దర్శి, సంతమాగులూరు, వేటపాలెం, చీమకుర్తి, ఇంకొల్లు తదితర పలు ప్రాంతాల్లోనూ మంచి వర్షమే కురిసినట్లు సమాచారం. పర్చూరులో వర్షానికి ఈదుర గాలులు కూడా తోడుకావడంతో విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం కలిగింది.

వ్యవసాయానికి ఊతం

ప్రస్తుత వర్షం వ్యవసాయానికి ఊతం ఇవ్వనుంది. అత్యధిక ప్రాంతాల్లో వాడుముఖం పట్టిన కంది, మొక్కజొన్న, పశుగ్రాస పంటలకు జీవం పోసింది. తీర ప్రాంతంలోని వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు సాగుకు ఉపకరించనుంది. తాజా వర్షాలతో తదుపరి ఖరీఫ్ పైర్ల సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. ప్రధానంగా పత్తి, కంది, మిర్చి వంటి పైర్ల సాగు ఊపందుకోనుంది. సాగర్ ఆయకట్టులో బోర్ల కింద, కొమ్మమూరు ఆయకట్టులోని ఇంచుమించు అన్ని ప్రాంతాల్లోనూ వరి నార్లు పోసే అవకాశం ఉంది. మరో వైపు పచ్చిమేత, నీటి కొరతతో ప్రతికూలంగా ఉన్న పాడిపరిశ్రమకు తాజా వర్షాలు ఊపిరి పోశాయనినే చెప్పాలి. తాగునీటి ఇక్కట్ల నుంచి పూర్తి స్థాయిలో కాకపోయినా కొంత మేరకైనా ఊరట కలిగే అవకాశం ఉంది. అదే సమయంలో వర్షం కురిసిన ప్రాంతంలో నీరు-ప్రగతి, ఉపాధి పథకం పనులకు ఆటంకం కలగనుంది. అందుతున్న సమాచారం మేరకు రెండు రోజులు పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వర్షపు జల్లులు పడే అవకాశం కనిపిస్తున్నది.

మూడో కన్ను చూస్తుంది!



ఒంగోలు క్రైం : జిల్లాలోని ప్రధాన పట్టణాలు నిఘా కట్టుదిట్టం కానుంది. అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకునే వ్యవస్థ ఏర్పాటవుతోంది. ఒంగోలు నగరంతోపాటు, ఎనిమిది ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను కూడా ప్రభుత్వం పూర్తి చేసింది. మ్యాట్రిక్ సెక్యూరిటీ అండ్ సెర్వులెన్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బాధ్యతను అప్పగించింది. దీంతో ఆ సంస్థ ప్రతినిధులు సర్వే కూడా ప్రారంభించారు. జిల్లాలోని ఒంగోలు, దర్శి, కనిగిరి, మార్కాపురం, అద్దంకి, చీమకుర్తి, చీరాల, గిద్దలూరులలో మొదటి దశలో 808 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వాటిని జిల్లా పోలీసు కార్యాలయానికి, రాజధానిలోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు.

సీసీ కెమెరాల ఏర్పాటు శాంతి భద్రతల పరిరక్షణ, దొంగతనాలు, ఈవ్‌టీజింగ్, రోడ్డు ప్రమాదాలు అరికట్టడంతోపాటు ఆయా ప్రాంతాల్లో మున్సిపాల్, పంచాయతీ యంత్రాంగం పారిశుధ్య పనితీరును కూడా పర్యేక్షించే అవకాశం ఉంది. సీసీ కెమెరాల వద్ద ప్రాంతాల్లోనే సౌండ్ సిస్టింను కూడా ఏర్పాటు చేయనున్నారు. దీని వలన జిల్లా కమాండ్ కంట్రోల్ రూం, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూం నుంచి నేరుగా సంబంధిత ప్రాంతాల్లోని వారితో మాట్లాడే అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే తెలిసిపోవడంతోపాటు, వాహనాలను కూడా గుర్తించవచ్చని పోలీసు అధికారులు చెప్తున్నారు.

తొలి విడత 808 కెమెరాల ఏర్పాటు

ప్రభుత్వం తొలి విడత జిల్లాలో 808 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందులో ఒంగోలులో 304, దర్శిలో 56, కనిగిరిలో 45, మార్కాపురంలో 88, అద్దంకిలో 45, చీమకుర్తిలో 48, చీరాలలో 219, గిద్దలూరులో 25 ఏర్పాటు చేయనున్నారు. పది నెలల్లోపు ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది. మలి విడత మరికొన్ని కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ విధంగా దశలవారీగా అన్ని పట్టణాలు నిఘా నేత్రాల నీడలోకి వెళ్లనున్నాయి.

మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా తీసుకుంటాం సార్!

గురుకుల విద్యార్థినికి తేలు కాటు

కొండపి: కొండపిలోని దామచర్ల ఆంజనేయులు, సక్కుబాయమ్మ బాలికల పాఠశాలలో 7 వతరగతి చదువుతున్న డి. రూప అనే విద్యార్థిని మంగళవారం తేలు కుట్టింది. రోజూ బాలికలు ఉతుక్కున్న తమ దుస్తులను నేలపై ఆరేస్తారు. రూప తన బట్టలను మడత వేసుకుంటుండగా అప్పటికే వాటిలో దూరిన తేలు ఆమెను కుట్టింది. విషయం తెలుసుకున్న గురుకుల సిబ్బంది బాలికకు సీహెచ్‌సీలో ప్రాథమిక వైద్యం చేయించారు. అనంతరం 108లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

మోటార్ సైక్లిస్టుకు గాయాలు

చీరాల టౌన్: రోడ్డు ప్రమాదంలో మోటార్ సైక్లిస్టుకు గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి కారంచేడు గ్రామం వద్ద ఆర్చి వద్ద జరిగింది. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల మేరకు పర్చూరులోని ఇందిరకాలనీకి చెందిన సుబ్బారావు తన మోటార్ సైకిల్‌పై చీరాలకు వచ్చి తిరిగి స్వగ్రామం వెళుతుండగా వాహనం అదుపు తప్పి జారి కిందపడ్డాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సుబ్బారావును చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఇటు అభివృద్ధి, అటు రాజకీయం

- చంద్రబాబు, లోకేష్‌లతోపాటు పలువురితో ఎమ్మెల్యే రవికుమార్ భేటీ
- సీఎంకు జాగర్లమూడి పరిచయం
- అదనపు చెక్ డ్యాంలకు సీఎం ఓకే
- ఉపాధి కూలి సొమ్ము సమస్య పరిష్కారానికి లోకేష్ హామీ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఇటు నియోజకవర్గ అభివృద్ధి పనులు, అటు రాజకీయ వ్యవహారాలపై మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతోపాటు, ఇతర మంత్రులు, పలు శాఖల అధికారులను అమరావతిలో కలిశారు. నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జాగర్లమూడి రాఘవరావును సీఎంకు, తనతో కొత్తగా కలిసి పయనిస్తున్న బలరాం అనుచరులైన టీడీపీ శ్రేణులను మంత్రి లోకేష్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి, మంత్రులు లోకేష్, అచ్చన్నాయుడుతోపాటు వివిధశాఖల ఉన్నతాధికారులకు నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు ఇచ్చి కొన్నింటికి అనుమతి పొందారు. మంగళవారం మధ్యాహ్నం రవికుమార్ సీఎం చంద్రబాబును కలిశారు. తనతో వెళ్లిన మాజీ శాసనసభ్యుడు జాగర్లమూడి రాఘవరావును ఆయనకు పరిచయం చేసి తనతోపాటు టీడీపీలోకి వచ్చారని, ఒకసారి మిమ్మల్సి కలిసి మాట్లాడాలని కోరడంతో తీసుకువచ్చానని చెప్పారు. వెంటనే చంద్రబాబు జాగర్లమూడి భుజంపై చేయి వేసి 'మీ గురించి తెలుసు. అద్దంకి నియోజకవర్గం అభివృద్ధికి రవికుమార్ ద్వారా ముందుకు సాగుతున్నాం. మీరూ సహకరించండి' అని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మీరు ఇస్తున్న చేయూత మరువలేమంటూ సీఎంకు రాఘవరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత రవికుమార్ నియోజకర్గంలో చిన్ననీటి వనరులపై చెక్‌డ్యాంల నిర్మాణానికి మరింత అవకాశం ఉన్నదని, కొత్తగా మరో 80 చెక్‌డ్యాంల నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాత్రికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను రవికుమార్ కలిశారు. తనతో టీడీపీలోకి వచ్చిన కొందరు ముఖ్యులతోపాటు, నిన్నమొన్నటి వరకు శాసన మండలి సభ్యుడు బలరాం అనుచరులుగా కొనసాగి ఇటీవల తనవైపు వచ్చిన కొన్ని గ్రామాల టీడీపీ నాయకులను లోకేష్‌కు రవికుమార్ పరిచయం చేశారు. వారిలో అద్దంకి, చందలూరు, ఏల్చూరులకు చెందిన పలువురు ముఖ్యులు ఉన్నారు. వారంతా లోకేష్ అడిగిన ప్రశ్నలపై స్పందిస్తూ ఎమ్మెల్యే రవికుమార్ నుంచి అభివృద్ధి పనులకు సహకారం అద్భుతంగా ఉందని, చిన్నాపెద్దా బేధం లేకుండా ఆయన అందరికీ ఆయన మర్యాదనిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 'అంతా కలిసి పని చేయండి. మనకు పార్టీయే ముఖ్యం' అని వారికి సూచించారు. ఆ తర్వాత రవికుమార్ ఉపాధి హామీ కూలీలకు గత కొద్ది నెలలుగా నగదు చెల్లింపులు నిలిచిపోయిన విషయాన్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన లోకేష్ రెండ్రోజుల్లో ఢిల్లీ వెళ్తున్నానని కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు రవికుమార్ రవాణా శాఖ మంత్రి అచ్చన్నాయుడును కలిసి ఆర్టీసీ పరంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఆ తర్వాత నీటిపారుదల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌ను కలిశారు. పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలోని కుర్రవానిపాలెం, రావినూతల, ధైవాలరావూరు తదితర గ్రామాలకు సంబంధించిన భూసేకరణ అంశంపై ఆయనతో చర్చించారు. ఆ గ్రామాల పరిధిలో సుమారు 98 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించాల్సి ఉందని, అయితే అక్కడ భూమికి మార్కెట్ విలువ అధికంగా ఉన్నందున ఎకరాకి రూ. 12 నుంచి రూ. 15లక్షలు చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆ విషయంపై అధికారులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆయన ప్రయత్నించారు. సెర్ప్ సీఈవో కృష్ణమోహన్, ఇతర అధికారులతో రవి భేటీ అయ్యారు.


కొత్తగా తనవైపు వచ్చిన నాయకులను మంత్రి లోకేష్‌కు పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

జగన్ సీఎం కావాలంటే మరో జన్మ ఎత్తాలి

- సీఎం చంద్రబాబుపై ఇష్టారీతిన వ్యాఖ్యానిస్తే జిల్లాలో అడుగుపెట్టనివ్వం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్
- రేపటి నుంచి ఒంగోలు డెయిరీ బకాయిలు చెల్లిస్తామని వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్ : ప్రతిపక్షనేత వైఎస్.జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే మరో జన్మ ఎత్తాలని, ఉన్మాదిలా..మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఫ్యాక్షన్ రాజకీయం చేస్తే ప్రజలు ఊరుకోరని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. మంగళవారం ఒంగోలులోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడును కాల్చి చంపేసినా ఫర్వాలేదన్న జగన్ వ్యాఖ్యలపై దామచర్ల మండిపడ్డారు. నోరు ఉంది కదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ఊరుకోరన్నారని హితవు పలికారు. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్ రెడ్డి, ఇపుడు జగన్‌మోహన్‌రెడ్డిలకు హత్యా రాజకీయాలు, నేర చరిత్ర కలిగిన నేపథ్యం ఉందని, అందుకే ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని, ఇలాంటి వ్యక్తికి అధికారం ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని ప్రజలకు తెలుసని చెప్పారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికార పెత్తనం, ఇష్టారాజ్య ఆదేశాలలో జగన్‌తోపాటు, ప్రభుత్వ అధికారులు కూడా జైలుకెళ్లారని, అలాంటి దౌర్భాగ్య పరిస్థితి కల్పించిన జగన్ ఇప్పటికీ తీరు మార్చుకోలేదన్నారు. వయస్సులోను, రాజకీయంలోను సుదీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఇష్టమొచ్చినట్లు పదేపదే మాట్లాడితే తగిన బుద్ది చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్ వంటి ప్రముఖులను రాష్ట్రానికి ఆహ్వానించి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడు అని, జగన్ పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఒంగోలులో అడుగుపెట్టనివ్వమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ ధ్యేయమని, అసెంబ్లీని సజావుగా సాగనివ్వకుండా గందరగోళం సృష్టించడం ఆయన నైజమన్నారు. ప్రశాంత్‌కిషోర్ సర్వేలతో తాను ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్న జగన్ మరో జన్మఎత్తినా సీఎం కాలేరని, అదేవిధంగా ముందుగా జగన్‌కు సంస్కారం నేర్పించాలన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలో, పిచ్చిగా మాట్లాడుతున్న ఆయనకు తగిన వైద్యం అందిస్తే బాగుంటుందని దామచర్ల ఎద్దేవా చేశారు.

డెయిరీ బకాయిలను పూర్తిగా చెల్లిస్తాం

ఒంగోలు డెయిరీ చెల్లించాల్సిన బకాయిలను ప్రతి ఒక్కరికి చెల్లించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు. పాడినే నమ్ముకుని అనేకమంది రైతులు జీవనం సాగిస్తున్నారని, వారికి చెల్లించాల్సిన ప్రతి పైసా తప్పకుండా అందజేస్తామన్నారు. గురువారం నుంచి పూర్తి బకాయిలు చెల్లిస్తామని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే ట్రిపుల్ ఐటీ కళాశాలకు శంకుస్థాపన, హౌసింగ్ ఫర్ ఆల్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో సాగర్ నీటి కొరత ఉన్నందున నీటికి కొంతమేర ఇబ్బందులు వచ్చాయన్నారు. వేసవి చెరువుల్లోనూ నీరు తక్కువగా ఉందని, ప్రజలు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. అదేవిధంగా రూ.123 కోట్లతో ఏడుగుండ్లపాడు నుంచి గుండ్లకమ్మకు పైపులైను నిర్మాణానికి పనులు ప్రారంభవుతున్నాయని దామచర్ల వెల్లడించారు.

'ప్రకాశం' భారీ స్కోరు

- తొలి ఇన్నింగ్స్‌లో శ్రీకాకుళంపై 122 పరుగుల ఆధిక్యం



మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారులు



టి.వేద విఘ్నేష్ 62 పరుగులు (ప్రకాశం జట్టు)

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలు శర్మా కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న అండర్-16 గ్రూప్ బి విభాగంలో శ్రీకాకుళం, ప్రకాశం జట్లు మధ్య సోమవారం నుంచి ప్రారంభమైన మ్యాచ్‌లో ప్రకాశం జట్టు భారీ స్కోరు సాధించింది. తొలుత టాస్ గెలిచిన శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రకాశం జట్టు 93.2 ఓవర్లు ఆడి 281 పరుగుల చేసి ఆలౌట్ అయ్యింది. దీంతో శ్రీకాకుళం జట్టుపై 135 పరుగుల భారీ ఆధిక్యతతో నిలిచింది. రెండో రోజైన మంగళవారం ప్రకాశం తొలి ఇన్నింగ్స్ చేయగా బ్యాట్స్‌మెన్‌లు చెలరేగి పోయారు. టి.వేద విఘ్నేష్ 62, బి.అమర్‌బాబు, 39, ఎం.అభినవ్ 35 పరుగులు చేశారు. శ్రీకాకుళం జట్టులోని టి.విజయ్ 3, యు.తరుణ్‌కుమార్ 2, డి.కులశేఖర్, డి.అఖిల్ కుమార్, ఎం.సూర్య కిరణ్, ఎం.సాయియశ్వంత్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం సెకండ్ ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం ఆట ముగిసే సమయానికి 4.5 ఓవర్లు సమయానికి 13 పరుగులకు ఒక వికెట్ నష్టపోయింది. బుధవారం మ్యాచ్ కొనసాగనుండగా, శ్రీకాకుళం ఇంకా 122 పరుగులు వెనుకబడి ఉంది.

ఆటకు వర్షం అంతరాయం

రెండో రోజు మంగళవారం మ్యాచ్‌కు వర్షం ఆటంకంగా మారింది. ఉదయం కొంతసేపు భారీ వాన కురవడం మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే ఉదయం పది గంటల నుంచి వర్షం నిలిచినప్పటికీ పిచ్ అనుకూలంగా లేకపోవడంతో మధ్యాహ్నం భోజన విరామం అనంతరం మ్యాచ్‌ను మొదలైంది. దీంతో సాయంత్రానికి ఇరుజట్లు తొలి ఇన్నింగ్స్ పూర్తి చేసి, శ్రీకాకుళం జట్టు సెకండ్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించింది.

భూమి కొనుగోలు పథకం ఎస్సీలకు వరం

- అమలుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలి
- ఎస్సీ కార్పొరేషన్ ఎండీ విజయకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ విజయకుమార్, వేదికపై జేసీ నాగలక్ష్మి

ఒంగోలు నగరం: నిరుపేదలైన ఎస్సీలు ఆర్థికంగా అభివృద్ధి సాధించటానికి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న భూమి కొనుగోలు పథకం వరమని ఆ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జీఎస్ఆర్‌కేఆర్.విజయకుమార్ పేర్కొన్నారు. ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయం సముదాయంలో మంగళవారం సాయంత్రం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ భూమి కొనుగోలు పథకం ద్వారా పేదలకు భూమిని కొని ఇచ్చి వారు పేదరికం నుంచి బయట పడేయ్యవచ్చన్నారు. కార్పొరేషన్ ద్వారా ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.15 లక్షలతో భూమి కొనుగోలు చేసి ఇవ్వవచ్చని, రూ.10లక్షల వరకు భూమి కొనుగోలు చేసి ఇచ్చే అధికారం కలెక్టర్లకు ఉందని తెలిపారు. యూనిట్ విలువ రూ.10 లక్షలు దాటితే కలెక్టర్ల ద్వారా ఎస్సీ కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అసైన్డు భూములను అభివృద్ధి చేసుకునేందుకు రూ.25 వేల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. తహసీల్దార్లు లబ్ధిదారులను గుర్తించి ఆర్డీవోలకు పంపించాలని సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2016-17 ఆర్థిక స ంత్సరానికి సంబంధించి 60 శాతం యూనిట్లను మాత్రమే గ్రౌండింగ్ చేయగలిగామని, మిగిలిన యూనిట్లను ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ఆగస్టు మాసంలో పూర్తి చేసి గ్రౌండింగ్‌ను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి కనీసం నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సాగు రైతులకు, కౌలు రైతులకు త్వరలోనే పెద్ద ఎత్తున ప్రభుత్వం రుణాలు ఇవ్వబోతుందని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 2 వేల ఎకరాలు ఈ పథకం కింద కొనుగోలుకు ప్రజల నుంచి అర్జీలు అందాయన్నారు. 120 ఎకరాల భూమిని కొనుగోలుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి కార్పొరేషన్ ఎండీకి పంపించామని తెలిపారు. సమావేశంలో ఈడీ జయరామ్, స్టెప్ సీఈవో డాక్టర్ రవి, సిండికేట్ బ్యాంకు ఎల్‌డీఎం వెంకటేశ్వర్లు, కందుకూరు ఆర్డీవో మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాసులతో విద్యబోధన సులభతరం : డీఈవో

మద్దిపాడు: డిజిటల్ క్లాసులతో విద్యాబోధన సులభతరం అవుతుందని డీఈవో బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలోని డిపెప్ పాఠశాలలో ఆనందలహరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కంప్యూటర్ ట్యాబ్‌ల ద్వారా విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమవుతాయని, వీలును బట్టి తమకు కావాల్సిన సిలబస్ పోర్షన్‌ను చదువుకోవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ పీవో సుధాకర్, ఎంపీపీ నారా విజయలక్ష్మి, ఎస్ఎస్ఏ అధికారి హనుమంతరావు, ఎంఈవో ఆంజనేయులు, జడ్పీటీసీ చినవీరాంజమ్మ, సర్పంచ్ వల్లపు భూదేవమ్మ, హెచ్ఎం కొంగాల వెంకటేశ్వర్లు, సామ్యేలు పాల్గొన్నారు.

అద్దంకి ఆర్టీసీ బస్టాండ్‌లో మురుగు కంపు

- ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



సైకిల్ పార్కింగ్ ఎదురు, అవుట్ గేటులో నిలిచిన వర్షపు నీరు

అద్దంకి టౌన్: అద్దంకి ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆవరణలో వర్షపు నీరు రోజుల తరబడి నిలిచి ఉండి మురుగు కంపు కొడుతోంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా బస్టాండ్‌లోని వాహనాల పార్కింగ్ షెడ్ ఎదురు గత కొన్ని రోజులుగా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలతో వర్షపు నీరు పోయే దారి లేక నిలిచిపోయింది. అవి రంగు మారి దుర్వాసన వస్తోంది. పార్కింగ్ షెడ్‌లోకి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ వాహనాలు పెట్టుకోవాల్సి రావడంతో మురుగునీటితో అటువైపు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అలాగే డిపో అవుట్ గేట్ సమీపంలో వర్షపు నీరు నిలిచి ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ఆవరణంలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మెయిన్‌రోడ్డు విస్తరణకు మార్కింగ్

త్వరలో సైడ్ కాలువల నిర్మాణానికి చర్యలు



మార్కింగ్ ఇస్తున్న నగర పంచాయతీ అధికారులు

అద్దంకి: అద్దంకి పట్టణంలోని మెయిన్‌రోడ్డు (నగరపంచాయతీ కార్యాలయం రోడ్డు)ను 60 అడుగుల వెడల్పుతో విస్తరించాలని నిర్ణయించి మార్కింగ్ ఇస్తున్నారు. గత నెల రోజులుగా మెయిన్‌రోడ్డులో ఆక్రమణల తొలగింపు, సైడ్‌కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. పలు చోట్ల షాపుల ముందు ఆక్రమణలు తొలగించారు. దీంతో షాపులలోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కచ్చా సైడ్ కాలువలు ఉన్నచోట షాపుల నిర్వహకులు రాకపోకలకు ప్రత్యాన్మయ ఏర్పాట్లు చేసుకోగా అసలు కాలువలు లేని చోట షాపుల ఫౌండేషన్ లు ఎత్తుగా ఉండి మెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ముందుగా రోడ్డు విస్తరణ చేపట్టే వరకు మార్కింగ్ ఇస్తే షాపుల నిర్వహకులు మెట్లు ఏర్పాటుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో మంగళవారం మెయిన్‌రోడ్డులో 60 అడుగుల వెడల్పుతో మార్కింగ్ ఇచ్చారు. పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద నుంచి ఆంధ్రా బ్యాంక్ దాటే వరకు 60 అడుగుల వెడల్పుతో, మిగిలిన ప్రాంతంలో కొంత మేర తగ్గించి 50 అడుగులతో మార్కింగ్ ఇచ్చారు. మార్కింగ్ ఇచ్చిన ప్రాంతంలో కొన్ని చోట్ల ఇంకా ఆక్రమణలు ఉండటంతో వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని షాపుల నిర్వహకులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ ఏఈ శ్రీరామమూర్తి, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

16మందికి ముందస్తు సహాయం మంజూరు : ఎమ్మెల్యే

అద్దంకి: వైద్య చికత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ముందస్తు సహాయం కింద అద్దంకి నియోజకవర్గంలో 16 మందికి 52,00,980 రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే రవికుమార్ మంగళవారం తెలిపారు. ఏల్చూరుకు చెందిన గుంజి పోలేరుకు రూ.1.50 లక్షలు, రామకూరుకు చెందిన తలారి వెంకాయమ్మకు రూ.3.20లక్షలు, కుందుర్రుకు చెందిన కోటా యశోదకు రూ.3.02లక్షలు, మక్కెనవారిపాలెంకు చెందిన గొట్టిపాటి ఆదిలక్ష్మికి రూ.3.20 లక్షలు, కుందుర్రుకు చెందిన తలకుల సుబ్బరత్తమ్మకు రూ.3.20 లక్షలు, మామిళ్లపల్లికి చెందిన దండా రాములకు రూ.3.20 లక్షలు, మందలపు భిక్షవతికి రూ.3.20 లక్షలు, మందలపు శివరామయ్యకు రూ.2.25 లక్షలు, మేదరమెట్లకు చెందిన మద్దలి అనితాదేవికి రూ.3.20 లక్షలు, అలవలపాడుకు చెందిన షేక్ బాషాసాహేబ్‌కు రూ.3.20 లక్షలు, నేలపాటి సూరయ్యకు రూ.2.25 లక్షలు, కందిమల్ల రాములకు రూ.3లక్షలు, కొమ్మినేనివారిపాలెంకు చెందిన యడవల్లి వెంకటేశ్వర్లుకు రూ.5,00,980, మక్కెనవారిపాలెంకు చెందిన గంది నవమ్మకు రూ.1.25 లక్షలు, కొరిశపాడుకు చెందిన కనుబొద్ది అంజమ్మకు రూ.3.50 లక్షలు, గడిపూడి ఆంజనేయులకు రూ.1.25లక్షల ఎల్‌వోసీ పత్రాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నేడు శంకరవరప్పాడులో విగ్రహ ప్రతిష్ఠ

- ఎమ్మెల్యే రాక

అద్దంకి: అద్దంకి మండలంలోని శంకవరప్పాడు గ్రామంలో బుధవారం కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ హాజరుకానున్నారు. విగ్రహ ప్రతిష్ఠకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

రేపు అద్దంకిలో అర్చకుల సమావేశం

పంగులూరు: అద్దంకిలోని వేయిస్తంభాల దేవాలయంలో ఆరు మండలాలకు సంబంధించిన అర్చక సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీన ఉదయం జరుగుతుందని అర్చక సంఘ ప్రధాన కార్యదర్శి చందలూరి సాంబశివశర్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అర్చకులకు, ఆలయంలో పనిచేసే సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని, పడితలము విధిగా చెల్లించాలని, న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వాలు అమలు చేసే విధంగా అర్చక సంఘం ముందుకు కదలాలని ఆయన కోరారు. అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ, మార్టూరు ముండ్లమూరు మండలాల్లోని అర్చకులు, ఆలయాల్లో పనిచేసే సిబ్బంది ఈ సమావేశానికి హాజరుకావాలని, సంక్షేమ సంఘ ప్రతినిధి శేషాచార్యులు పాల్గొంటారన్నారు.

ఉదయ్‌కుమార్‌కు ఎంఈవో నివాళి

ఎన్టీఆర్‌కాలనీ(అద్దంకి టౌన్): అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విద్యార్థి పస్తం ఉదయ్‌కుమార్ మృతదేహాన్ని మంగళవారం ఎంఈవో విజయ్‌కుమార్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.హెచ్‌ఎం జవ్వాది రామారావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమణ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో విద్యార్థిని మృతి



యర్రమోతు శ్రావణి (ఫైల్)

గరటయ్యకాలనీ(అద్దంకిటౌన్): అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని గరటయ్య కాలనీలో కిడ్నీ వ్యాధితో మంగళవారం ఓ విద్యార్థిని మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు గరటయ్యకాలనీలో నివాసం ఉండే యర్రమోతు రవి, మంగమ్మలకు ఇద్దరు కుమార్తెలు, ఒ క కుమారుడు. పెద్ద కుమార్తె అయిన శ్రావణి(14) పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. మూడు నెలల క్రితం అనారోగ్యంగా ఉండడంతో శ్రావణిని వైద్యులకు చూపించగా కిడ్నీల సమస్య ఉన్నట్లు తెలిపారు. అప్పటి నుంచి పలు ఆసుపత్రులకు తిప్పుతూ చికిత్స అందిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం ఉదయం గుంటూరులో చికిత్స పొందుతు శ్రావణి మృతి చెందింది. ఆమె మృతదేవాన్ని కాలనీకి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు

సంతమాగులూరు: సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, పలు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు 15వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని ప్రిన్సిపాల్ బీవీ.కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రమల్లి నాయక్ పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ గ్రామసభలు : తహసీల్దార్

సంతమాగులూరు: సంతమాగులూరు మండలంలోని ఫత్తేపురం, బండివారిపాలెం, కొప్పరం, సజ్జాపురం గ్రామాల్లో బుధవారం రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ కాంతారావు మంగళవారం తెలిపారు. ఎన్టీఆర్ ఇళ్ల కోసం గ్రామసభలో ప్రజలు దరకాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

సంతమాగులూరులో వర్షం

సంతమాగులూరు: గత కొద్ది రోజులుగా చుట్టు పక్కల మండలాల్లో అడపాదడపా వర్షం పడుతున్నా కాని సంతమాగులూరు మండలంలొ మాత్రం చినుక జాడ లేదు. దీంతో మొక్కజొన్న పంటలు ఎండిపోయె పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో మంగళవారం కురిసిన వర్షంతో మొక్కజొన్న పంటలకు జీవంపోసినట్లయింది. కురిసిన వర్షంతో పొలాలన్ని పదును అవ్వటంతో మిర్చి సాగుకు సమాయాత్తమవుతున్నారు.

గనుల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

బల్లికురవ: క్వారీలలో పనులు జరిగేటప్పుడు సిబ్బంది, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సేఫ్టీ బృందం కోరింది. మంగళవారం ఈర్లకొండ వద్ద గల ఎన్ఆర్ కిషోర్, సత్యకృష్ణ, ఇంపీరియల్ గ్రానైట్ క్వారీలలో భద్రత వారోత్సవాలు జరిగాయి. అనంతరం క్వారీలను సేఫ్టీ తనిఖీ బృందం సభ్యులు వరప్రసాద్, సుజిత్, భాస్కర్‌రెడ్డి, కిరణ్‌బాబు పరిశీలించారు.

సంతమాగులూరు: గనులలో పనిచేసే కార్మికులందరూ భద్రతా నియమాలు పాటించి ప్రమాదరహితంగా పని చేయాలని తనిఖీ అధికారులు తెలిపారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురిజేపల్లి గ్రామంలోని విష్ణుప్రియ, వీరభద్ర గ్రానైట్ క్వారీలలో తనిఖీ అధికారులు భద్రతపై కార్మికులకు అవగాహన కల్పించారు.

సంతమాగులూరులో 87% ఎంఆర్ వ్యాక్సిన్

సంతమాగులూరు: సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెం, కామేపల్లి, తంగేడుమల్లి గ్రామాల్లోని పాఠశాల విద్యార్దులకు మంగళవారం 87శాతం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ నారాయణ తెలిపారు. పాఠశాలకు హాజరుకాని విద్యార్థులు ఏఎన్‌ఎంల దగ్గర తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన సూచించారు.

ఆర్టీసీ ఉద్యోగి అనారోగ్యంతో మృతి

అద్దంకిటౌన్ : అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ కండక్టర్‌గా పనిచేస్తున్న స్థానిక పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన ఉలిచి ఆంజనేయులు(53) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మంగళవార ఆయన మృతదేహాన్ని ఆర్టీసీ యూనియన్ నాయకులు కాజా రావు, చిరంజీవి, పీసీఎస్.రెడ్డి కరి రాంబాబుతో పాటు పలువురు సందర్శించి నివా ళుల ర్పించారు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



టీచర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ పార్వతి

పంగులూరు: అంకితభావంతో పనిచేసిన ఉద్యోగికి తగిన గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ పి.పార్వతి అన్నారు. పంగులూరు ఎస్సీకాలనీలోని పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఆర్.మరియమ్మ, బాచిన పూర్ణావతి, పి..లక్ష్మీకృపలను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ విద్య, వైద్యం సమాజంలోని ప్రతి వ్యక్తికి సరైన మార్గంలో అందించగలిగితే అభివృద్ధి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్సు చైర్మన్ కె.ఝాన్సీలక్ష్మి, ఉపాధ్యాయులు వీపీ.సుబ్బారావు, కె.వీరాంజనేయులు, సిబ్బంది శివబాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ



ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న ఇందిరా ప్రియదర్శిని

సంతమాగులూరు: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఇకపై ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ సేవలు అందించడం జరుగుతుందని ఇందిరాప్రియదర్శిని తెలిపారు. మంగళవారం సంతమాగులూరు పాఠశాలలో దివ్యాంగుల తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఇంటి దగ్గర కూడా ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయంచాలని సూచించారు. ప్రతిరోజు పౌష్టికాహారం, ఆహారం అందించడ ద్వారా వారిలో త్వరంగా మార్పు వచ్చే అవకాశం ఉందన్నారు.

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్	ఫిదా
శ్రీరామ	నక్షత్రం
మినీ వివిఎస్	గౌతమ్‌నంద

మేదరమెట్ల

నారాయణ	
చిత్రాలయ	నక్షత్రం

క్రమబద్ధీకరణకు నిరాసక్తి



చీరాలలో బీపీఎస్‌లో క్రమబద్ధీకరించని ఓ అపార్ట్‌మెంట్‌మెంట్



నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణంలో ఉన్న బహుళత అంతస్తుల భవనం

- నిర్మాణాల్లో నిబంధనలకు బిల్డర్ల తూట్లు
- పట్టించుకోని అధికారులు
- ఈ నెలాఖరు వరకు బీపీఎస్‌కు గడువు పొడిగింపు

చీరాల: సామాన్యుడు చిన్న ఇల్లు ఏర్పాటు నిర్మించుకోవాలంటే సవాలక్ష ప్రభుత్వ నిబంధనలు అధికారులకు గుర్తుకొస్తాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఎన్ని అంతస్తులు నిర్మించినా మున్సిపల్ పరిధిలో పరపతి ఉన్న వారి వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అయితే అది పరపతి కాదని లక్ష్మీదేవి చేతులు మారటమే అందుకు కారణమని విషయం తెలిసిన వారు అంటున్నారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపిన వారికి బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) కింద క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీనిని కూడా వినియోగించుకోకుండా ఉన్న వారు పలువురు ఉన్నారు. ఈ నెలాఖరు వరకు గడువుందని అధికారులు చెప్తున్నారు. ఇదిలా ఉంటే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి.

చీరాల మున్సిపల్ పరిధిలో ఏ నిర్మాణం జరగాలన్నా టౌన్‌ప్లానింగ్ అనుతి తప్పనిసరి. జీప్లస్ టూ వరకు స్థానికంగా అనుతులు ఇస్తారు. ఆ పైన టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ గుంటూరు నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. మున్సిపల్ పరిధిలో ఉన్న అపార్టుమెంట్లులో 90 శాతానికి పైగా నిబంధనలకు విరుద్ధంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అపార్టుమెంట్లు ప్లాన్ అప్రూవల్ సమయంలో 10శాతం మార్టిగేజ్ చేయాలనే నియమం పెట్టారు. నిర్మాణం పూర్తిస్థాయిలో నిబంధనల మేరకు జరిగిందంటే ఆ 10శాతంను తనఖా నుంచి విడుదల చేస్తారు. లేదంటే అపరాధ రుసుం కింద మున్సిపాలిటీ జమ చేసుకునే అధికారం ఉంటుంది. అయినప్పటికి నిర్మాణాల్లో కొన్ని నిబంధనలు పాటించనవి ఉన్నాయి. అన్నింటిని క్రమబద్ధీకరించేందుకు బీపీఎస్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు బీపీఎస్ ద్వారా సుమారు రూ.2 కోట్లు మున్సిపాల్టీకి అపరాధ రుసుం కింద ఆదాయం సమకూరింది. ఇంకా క్రమబద్ధీకరణ జరగాల్సిన నిర్మాణాలు సుమారు 10 వరకు ఉన్నాయంటున్నారు.

బిల్డర్లు, కొనుగోలుదారుల మధ్య అంతరం

అపార్టుమెంట్లు నిర్మాణం, విక్రయాల సమయంలో బిల్డర్లు చెప్పే మాటలకు, ఆ తరువాత మాటలకు పెద్దగా పొంతన ఉండదు. ప్రధానంగా అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తులోని ప్లాట్లు విక్రయించే సమయంలో ప్రధానంగా ఈ పరిస్థితి ఉంటుంది. అగ్రిమెంట్, రిజిస్ట్రేషన్ వరకు అంతా బాగానే ఉంటుంది. అప్పటి వరకు బిల్డర్లు అధికారులు ఇబ్బంది పెట్టకుండా మేనేజ్ చేస్తారు. కొంతకాలానికి తాము నష్టపోయామని కొనుగోలుదారులు భావిస్తుంటారు.

యథావిధిగా కొత్త నిర్మాణాలు

కొత్త నిర్మాణాలు చేపట్టేపుడు ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి. ఇది అనివార్యం. నిబంధనల మేరకు మాత్రమే నిర్మాణాలు జరగాలి. ప్లాన్ అప్రూవల్‌లో ఉన్న బ్లూప్రింట్‌కు విరుద్ధంగా నిర్మాణాలు జరగకూడదు. ఇవన్నీ చెప్పేందుకే. లేదంటే బక్క జీవుల వద్ద మాత్రమే అమలు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటికీ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనచోదకులూ.. జర జాగ్రత్త..!



పక్కకు ఒరిగి ఉన్న హోర్డింగ్

ఇది చీరాల-బాపట్ల ప్రధాన రహదారిలో ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్ రహదారి వంతెన పక్కనే ఏర్పాటు చేసిన హోర్డింగ్. రెండు ఇనుప స్తంభాల్లో ఒకటి పూర్తిగా పైకి వచ్చి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈపూరుపాలెం, తోటవారిపాలెం గ్రామాలకు వెళ్లే వారికిది కూడలి. ప్రస్తుతం వర్షాకాలం కావడం, తరచూ ఈదురుగాలులు వీస్తుండటంతో ఎప్పుడు ఎవరిపై కూలుతుందో తెలియక ఆందోళన వ్యక్తమవుతున్నది. హోర్డింగ్ నిర్వాహకులు మరమ్మతులు చేయించేలా పంచాయతీ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

- చీరాలటౌన్

వర్షం పడిందో నీరు నిలవాల్సిందే..

ఇబ్బందిపడుతున్న వాహనదారులు, స్థానికులు

పట్టించుకోని అధికారులు



తెల్లగాంధీబొమ్మ సెంటర్లో ఉన్న వర్షపునీరు





జాండ్రపేట శివాలయం ఎదురు నిలిచిన నీరు..స్థానికుల అవస్థలు



ఒంగోలు-చీరాల రోడ్డులో దుస్థితి

చీరాల: చీరాల పట్టణంలో పలు ప్రాంతాల్లో చిన్న పాటి వర్షం కురిసినా రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. మురుగు నీటి కాలువలు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు, మురుగు ఏకమై రోడ్డుపైకి చేరడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా మహాలక్ష్మమ్మ చెట్టు ప్రాంతం నుంచి కూరగాయల మార్కెట్ వరకు పరిస్థితి మెరుగుపడాల్సి ఉంది. మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద నుంచి పేరాల వరకు డ్రైనేజి నిర్మాణం కోసం రోడ్డు మార్జిన్లులో ఆక్రమణలు తొలగించి కాలువలు తీశారు. ఆ తరువాత నిర్మాణాలు మరిచారు. ప్రస్తుతం వర్షాల సీజన్. కాలువల్లో మురుగనీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసాలుగా మారడంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెల్లగాంధీబొమ్మ సెంటర్లో చిన్నపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తూ రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో ఆ వైపు రాకపోకలు సాగించే వాహన చోదకులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు.

చీరాలఅర్బన్ : చీరాల - ఒంగోలు ప్రధాన రహదారిలో పలు చోట్ల ప్రత్యేకించి బోస్‌నగర్, జాండ్రపేట పరిధిలోని పలు ప్రాంతాలలో వర్షం కురిసిందంటే రోడ్లపై నీరు నిలబడాల్సిందే. ఆయా ప్రాంత ప్రజలు ఇక్కట్లు పడక తప్పదు. వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు పడే ఇబ్బంది కన్నా జరిగే ఘర్షణలే అధికం కావటంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జాండ్రపేట శివాలయం ఎదురు ట్రస్టు రోడ్డు తదితర ప్రాంతాలలో నీరు నిలిచి వాహనాల రాకపోకల సమయంలో చింది పక్కనే ఉండే షాపుల్లోని సామానులపై పడటం, లేదా పాదచారులపై పడటం అది కాస్తా ఘర్షణలకు దారి తీస్తోంది. రోడ్లు పల్లంగా ఉండటం వలననే ఇక్కట్లు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వ్యాక్సిన్లు వేస్తున్న వైద్యసిబ్బంది

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు

చీరాల: ఆదినారాయణపురం ఆదివాసీ ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా హెచ్ బద్రిరెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

హెచ్ఎంలతో కమిషనర్ సమీక్ష

చీరాల: చీరాల మున్సిపల్ పరిధిలోని మూడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం కమిషనర్ పి.శ్రీనివాసరావు తన చాంబర్‌లో సమీక్షించారు. విద్యార్థులకు అవసరమైన ఆట పరికరాలపై చర్చించారు. ఆయా వస్తువుల కొనుగోలుకు సంబంధించి అవసరమైన అంచనా వ్యయం నివేదికలను హెచ్ఎంల నుంచి తీసుకున్నారు. కౌన్సిల్ ఆమోదంతో డీఎంఈ అనుమతి తీసుకుని అవసరమైన ఆటవస్తువులు సమకూర్చనున్నట్లు కమిషనర్ తెలిపారు. సమావేశంలో డీఈఈ గణపతి, పాఠశాలల హెచ్ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	ఫిదా
సంగం	గౌతమ్‌నంద
సాయిప్యాలెస్	నక్షత్రం
శాంతి	దర్శకుడు

రేపటి నుంచి స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు

చీరాల : చీరాలలోని శ్రీకామాక్షికేర్ హాస్పటల్‌లో 70వ స్వాతంత్రదినోత్సవ నేపథ్యంలో స్వాతంత్ర్యోద్యమం నాడు-నేడు అంశంపై నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్‌ను మంగళవారం ఆ హాస్పటల్ ఎండీ తాడివలస దేవరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ రూపశిల్పి కోట వెంకటేశ్వరరెడ్డి, దేవరాజ్‌లు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి ఎస్ఎంఎల్‌జె కళాశాలలో విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించి 15వ తేదీన జరిగే స్వాతంత్ర్యదినం వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఘంటసాల, నవ్యాంధ్ర చైతన్యవేదికల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ దేవరాజ్ తదితరులు

పోలేరమ్మకు పొంగళ్లు

చీరాలఅర్బన్ : చీరాల పట్టణం హరిప్రసాద్‌నగర్‌లో వేంచేసి ఉన్న పోలేరమ్మకుభక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నివేదించారు. అమ్మవారి మొక్కుబడి ప్రభను వీధుల్లో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. యువకులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలి

వేటపాలెం: ఉపాధి హామీ అధికారుల, సిబ్బంది మండలంలో ఎన్టీఆర్ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆదేశించారు. మంగళవారం వేటపాలెం మండల పరిషత్ సమావేశం హాలులో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న 102 మరుగుదొడ్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కింద 24 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల గ్రామాల్లో 2 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. రోడ్ల ప్రక్కన మొక్కలు నాటే కార్యక్రమాలు విస్తృతపర్చాలని ఆదేశించారు. అనంతరం ఊటుకూరి సుబ్బయ్యపాలెంలో మల్‌బార్ వేప సాగు చేసిన తోటను పరిశీలించారు. కార్యక్మంలో ఈసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం

11న విగ్రహాల ప్రతిష్ఠ

వేటపాలెం: వేటపాలెంలో ఈనెల 11న ఆణుమల్లిమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణలో పోతురాజు స్వామి, సింహవాహన శిలా విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. 10న విగ్రహాల ఊరేగింపు జరుగుతుందన్నారు.

ప్రభుత్వ భూమి పరిరక్షణకు తీర్మానం

దొనకొండ : పుల్లాయిపల్లెలో ప్రభుత్వభూమి ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు గ్రామస్థులు ఒక తీర్మానం చేశారు. ఆ భూమిని కేవలం పశువుల మేతకు వినియోగించాలని నిర్ణయించారు.ఈ మేరకు గ్రామ పంచాయతీ మంగళవారం ఒక తీర్మానం చేసింది. సర్వే నంబర్లు 145,146/5లో దాదాపు 100ఎకరాల ప్రభుత్వభూమి ఉంది.పశువుల మేతకోసం వినియోగిస్తున్న దానిని కొందరు ఆక్ర మించుకొని సాగుకు ఉపక్రమించారు. దీంతో పశువుల మేతకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనిపై పశుపోషకులు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు పశువుల మేత భూమి చుట్టూ కొలతలువేసి హద్దులు నిర్ణయించారు. వీఆర్వో రంగయ్య ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ఇంటర్వ్యూ



డాక్టర్ వరప్రసాదరావు, ప్రొగ్రాం కో-ఆర్డినేటర్, దర్శి,

సస్యరక్షణతో అధిక దిగుబడులు

ప్ర : గతంలో సాగుచేసిన పైర్లకు తెగుళ్ల సోకకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

జ : ప్రస్తుతం కురిసిన వర్షాలకు గతంలో సాగుచేసిన కంది, పెసర పైర్లు ఏపుగా పెరిగే అవకాశం ఉన్నందున పురుగులు ఆశిస్తాయి. ముందు జాగ్రత్త చర్యగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎస్పిట్ 1.5 గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. దీని వల్ల అధిక దిగుబడులు సాధించ వచ్చు.

ప్ర : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఏయే రకాలు సాగు చేసుకోవాలి?

జ : ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు కంది, సజ్జ, జొన్నపైర్లు సాగుచేసుకోవాలి. కంది సాగుచేసిన రైతులు విత్తనం మోతాదు పెంచుకొని మొక్కల మధ్య దూరం తగ్గించుకోవాలి.

ప్ర : అంతర పంటగా ఏయే పైర్లు సాగు చేసుకోవాలి?

జ : అంతరపంటగా సూర్యనంది రకం, కొర్ర పంట సాగుచేసుకోవాలి.ఈ రకం కొర్రపైరు 70-75రోజుల్లో పంట చేతికి అందుతుంది. ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. కంది పంట 7 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ఖరీఫ్ సీజన్ నెలఖారుతో ముగుస్తుంది. ఆలస్యంగా వర్షాలు కురవడంతో ప్రస్తుతం పైర్లు సాగుచేసే రైతులు సజ్జ, జొన్న, హైబ్రిడ్ రకాలను ఎంచుకోవాలి.

- దర్శి

విధుల్లో చేరిన 33 మంది టీచర్లు

దొనకొండ : ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కౌన్సెలింగ్ ద్వారా ఇతర మండలాల నుంచి బదిలీపై వచ్చిన 33మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్టు ఎంఈవో ఎన్.సాంబశివరావు తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసిన 35మంది ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. 18 మందిని మండలంలో సర్దుబాటు చేసుకున్నట్టు ఆయన తెలిపారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	నక్షత్రం
శివశంకర్	:	గౌతమ్‌నంద
భాస్కర్	:	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్

అదునులో వర్షం...అన్నదాత హర్షం

దర్శి/ముండ్లమూరు : దర్శి, ముండ్లమూరు మండలాల్లో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. సాయంత్రం 3.30 గంటలకు ఆరంభమైన వర్షం 5 గంటల వరకూ కురిసింది. గత రెండునెలలుగా వర్షం లేకపోవడంతో చాలాపైర్లు ఎండిపోయాయి. మంగళవారం నాటి వర్షంతో వాటికి జీవంపోసినట్టు అయ్యింది. భూములు పదునెక్కిండంతో విత్తనం వేసుకునేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికీ 50శాతం భూములు వర్షం లేక విత్తనం వేయలేదు. అదును దాటిపోతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్న తరుణంలో భారీవర్షం కురవడంతో వారు సంబరపడుతున్నారు. గత 2 నెలలుగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. బోర్లు కూడా పనిచేయడం లేదు. వాగులు, చెరువులు ఎండిపోయాయి. తాగునీటి ఎద్దడి నెలకొన్న సమయంలో భారీవర్షం కురవడంతో వాగులకు, చెరువులకు నీరు చేరి ంది. దర్శి పట్టణంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహించింది. ఈదురుగాలులకు కొన్నిచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. ఏదిఏమైనా ఈ వర్షం అన్నిరకాలుగా రైతులకు ఉపయోగపడింది.



పొలంలో చేరని వర్షం నీరు

వాగుల్లో చేరుతున్న వరద నీరు

ముండ్లమూరు మండలంలో మంగళవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. పలు గ్రామాల్లో గంటల తరబడి వర్షం కురవడంతో వీధులన్నీ జలమయమయ్యాయి. వ్యవసాయ భూముల్లో వరద నీరు పారింది. భారీవర్షం కురవడంతో రైతులు సంబరపడుతున్నారు. ఇంతవరకూ వర్షం లేకపోవడంతో కంది, పెసర, సజ్జ పైర్లు ఎండుముఖం పట్టాయి. ఈ పరిస్థితులలో భారీవర్షం కురవడంతో మెట్టపైర్లకు జీవనం పోసినట్టు అయ్యింది. వేముల, మారెళ్ళ, కమ్మవారిపాలెం, జమ్మలమడక, మక్కెనవారిపాలెం, పసుపుగల్లు, ముండ్లమూరు, పెద ఉల్లగల్లు, కెల్లంపల్లి, శంకరాపురం, పోలవరం, సింగనపాలెం, ఉమామహేశ్వర అగ్రహారం, భీమవరం, పూరిమెట్లలో భారీవర్షం కురిసింది. చిలకలేరు, తోడేళ్ళవాగు, నక్కలవాగులో వరద నీరు చేరింది.

టీచర్ పద్మావతికి సత్కారం

దర్శి : రాజంపల్లి పంచాయతీ అన్నవరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఆర్. పద్మావతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జె.బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పించి అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు, డి.నాగేశ్వరి, ఏడీఎన్ ప్రసన్న పాల్గొన్నారు.



టీచర్ పద్మావతిని సన్మానిస్తున్న దృశ్యం

చిన్నారులందరికీ ఎంఆర్ టీకాలు

దర్శి : బాలలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయాలని చందలూరు పీహెచ్‌సీ డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాల వ్యాక్సిన్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 2,270 మందికి ఎంఆర్ టీకాలు వేసినట్టు చెప్పారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకకుండా 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాలబాలికలందరికీ వ్యాక్సిన్ అందించాలని సూచించారు. తొలుత పాఠశాలలోనూ, తరువాత అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో వ్యాక్సిన్ వేస్తామన్నారు.



ఎంఆర్ టీకాలు వేస్తున్న వైద్యులు

చిరుధాన్యాల సాగు ఉత్తమం

కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ వరప్రసాదరావు

దర్శి : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు సూచించారు. దర్శిలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దర్శి, చీమకుర్తి, అద్దంకి, ఒంగోలు, దొనకొండ ప్రాంతాల్లో భారీవర్షం కురవడంతో భూములు పదునెక్కాయన్నారు. రైతులు సజ్జ, రాగి, కొర్ర, కంది, వరిగ తదితర వాటిని సాగుచేసుకోవాలని సలహా ఇచ్చారు. సజ్జలో మేలు రకాలైన పీహెచ్‌బీ - 3, ఏబీహెచ్ - 1 రకాలు 80-85 రోజుల్లో పంటచేతికి అందుతుందన్నారు. ఎకరాకు 10-12 క్వింటాళ్ల దిగుబడి వస్తోందన్నారు. ఈ రకాలు ఎర్రి తెగుళ్ళను, బెట్టను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తాయని చెప్పారు.రాగి సాగు కోసం రైతులు వకుల, సప్తగిరి, చరిపావతి రకాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ రకాలు అగ్గి తెగుళ్లను తట్టుకోవడమే కాకుండా ఎకరాకు 10-14 క్వింటాళ్ళు దిగుబడి వస్తోంది చెపారు. కొర్రపంట సాగుచేసే రైతులు శ్రీలక్ష్మి, సూర్యనంది, ఎస్:ఎ 3085, రకాలను సాగుచేసుకోవాలని సూచించారు. కందిపైరు సాగు చేసుకొనే రైతులు ఎల్ఆర్‌జీ 41, 52, పీఆర్‌జీ 176 రకాలను ఎంచుకోవడం ఉత్తమమన్నారు. కంది సాగులో దూరం తగ్గించాలని కోరారు.వరిగ సాగులో కర్నూలు లోకల్ రకాన్ని సాగుచేసుకోవాలని సలహా ఇచ్చారు. సజ్జ పైరులో అంతరపంటగా కంది 2:1 నిష్పత్తిలో, రాగిలో అంతరపంటగాకందిని 8:2 నిష్పత్తిలో, కొర్రలో అంతరపంటగా కందిని 5:1 నిష్పత్తిలో సాగుచేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.



రైతులకు సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో శైలజారాణి

సేంద్రియ ఎరువులే మేలు

ముండ్లమూరు : రైతులు రసాయనిక ఎరువులకు స్వస్తి చెప్పి సేంద్రియ ఎరువులు ఉపయోగించి వ్యవసాయ సాగుచేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించివచ్చునని ఏవో జెడ్. శ్రీధర్ సలహా ఇచ్చారు. తూర్పు కంభంపాడు, బొట్లపల్లిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగుచేసే ముందు తమ పొలాన్ని భూసార పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. సేంద్రియ వ్యవసాయంతోపాటు ప్రకృతి వ్యవసాయం చేయడాన్ని అలవర్చుకోవాలన్నారు. విచ్చలవిడిగా పురుగుమందులు వాడవద్దన్నారు. కౌలురైతులు కార్డులు తీసుకొని బ్యాంకులో రుణం పొందాలని సూచించారు. రైతులు సాగు వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. విస్తరణాధికారి కిషోర్, ఎన్‌సీఈవో శ్రీదేవి పాల్గొన్నారు.

కలుపు మొక్కలు తొలగించాలి

దొనకొండ : సాగభూమిలో కలుపు మొక్కలు తక్షణం తొలగించుకొవాలని ఏవో ఎ.శైలజారాణి సూచించారు. వద్దిపాడు,కలివెలపల్లెలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పొలాల్లో నీటికుంటలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కలుపు నివారణ, కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. పురుగుల మందులు, విత్తనాలు కొనుగోలు చేసుకునే రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు.

చంద్రన్న బీమా సొమ్ము పంపిణీ

కురిచేడు : చంద్రన్న బీమా సాయాన్ని ఏపీఎం గోపాలకృష్ణ మంగళవారం అందజేశారు. కురిచేడు మంచినీళ్ల బావివద్ద నివసిస్తున్న షేక్ కానూన్‌బి(51) ఆదివారం అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఆమె భర్త మహబూబ్ భాషకు మంగళవారం చంద్రన్న బీమా కింద రు.5వేలు అందించారు. బీమా సొమ్ములో మిగిలిన రూ..25 వేలు త్వరలో చెల్లిస్తామని, వెలుగు ఏపీయం గోపాల క్రిష్ణ తెలిపారు. చంద్రన్న బీమా పేదలకు వరమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కురిచేడు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గంధం గురునాథం, వెంకట్రామయ్య, ఎజ్రా, హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

లక్కవరం సందర్శన



లక్కవరంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

తాళ్లూరు : తీవ్ర జ్వరాలతో మంచం పట్టిన లక్కవరం గ్రామ జ్వరపీడితులను మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణ మూర్తినాయక్ మంగళవారం సందర్శించారు. గ్రామంలో జ్వరాలు తీవ్రంగా వుండటంతో వైద్యశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులకు చికిత్సలు చేస్తున్నారు. వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు సేవలు ఎలా అందుతుందన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు పరిస్థితి ఏమిటన్న దానిపై ఆరా తీశారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలతోపాటు గ్రామంలో నీటి శ్యాంపిళ్లను సేకరించాలని సూచించారు. జ్వరాలు తగ్గుముఖం పట్టేవరకు గ్రామంలో వైద్య శిబిరాన్ని కొనసాగించాలని కోరారు. గ్రామంలో పారిశుధ్య లోపం వున్నట్టు గుర్తించారు. గ్రామకార్యదర్శి చాంద్‌భీని పిలిపించి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఇంచార్జి వైద్యులు బ్రహ్మాజీ, పిహెచ్ఎన్ కృపమ్మ, ఏఎన్ఎం చంద్రమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

శంకరాపురం (ముండ్లమూరు) : శంకరాపురంలో మంగళవారం పారిశుధ్య పనులను పంచాయతీ విస్తరణాధికారి బి. చూడామణి పరిశీలించారు. గ్రామంలో ప్రతి వీధిని పరిశీలించారు. పారిశుధ్యం లోపించకుండా చూడాలని ఆమె పంచాయతీ కార్యదర్శిని శ్రీనివాసురావును ఆదేశించారు. పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా వర్షకాలం సీజన్ గనుక మురికికాలువల్లో నీరు నిలబడకూడా చూడాలన్నారు. చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో నుయ్యి దిబ్బలను తొలగించాలని కోరారు. సర్పంచ్ కూరపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

ఫ్యాక్షన్ వీడి... ప్రగతి వైపు..



మెరుగుపడిన తాళ్లూరు- శివరాంపురం రహదారి

తాళ్లూరు : ఫ్యాక్షనిజం వీడిన ఆ గ్రామాలు నేడు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. మండలంలోని రెండుగ్రామాలు మినహా అన్ని గ్రామాల్లో రాజకీయ హత్యలు జరిగాయి. 1995కు ముందు తురకపాలెంలో 6, తాళ్లూరులో 4, మాధవరంలో 3, తోటవెంగన్నపాలెంలో 2 ఆధిపత్య పోరు వల్ల రాజకీయహత్యలు, ప్రతీకార హత్యలు జరిగాయి. నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, శివరాంపురం గ్రామాలందు పరస్పర దాడులు చేసుకున్నారు. మారిన రాజకీయపరిస్థితులు వల్ల ప్రజలు కూడా ఫ్యాక్షన్ నేతలను వీడి కాయాకష్టంచేసుకుంటూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ వృద్ధి చెందుతున్నారు. గతంతో కాంగ్రెస్ తరుపున ఐ గుర్వారెడ్డి, టీడీపీ తరుపున ఐ వెంకటరెడ్డిలు నాయకత్వం వహిస్తూ గ్రామాల్లో తమ పట్టు సాధించేందుకు ఆధిపత్య పోరు సాగించేవారు. అనంతరం టీడీపీని వీడిన ఎంవీ సుబ్బారెడ్డి కాంగ్రెస్ పక్షం వహించి ఎంపీపీ పదవి అధిష్టించే వరకు గ్రామాల్లో కొద్దోగొప్పో రాజకీయ వైరాలు వుండేవి. 2002 నుంచి గ్రామాల్లో హత్యారాజకీయాలు పూర్తిగా తగ్గాయి.. ఫ్యాక్షన్ నేతలు మాటలను కార్యకర్తలు వినకుండా దూరంగా వుంటూ వచ్చారు. ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొదుతున్న ప్రజలకు వివాదాలకు, ఘర్షణలకు దూరంగా వుంటూ తమ పిల్లలను మంచి చదువు చదివించి బంగారు భవిష్యత్‌కు బాటలువేసే దిశగా ముందుకు సాగడంతో ఫ్యాక్షన్ తగ్గి గ్రామాల్లో శాంతి వాతావరణం నెలకొంది. 2014లో దర్శి నియోజకవర్గానికి ఎన్నికైన శిద్దా రాఘవరావు కూడా ఫ్యాక్షన్ ప్రోత్యహించకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంటంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గతంలో రాజకీయ హత్యలతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగే కార్యకర్తలు నేడు పొలంపనులు, పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తుండటంతో పోలీసులు ప్రశాతంగా వుంటున్నారు.గతంలో గ్రామాల్లో వున్న శిథిలదేవాలయాలను గ్రామస్థులంతా పార్టీలకు, వర్గాలకు అతీతంగా ఐకమత్యంగా వుండి విరాలాలు సేకరించి అభివృద్ధిపరిచారు. వెల్లంపల్లి -తాళ్లూరు, తాళ్లూరు-ముండ్లమూరు, చీమకుర్తి-దర్శి రహదారులు డబుల్ రోడ్లుగా, ఎంపీడీవో, తహసీల్దార్, ఐసీడీఎస్, స్త్రీశక్తి భవనం, కస్తూర్బాగాంధీ విద్యాలయం, గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు, వ్యవసాయ రంగం వృద్ధి చెందేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు, మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకులు, మంచినీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు జరిగాయి. దశాబ్దాలుగా మండల గ్రామాల్లో ఫ్యాక్షన్ తగ్గి ప్రజలు శాంతివాతావరణంలో జీవిస్తూ ముందుకు సాగుతున్నారు.




మాధవరం గ్రామస్థులు నిర్మించిన శివాలయం

పర్యవేక్షణ కరువై..

- అధ్వానంగా కంభం రైల్వేస్టేషన్
- కనీస వసతులు శూన్యం
- నాసిరకంగా అభివృద్ధి పనులు
- వెయిటింగ్ రూమ్‌కు తాళాలు
- పనిచేయని మంచినీటి కొళాయిలు



అలంకార ప్రాయంగా ఉన్న తాగునీటి కొళాయిలు



ఏడాదికే గుంతులు పడిన ఫ్లాట్‌ఫారం



వెయింట్ రూమ్‌కి తాళాలు వేసిన దృశ్యం

కంభం : కంభం రైల్వేస్టేషన్‌లో నిర్లక్ష్యం అలముకుంది. అధికారులు పర్యవేక్షణ లోపంతో అభివృద్ధి పనులు సక్రమంగా జరగకపోగా, కనీస వసతులు సైతం కానరావడం లేదు. స్టేషన్ పరిస్థితి ఆదాయం బారెడు.. సౌకర్యాలు బెత్తెడు అన్న చందాన మారింది. ఇక్కడ నుంచి రోజుకు సుమారు రూ. లక్ష, ఏడాదికి రూ. 3.80 కోట్లు ఆదాయం వస్తున్నా ఆ స్థాయిలో వసతులు కల్పించడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడేళ్లుగా రెండవ ఫ్లాట్‌ఫారం పనులు నత్తనడకన సాగుతున్నాయి. నాసిరకంగా చేపడుతున్నా.. పర్యవేక్షించేవారు కరువైయ్యారు. కొళాయిలు అలంకారప్రాయంగా మారాయి. అట్టహాసంగా ప్రారంభించిన నీటిశుద్ధి యంత్రాలు, కూలింగ్ మిషన్లు మూతపడ్డాయి. ఇక్కడికి కనిగిరి, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల నుంచి నిత్యం 2 వేల మందికి పైగా ప్రయాణికులు వస్తుంటారు. వారికి సరైన రక్షణ, సౌకర్యాలు లేవు. రైళ్ల కోసం వేచి ఉండే మహిళా, పురుష ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన వెయిటింగ్ రూమ్‌లకు (ప్రయాణికులు వేచి ఉండే గదులకు) ఎప్పుడూ తాళాలు వేసే ఉంటాయి. దీంతో దూర ప్రాంతాల నుంచి రాత్రి వేళ రైల్వేస్టేషన్‌కు వచ్చే మహిళా ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఫ్లాట్‌ఫారంపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. పైపెచ్చు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గాఢాంధకారంలోనే ఉండాల్సిన దుస్థితి.

మార్కాపురం, గిద్దలూరు రైల్వేస్టేషన్‌లలో ఉన్నట్టే ఆర్‌పీఎఫ్ సిబ్బందిని ఇక్కడ కూడా ఏర్పాటుచేసి, తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నాణ్యతకు తిలోదకాలు

స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతకు తిలోదకాలు ఇచ్చాడు. ఫ్లాట్‌ఫారం, స్టేషన్‌కు వెళ్లే రోడ్డు అధ్వానంగా తరయారయ్యాయి. పనులు చేసే సమయంలో అధికారులు పత్తా లేకపోవడమే ఇందుకు కారణం.

తాళ్లూరులో మోస్తరు వర్షం

తాళ్లూరు : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. గత కొంతకాలంగా సరైన వర్షాలు లేక పోవడంతోపాటు భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రజలు నీటి సమస్య ఎదుర్కొటుంటున్న తరుణంలో కొంత మేర వర్షం కురిసింది. గత కొంతకాలంగా ఊరిస్తున్న వర్షం ఓ మోస్తరుగా కురవడంతో సజ్జ, పెసర, కంది, జొన్న పైర్లకు ఊపిరి పోసినట్టు అయ్యిందని రైతాంగం పేర్కొంది

కురిచేడులో ..

కురిచేడు : మండలంలో మంగళవారం మధ్యాహ్నం వర్షం కురిసింది. అర్ధగంట పాటు కురవడంతో రైతులు సంబరపడ్డారు. ఎండిపోతున్న పైర్లకు ఊపిరి పోసినట్టు అయ్యిందన్నారు.

70 మందికి వైద్యపరీక్షలు

శంకరాపురం (ముండ్లమూరు) : శంకరాపురం గ్రామంలో మంగళవారం ఒంగోలు కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్యసేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. శిబిరంలో 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం

లింగసముద్రం : మండలంలోని మొగిలిచర్ల పంచాయతీ నారసింహాపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వేలాడుతున్న తీగలు గాలికి ఒకదానికొకటి తగలడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి గ్రామానికి చెందిన వెన్నపూస యానాదిరెడ్డి, ఆయన తమ్ముడు నరసింహంలకు చెందిన విద్యుత్ వైర్లు, మీటరు, టీవీ కాలిపోయాయి. దీంతో సుమారు రూ. 20 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు యానాదిరెడ్డి చెప్పాడు.

పేదల సంక్షేమానికి సీఎం అహర్నిశలు కృషి

- గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే పోతుల రామారావు

లింగసముద్రం : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అంగిరేకులపాడు, వీఆర్‌కోట, పెంట్రాల గ్రామాల్లో పర్యటించారు. తొలుత అంగిరేకులపాడు నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఇద్దరు ఆడపిల్లలు కలిగిన ఇరువురు తల్లిదండ్రులకు రూ. 30 వేల చొప్పున బాండ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పడమర బజారులో సైడు కాలువలు నిర్మించాలని, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో బోర్లు ఏర్పాటు చేయాలని, అర్హులైనవారికి పింఛన్లు మంజూరు చేయాలని టీడీపీ నాయకులు ముప్పరాజు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వీఆర్‌కోటలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్థులు మన్నేరులో ఇసుక అక్రమంగా తరలిస్తుండడంతో బోర్లు అడుగంటిపోతున్నాయని, దీంతో తాగు నీటికి, పంటలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామానికి తాగునీరందించే మంచినీటి పథకం ఎండిపోయిందన్నారు. చుండి-చెర్లోపాలెం మంచినీటి పథకం నుంచి తాగునీరు సక్రమంగా రావడం లేదన్నారు. లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ సమస్యలు పరిష్కారం కావడం వివరించారు. తూనుగుంట గ్రామానికి ఆర్వోప్లాట్ మంజూరు చేయాలని, రేషన్‌కార్డులు ఇప్పించాలని పలువురు పలువురు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. గతంలో మాది వా


అంగిరేకులపాడులో బాలికా సంరక్షణ పథకం బాండ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే


తూనుగుంట ఎస్సీ కాలనీలో గృహాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కమళ్ళవారిపాలెం కాలువ ద్వారా గంగపాలెం సప్లయ్‌చానల్‌లో నుంచి వీఆర్‌కోటకు తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాలకొండరాయునిపాలెంలో ఆత్మహత్య చేసుకున్న గోళ్ళ చిన్నబ్బాయి భార్య సుశీలకు ఎమ్మెల్యే రూ. 2. 50 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును అందజేశారు.

పెంట్రాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన 350 ఎకరాలను సర్వే చేసి, చెట్లను పెంచాలని మాజీ సర్పంచ్ కిలారి కొండయ్య ఎమ్మెల్యే రామారావును కోరారు. ఈ సందర్భంగా పలువురు పింఛన్లు, రేషన్‌కార్డులు, సీసీ రోడ్లు, సైడు కాలువలు ఏర్పాటు చేయించాలని వినతి పత్రాలు ఇచ్చారు. దీంతో ఆయన పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన...

తూనుగుంట ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పూరిగుడిసెలు లేకుండా చేయాలన్నదే చంద్రబాబు ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. మండలానికి ప్రస్తుతం 690 పక్కా గృహాలు మంజూరయ్యాయని, నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహనిర్మాణశాఖ డీఈ పి.జయరావుకు సూచించారు. లబ్దిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు చెల్లించాలన్నారు.

ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కుసుకుర్తి, ఎంపీడీవో వై.మహాలక్ష్మి, తహసీల్దార్ టి .వెంకటేశ్వరరావు, ఆదెన్న, టీడీపీ నాయకులు పోతుల ప్రసాద్, కె.కోటేశ్వ రరావు, టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టాబత్తిన వీరబాబు, మాజీ సర్పంచ్ ముప్పరాజు వెంకటేశ్వర్లు, బోయెళ్ళ కొండపనాయుడు, ముప్ప రాజు లక్ష్మీనరసింహం, మాజీ సర్పంచ్ కిలారి కొండయ్య, కనపర్తి రమేష్, గోరంట్ల మధు, బి.రాఘవ, ఎ.నరసయ్య, కిలారి మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఆర్డీవో మల్లిఖార్జునరావు

గుడ్లూరు : మండలంలో వివిధ పథకాల కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జి.మల్లిఖార్జునరావు ఆదేశించారు. మండలంలోని రాజుపాలెంలో శ్మశానాల అభివృద్ధికి స్థల కేటాయింపులు జరపాలని గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు మంగళవారం ఆయన గ్రామంలో పర్యటించారు. బీసీ కాలనీకి సంబంధించిన శ్మశానం వాగు పరివాహకంలో ఉండటంతో అక్కడ అధికారికంగా స్థలం కేటాయించడం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయంగా ఎక్కడైనా స్థలం ఉంటే చూస్తామని ఆర్డీవో తెలిపారు. అనంతరం గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శ్మశానాల అభివృద్ధి పనులు, పక్కా గృహాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు.

బీజేపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెంకట కృష్ణారెడ్డి

కందుకూరు : బీజేపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉలవపాడుకి చెందిన పొందూరి వెంకట కృష్ణారెడ్డి నియమితులయ్యారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియను ఇటీవల పూర్తి చేసిన సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చారి జలను నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకులు చేపట్టిన కసరత్తులో భాగంగా కందుకూరు నియోజకవర్గ బాధ్యతలను తనకు అప్పగించారని కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ జాతీయ నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, వెంకయ్య నాయుడు, జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

తర్లుపాడు : మండలంలోని కేతగుడిపి పంచాయతీలో బుడ్డపల్లిలో పేకాట స్థావరాలపై ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ. 3,500 స్వాధీనం చేసుకున్నారు. వీరిని బుధవారం పొదిలి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ అల్లా ఉద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ని జయప్రదం చేయండి

కందుకూరు : ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 10న నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్‌ని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై.సురేష్, బి.కోటిరత్నం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బంద్‌కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి డి. ఖాసింవలీ, సీహెచ్ నోవాకు, పి.కోటేశ్వరరావు, ఎస్.ప్రభుకుమార్, కరుణాకర్, హరిబాబు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

కంభం : మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఈ నెల 9, 10 తేదీల్లో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో టె లీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు ఎంఈవో సీహెచ్ మాధవకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సగం మంది ఉపాధ్యాయులు ఒక రోజు మిగిలిన వారు మరుస టి రోజు హజరుకావాలన్నారు. అలాగే 11న జరిగే టెలీకాన్ఫరెన్స్‌కు ఉ న్నత పాఠశాలల నుంచి తెలు గు, గణితం, బయాలాజికల్ సైన్స్, సోషల్ సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొనాలని వివరిం చారు.

కొలతల ప్రకారమే పనులు చేయాలి

కొమరోలు : టీఏలు, ఎఫ్ఏలు ఇచ్చిన కొలతల ప్రకారమే ఉపాధి పనులను నిర్వహించాలని బేస్తవారపేట ఎన్ఈజీఎస్ ఏపీడీ పద్మావతి తెలిపారు. రాజుపాలెంలో ఎన్ఈజీఎస్ ద్వారా ఉపాధి పనులు సక్రమంగా జరగడం లేదని గుర్తించిన ఆమె మంగళవారం గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. పనులు ఎందుకు జరుగడం లేదని పద్మావతి కూలీలను ప్రశ్నించగా గిట్టుబాటు కూలి అందడం లేదని, అందువల్లే పనులు చేయడం లేదని వారు సమాధానం ఇచ్చారు. రూ. 294 గిట్టుబాటు ధరను కల్పిస్తున్నామని, సంబంధిత టీఎలు, ఎఫ్ఏలు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ఖచ్చితంగా కూలి రేట్లు పెరుగుతాయని ఆమె తెలిపారు. ఆమె వెంట ఏపీవో పుష్పారాణి ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గిద్దలూరు : నిత్యం యోగాసాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆ రోగ్యంగా ఉండవచ్చని ఆర్ట్ ఆఫ్ లి వింగ్ యోగా గురూజీ బీఎస్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కుసుమ హరనాథ మందిరం ఆవరణలో ఆర్ట్ ఆఫ్ లి వింగ్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ జరిగింది.

ఎరువుల దుకాణాల్లో జీఎస్‌టీకి అనుగుణంగా

ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి

- ఏడీఏ రాజకుమారి

కందుకూరు : ఎరువుల దుకాణాల్లో జీఎస్‌టీకి అనుగుణంగా ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని, నిల్వ ఉన్న ఎరువుల బస్తాలపై తగ్గిన ఎరువుల ధరలను నమోదు చేయాలని చీరాల ఏడీఏ రాజకుమారి పేర్కొన్నారు. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలకు ఆమెను ప్రత్యేక అధికారిగా నియమించగా మంగళవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. దుకాణాల్లోని రిజిష్టర్లను, ధరల పట్టికలను, స్టాకులను తనిఖీ చేశారు. జీఎస్‌టీకి ముందు వచ్చిన స్టాకుల్లో ఎమ్మార్పీలు ఎక్కువగా ఉన్నందున జీఎస్‌టీ తర్వాత తగ్గిన ధరల ప్రకారమే రైతులకు విక్రయించాలని స్పష్టం చేశారు. ఇందుకోసం షాపుల్లో రైతులకు కనిపించేలా జీఎస్‌టీకి అనుగుణంగా


ఎరువుల దుకాణంలో నిల్వలను పరిశీలిస్తున్న ఏడీఏ రాజకుమారి

ధరల పట్టికలను మార్పు చేయడంతో పాటు ఎరువుల బస్తాలపై ఉన్న ధరలను కూడా మార్చి ముద్రించాలని ఆదేశించారు. ప్రధాన ధ్రువపత్రాలు లేకుండా ఎరువులు విక్రయించడం నేరమన్నారు. సబ్ డివిజన్‌లోని పొన్నలూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు మండలాల్లోని దుకాణాలను కూడా ఆమె తనిఖీలు చేశారు. ఆమె వెంట ఏవో అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.


విద్యార్థినికి టీకా వేస్తున్న దృశ్యం

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

లింగసముద్రం : ఎంఆర్ వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులు దూరమవుతాయని లింగసముద్రం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె. సునీల్‌గవాస్కర్ తెలిపారు. మంగళవారం తిమ్మారెడ్డిపాలెం ఏపీ మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ కె.రమేష్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో విధిగా వ్యాక్సిన్‌లను వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదిరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

లింగసముద్రం : లింగసముద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయినగా పనిచేస్తూ బదిలీ అయిన డి.నిర్మలను మంగళారం ఉపాధ్యాయులు పాఠశాలలో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం ఎకే సనావుల్లా మాట్లాడుతూ హెచ్ నిర్మల చక్కగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఆమె బదిలీ అయిన చోట కూడా పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆక్షాకించారు. అనంతరం దుశ్వాసులవాతో హెచ్‌ఎంను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుప్రియ, రాధ, రుక్సానా, వై.శేఖర్, జాన్సన్, అంగన్‌వాడీ కార్యకర్త సుజన, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


హెచ్‌ఎం నిర్మలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సినిమాలు

కందుకూరు

రాజ్	- ఇదే దెయ్యం
యువరాజ్	- నిన్నుకోరి
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- దర్శకుడు
రాఘవ స్క్రీన్1	- ఫిదా
రాఘవ స్క్రీన్2	- గౌతమ్‌నంద



అడుగంటిన రాళ్లపాడు - రోళ్లపాడు మంచినీటి పథకం బావి

నీటి వనరులు మృగ్యం

కందుకూరు నియోజకవర్గంలో నీటి సమస్య తీవ్రం

అడుగంటిన భూగర్భజలాలు

నీటి పథకాలు, బోర్లు నిరుపయోగం

కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. వర్షాకాలం వచ్చింది.. ఇక నీటి కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశిస్తున్న తరుణంలో మంచినీటి పథకాలు నీరులేక నిలిచిపోతుండటంతో బిందెడు నీటికి కటకటలాడుతున్నారు.

భూగర్భజలాలు పూర్తిగా మృగ్యమై మంచినీటి పథకాలు మొరాయిస్తున్న పరిస్థితికి.. గోరు చుట్టుపై రోకటిపోటు చందంగా విద్యుత్ సమస్య కూడా తోడైంది. ఇటీవల త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు అధికం కావడంతో మంచినీటి పథకాల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోంది. నియోజకవర్గంలోని సగానికి పైగా గ్రామాలకు నీరందిస్తున్న రాళ్లపాడు-రోళ్లపాడు, చుండి-చెర్లోపాలెం మంచినీటి పథకాలు నిరుపయోగంగా మారడం, వీటి పరిధిలోని అనేక గ్రామాలకు ప్రత్యామ్నాయ నీటి వనరులు కూడా లేకపోవడంతో ఆయా గ్రామాల్లో ప్రజల అవస్థలు వర్ణనాతీతమయ్యాయి. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లోని 38 గ్రామాలకు నీరందించే రాళ్లపాడు-రోళ్లపాడు మంచినీటి పథకం 15 రోజులుగా పూర్తిగా నిలిచిపోయింది. ఈ పథకం బావుల్లో నీరు అడుగంటిపోవడం, బావులను రీచార్జ్ చేయడానికి రాళ్లపాడు రిజర్వాయరులో నీరు లేకపోవడంతో ఈ పథకాన్ని నిలిపివేశారు.

దీంతో ఈ గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. రాళ్లపాడు-రోళ్లపాడు పథకంపై ఆధారపడి ఉన్న మండల కేంద్రాలైన లింగసముద్రం, వలేటివారిపాలెంలతో పాటు ఈ మండలాల్లోని వెంగళాపురం, పెంట్రాల, ఎర్రారెడ్డిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, గంగపాలెం, మాలకొండరాయునిపాలెం, విశ్వనాథపురం, ముక్తేశ్వరం, అమ్మపాలెం, బంగారక్కపాలెం, పోలినేనిపాలెం, ఉప్పలపాడు, రోళ్లపాడు, అంకభూపాలపురం తదితర గ్రామాల్లో నీటి కోసం ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. ఈ గ్రామాల్లో లోకల్ స్కీమ్‌లు కూడా పనిచేయకపోవడంతో బోర్లపైనే ఆధారపడి ప్రజలు తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. చుండి-చెర్లోపాలెం మంచినీటి పథకం కూడా వారానికి పదిరోజులకు ఒకసారి రెండు మూడు గ్రామాలకు మాత్రమే నీరందిస్తున్న పరిస్థితి. ఈ పథకం పరిధిలోని రమారమి 40 గ్రామాల ప్రజలు బిందెడు నీటి కోసం నానా కష్టాలు పడుతున్నారు. దీంతో గృహావసరాలు, పశువులకు నీళ్లు మోసుకోటానికి ఒక మనిషికి సరిపోతున్న పరిస్థితి నెలకొంది. రాళ్లపాడు రిజర్వాయరు నుంచి రూపొందించిన గుడ్లూరు మంచినీటి పథకం నిరుపయోగంగా మారడంతో గుడ్లూరు మండలంలోని నరసాపురం, నాయుడుపాలెం, జానకంపేట, మండల కేంద్రమైన గుడ్లూరులోని యా దవపాలెం, వడ్డెరపాలెం, దారకానిపాడు, అడవిరాజుపాలెం, ఆర్‌సీ అగ్రహారం , పాజర్ల, తెట్టు గ్రామాల్లో తీవ్ర నీటి సమ స్య తలెత్తింది. ఉలవపాడు మండలం, కందుకూరు మం డలంలోని పలు గ్రామాలకు నీరందించే చినిగేవారిపాలెం మంచినీటి పథకం నిర్వహణ కూడా అంతంతమాత్రంగా ఉండటంతో ఉలవపాడు మండలం కరేడు పెద్ద పల్లెపాలెం, కృష్ణాపురం, భీమవరం, రామాయపట్నం, ఉలవపాడులో కొన్ని ప్రాంతాల్లోనూ చుక్క నీరు గగనమైంది.

రాళ్లపాడు-రోళ్లపాడు, చుండి-చెర్లోపాలెం, చినిగేవారిపాలెం మంచినీటి పథకాలకు నీటి లభ్యతను పెంచే చర్యలు చేపట్టడం ద్వారా సమస్య పరిష్కారానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకునే చందంగా సమస్య జటిలమయ్యాక నివారణ చర్యలు ప్రారంభిస్తున్నారని, దీంతో తమకు తిప్పలు తప్పటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలరవాణా పేరుతో లక్షలాది రూపాయలు వృథా అవడం తప్ప ప్రయోజనం పెద్దగా ఉండటం లేదని, కొన్ని చోట్ల ట్యాంకర్ల ద్వారా తోలుతున్న నీరు తాగటానికి సంగతెలా ఉన్నా.. కనీసం వాడుకకు కూడా పనికిరాని దుస్థితి ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. రాళ్లపాడు - రోళ్లపాడు పథకం బావుల్లో నీటిలభ్యత పెరిగేలా రిజర్వాయరులోని నీటిని పంపింగ్ చేయడంతో పాటూ మన్నేరులో డీప్‌బోర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఈ పథకాన్ని పునరుద్ధరించాలని, చుండి-చెర్లోపాలెం, చినిగే వారిపాలెం మంచినీటి పథకాల నిర్వహణను మెరుగుపరచాలని కోరుకుంటున్నారు.

పంచాయతీ కార్యాలయంలో

సిమెంట్ నిల్వలు

- భవనం ప్రారంభకాక ముందే నిర్లక్ష్యం
- చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వినతి



తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో ప్రారంభం కాని నూతన పంచాయతీ కార్యాలయం



భనంలో ఉన్న సిమెంట్ బస్తాలు

లింగసముద్రం : గ్రామ పంచాయతీ భవనం నిర్మించి ప్రారంభోత్సవం కాకముందే.. సిమెంటు నిల్వల గూడెంగా మారింది. మండలంలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయ దుస్థితి ఇది. భవనంలో అదే గ్రామానికి చెందిన గుత్తేదారు ఒకరు సిమెంటు బస్తాలను నిల్వ ఉంచారు. దీంతో సర్పంచ్ ఎన్ వెంకటేశ్వరరెడ్డి పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల క్రితం ఉపాధిహమీ నిధులు రూ. 13 లక్షలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే దీన్ని అధికారికంగా ఇంకా ప్రారంభించలేదు. సుమారు నెలరోజుల నుంచి గ్రామానికి చెందిన గుత్తేదారు ఒకరు సిమెంటు బస్తాలను నిల్వ ఉంచుతున్నాడని సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి చెప్పారు. ఇటీవల ఈ విషయాన్ని మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే భవనంలో నుంచి సిమెంటు బస్తాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి కోరుతున్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

చినగానిపల్లి (రాచర్ల) : విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని టీడీపీ మండల అధ్యక్షుడు పగడాల శ్రీరంగం అన్నారు. చినగానిపల్లె ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రామకృష్ణమోహన్, రాజేశ్వరిలను మంగళవారం పాఠశాలలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

ఎట్టకేలకు మోక్షం..

- జంగంరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి మౌలిక సౌకర్యాలు
- చర్యలు ప్రారంభించిన అధికారులు
- పూర్తికానున్న గృహ నిర్మాణాలు.. నీటి వసతిపైనా దృష్టి



కాలనీలో పునాదుల దశలోనే నిలిచిపోయిన పక్కా గృహాలు

లింగసముద్రం : ఏళ్ల తరబడి ఎలాంటి మౌలిక వసతి సౌకర్యాలు లేని లింగసముద్రం పంచాయతీ జంగంరెడ్డిపాలెం ఎస్టీ కాలనీ అభివృద్ధికి ఎట్టకేలకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల కాలనీలో పక్కాగృహాలు, మంచినీటి సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పోతుల రామారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆదేశాలతో కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

కాలనీలో గతంలో సుమారు 20 మందికి పైగా ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరయ్యాయి. అయితే అప్పట్లో లబ్ధిదారులకు గృహాలు నిర్మించేందుకు ఏర్పాటు చేసిన పునాదులకు అధికారులు కొంత బిల్లులు మంజూరు చేశారు. ఆ తరువాత వాటి నిర్మాణం పూర్తికాకపోవడంతో పునాదుల దశలోనే నిలిచిపోయాయి. దీంతో లబ్ధిదారులు పునాదుల పైన, పక్కన పూరిపాకలు వేసుకొని నివశిస్తున్నారు. ఎండకు, వానకు, గాలికి పూరిగుడిసెల్లోనే ఇక్కట్లు పడ్డారు. ప్రస్తుతం కాలనీలోని 16 మంది లబ్ధిదారులకు పక్కాగృహాలను నిర్మించేందుకు గృహ నిర్మాణశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో పునాదులు నిర్మించుకున్న వారికి రూ. 20 వేలు నుంచి రూ. 23 వేల వరకు వ్యయం కాగా మిగిలిన రూ. 70 వేలతో పాటు ప్రస్తుతం ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించిన పక్కా గృహాలకు ఇచ్చే రూ. 25 వేలతో కలిపి నిర్మాణాలను పూర్తి చేయనున్నట్లు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ రమేష్‌బాబు తెలిపారు. అలాగే లింగసముద్రం పంచాయతీలోని బలిజపాలెం ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ఎస్టీకాలనీ వరకు రాళ్లపాడు-రోళ్లపాడు మంచినీటి పథకాన్ని అందించేందుకు కిలోమీటరు మేర పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే కాలనీలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసి, తాగునీటిని అందిస్తామని కందుకూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.వేణుగోపాల్‌రావు తెలిపారు.



పునాదులపై నిర్మించిన పూరిళ్లు



పనిచేయని బోరు

కంప్యూటర్ విద్యను నేర్పేదెవరు?

- బడ్జెట్ లేక నిలిచిన బోధకుల నియామకం

వలేటివారిపాలెం : ఆధునిక విద్యను అందుకోవడంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వెనుకబడుతున్నారు. కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ విద్యను కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించి హైస్కూలు విద్యార్థులకు అందించేందుకు కంప్యూటర్లు అందించింది. మండలంలోని వలేటివారిపాలెం, శాఖవరం, పోకూరు, నలదలపూరు హైస్కూళ్లకు అధికారులు కంప్యూటర్‌లను సరఫరా చేశారు. కానీ బోధకులను మాత్రం నియమించలేకపోయారు. దీంతో కంప్యూటర్‌లు మూలనపడి నిరుపయోగంగా మారాయి. మండలంలోని నాలుగు హైస్కూళ్లలో సుమారు 1500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో కొంతకాలం కంప్యూటర్ అనుభవం కలిగిన టీచర్లు కంప్యూటర్ విద్యను తరగతుల వారీగా బోధించారు.

6 ఏళ్ల క్రితం హైస్కూళ్లలో కంప్యూటర్ విద్యకు శ్రీకారం చుట్టిన విద్యాశాఖ నాలుగేళ్ల తరువాత కంప్యూటర్ బోధకులకు జీతాలు చెల్లించేందుకు బడ్జెట్ లేదని చేతులెత్తేసింది. దీంతో కంప్యూటర్ విద్యను బోధించేవారు లేక, గ్రామీణ విద్యార్థులు సాంకేతిక జ్ఞానానికి దూరవమవుతున్నారు. గ్రామీణ పాఠశాలలు విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల పిల్లలతో పోటీపడాలంటే ఆంగ్లం, కంప్యూటర్ విద్య తప్పనిసరి.

ప్రాథమిక పాఠశాలల నుంచే అవసరం..

పేద విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలంటే కంప్యూటర్ విద్య ఎంతో అవసరం. కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పడాలంటే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచి ఆంగ్లం, కంప్యూటర్ విద్యలో పట్టు సాధించేలా శిక్షణ ఇప్పించాలి. అయితే ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో ఉన్న హైస్కూళ్లలోనే కంప్యూటర్‌లు ఏర్పాటు చేశారు. గ్రా మాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు కేటాయించలేదు. కార్పొరేట్ పాఠశాలలో ఒకటో తరగతి నుంచే కంప్యూటర్ విద్యను అందిస్తుండగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంతవరకు కంప్యూటర్‌లనే కేటాయించలేకపోయారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచే ఆంగ్లం, కంప్యూటర్ విద్యను అందించాలని, హైస్కూళ్లలో మూలనపడ్డ కంప్యూటర్ గదులను తెరిచి, శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



వలేటివారిపాలెం హైస్కూల్‌లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

నేటి నుంచి ధ్వజస్తంభ, బొడ్డురాయి ప్రతిష్ఠ

చౌటపాలెం (కొండపి): మండలంలోని పెట్లూరు పంచాయతీలోని చౌటపాలెం గ్రామంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు బొడ్డురాయి, రామాలయం ఎదుట ధ్వజ స్తంభం ప్రతిష్ఠ, 18 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రారంభ కార్యక్రమాలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. 11వ తేదీన అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

కంది, వేరుశనగ పంటల పరిశీలన

పెదకండ్లగుంట (కొండపి): పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కొండపి మండల వ్యవసాయశాఖాధికారి వి.రాము మంగళవారం పెదకండ్లగుంట, జాళ్లపాలెం గ్రామాల్లో కంది, వేరుశనగ పంటలను పరిశీలించారు. పెదకండ్ల గుంటలో కందిలో అంతర పంటగా బొబ్బర్లను వేసిన రైతు దాచర్ల వెంకట సుబ్బయ్యను ఏవో అభినందించారు. కంది ప్రస్తుతం శాఖీయ పెరుగుదల దశలో ఉన్నదనీ, అక్కడక్కడా చిత్త పురుగులు కనిపిస్తున్నాయని, రైతులు వీటి నివారణకు క్లోరోఫైరిఫాస్ 2.5 ఎం.ఎల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో బి. పవిత్ర రైతులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

సింగరాయకొండ రూరల్: మండలంలోని కనుమళ్ళ సమీపంలో జాతీయ రహదారి చెక్‌పోస్టు దగ్గర మంగళవారం లారీ నుంచి గ్రానైట్ రాయి జారిపడింది. ఎస్ఐ హజరత్తయ్య తెలిపిన వివరాల మేరకు మిరియాలగూడా నుంచి చెన్నై పోర్టుకు వెళుతుండగా చెక్‌పోస్టు దగ్గర మలుపులు ఉండడంతో లారీ డ్రైవర్ అదుపు చేయలేక బ్రేక్ తొక్కడంతో సుమారు 35 టన్నులు ఉన్న గ్రానైట్ రాయి జారి జాతీయ రహదారిపై పడిన సంఘటన జరిగింది. ఆ సమయంలో వాహనాలు రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పల్లెలకు మహర్దశ


గుండ్లసముద్రంలో పూర్తి అయిన సిమెంట్ రోడ్డు

- చురుగ్గా జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులు
- మూడేళ్లలో 10 కిలోమీటర్ల అంతర్గత రహదారులు

మర్రిపూడి : దేశానికి పట్టుకొమ్మలు పల్లెసీమలు. పల్లెసీమల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం. గత మూడేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే నిధులతో పెద్ద ఎత్తున గ్రామాలలో సిమెంట్ రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు మూడున్నర కోట్ల రూపాయిలతో 10 కిలోమీటర్ల మేర అంతర్గత రహదారులను సిమెంట్‌రోడ్లగా అభివృద్ధి చేశారు. 2017-48 ఆర్థిక సంవత్సరంలో 13.2కిలోమీటర్లు అంతర్గత రహదారులను సిమెంట్‌రోడ్లుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తుండడంతో పల్లెసీమలు నూతన శోభను సంతరించుకున్నారు. గతంలో కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారే రహదారులు నేడు సిమెంట్ రహదారులుగా రూపాంతరం చెందాయి. దీంతో ఆయా గ్రామాల్లో ఎన్నో ఏళ్లనాటి ఇబ్బందులు తొలగిపోవడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి వెనుకబడిన మండలమైన మర్రిపూడి మండలంలో సిమెంట్


నరసాపురంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులు

ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి ద్వారా మండలంలోని పలు గ్రామాలకు అంతర్గత సిమెంట్‌రోడ్లు మంజూరు చేయించారు. సిమెంట్ రహ దారుల ఊసే లేని నరసాపురం గ్రామంలో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ సిమెంట్‌రోడ్లను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రూ.2 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

175 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే స్వామి ఇటీవల రూ.10 లక్షలు మంజూరు చేయించారు. దీంతో 10 రోజులుగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయి. వీటికి తోడు గ్రామ పంచాయతీలు తమ నిధులను సిమెంట్‌రోడ్లు ఏర్పాటుకు వెచ్చిస్తున్నారు. ఈ నిధులతో పాటు ఉపాధిహామీ పథకం నిధులను మరో 50 శాతం అదనంగా అనుసంధానం చేయడంతో గ్రామ గ్రామాన అంతర్గత సిమెంట్‌రోడ్ల నిర్మాణాలు ఊపు అందుకున్నాయి. ఇప్పటి వరకు మండలంలో 32 కిలోమీటర్ల పైగా సిమెంట్‌రోడ్లు వేయాల్సి ఉండగా 17 కిలోమీటర్ల సిమెంట్‌రోడ్ల పనులు పూర్తి అయ్యాయి.

మార్చి 31 నాటికి 13 కిలోమీటర్ల సిమెంట్‌రోడ్లును రూ.4.5 కోట్లతో పూర్తి చేయనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ బి.దాసు చెప్పారు. కూలీల కొరత కారణంగా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. గుండ్లసముద్రం గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్డు 20 గ్రామాలకు ఉపయోగకరంగా మారింది. ఎట్టకేలకు మండలంలో అన్నిపంచాయతీలో అంతర్గత రహదారులు అభివృద్ధి జరుగుతుండడంతో పల్లెసీమలు నూతనశోభను సంతరించుకుంటున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

పేదలకు ఆసరా చంద్రన్న బీమా

- 34 మందికి రూ.14 లక్షలా 98వేల బీమా మంజూరు పత్రాల అందజేసిన ఎమ్మెల్యే స్వామి


చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి

కొండపి: పేదలకు చంద్రన్న బీమా పథకం ఆసరాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం కొండపిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన చంద్రన్నబీమా పథకం లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు పేదల కుటుంబాలను ఆదుకోవాలన్న దృఢ సంకల్పంతో చంద్రన్న బీమా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సహజ మరణాలకు కూడా రెండు లక్షల రూపాయల వరకు ఇవ్వాలని చంద్రబాబు కార్యాచరణ కార్యక్రమాన్ని తలపెట్టారంటే రాష్ట్రంలోని పేదలకు చంద్రబాబు చేస్తున్న సేవలు ఏపాటివో పేదలందరూ గుర్తించాలన్నారు. నామమాత్రపు ప్రీమియంతో ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబం రోడ్డున పడకూడదన్న పెద్ద మనసుతో చంద్రబాబు చంద్రన్న బీమా పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. పేదల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కొండపి ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా నడుపుతున్న ఘటన చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

కార్యక్రమంలో కొండపి ఎంపీపీ దేపూరి రత్తమ్మ, జరుగుమల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పోకూరి రవి బాబు, కొండపి మండల జన్మభూమి కమిటీ సభ్యుడు బత్తుల నారాయణస్వామి, వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ ఎం. విజయమ్మ, కొండపి వెలుగు ఏపీఎం షేక్ రజియా సుల్తానా, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

బీమా మంజూరు పత్రాల పంపిణీ

నియోజకవర్గంలోని పొన్నలూరు మినహా మిగతా మండలాల్లోని 34 మంది బాధితులకు 14 లక్షలా 98 వేల రూపాయల బీమా మంజూరు పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రతినెలా 5, 20 వ తేదీల్లో వివిధ మండలాల్లో సహజ, ప్రమాదవశాత్తు మరణించిన వారికి బీమా మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఘనంగా పోలేరమ్మతల్లికి గౌరీ పూజ


అమ్మవారికి కుంకుమపూజ చేస్తున్న భక్తులు

పొన్నలూరు: చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ఉన్న పోలేరమ్మతల్లికి మంగళవారం భక్తులు ఘనంగా గౌరీ పూజ నిర్వహించారు. ఆలయ పూజారి సీహెచ్ రమణయ్య ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం సందర్శించిన భక్తులకు పూజారి తీర్థప్రసాదాలు అందజేశారు.

గేదెల పంపిణీ


గేదెలు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి

పొన్నలూరు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం హర్యానా నుంచి దిగుమతి చేసిన గేదెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి కె.మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు పశుసంవర్ధకశాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 60వేల రూపాయలు ఖరీదు చేసే ముర్రా జాతి గేదెలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 15 వేల రూపాయలు లబ్ధిదారులు చెల్లించగా 45 వేల రూపాయలు ప్రభుత్వం రాయితీ ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ సూడిగేదెలను పాడి రైతులు పెంచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మండవ వీరకుమారి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీనివాసులు, కర్ణా కోటిరెడ్డి, తుమ్మల మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా పర్యవేక్షణ

సింగరాయకొండ రూరల్: మండలంలోని శానంపూడి, ఊళ్ళపాలెం, పెదకనుమళ్ళ గవ దగ్గపాలెంలో మంగళవారం డా. క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు, పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. మండలంలో 16,496 మంది గాను 6,900 లమంది మంగళవారం నాడు వ్యాక్సిన్‌ను వేయడం జరిగింది. మొత్తం వీరి వెంట స య్యద్ మసూద్ అలీ, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదోడికి వరం చంద్రన్న బీమా

సింగరాయకొండ రూరల్: మండలంలోని పాతసింగరాయకొండ పరిధిలో బాలిరెడ్డినగర్ గ్రామంలో మల్లవరపు దాదమ్మ సహజమరణం చెందారు. ఆయన భర్త చిన కోటయ్యకు మట్టి ఖర్చులకు రూ.5వేలు జన్మభూమి కమిటీ సభ్యులు గాలి హరిబాబు చేతుల మీదుగా వారికి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా పేదోడికి చంద్రన్న బీమా ఎంతో వరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట సుబ్బరావు, శ్రీను, వెలుగు సిబ్బంది శ్రీదేవి పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం, ఎస్ఐ

ఆటో డ్రైవర్ల ధర్నా

సింగరాయకొండ రూరల్: కందుకూరుకు వెళ్లే ఫ్లైఓవర్ దగ్గర మంగళవారం ఆటోవాలాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఆర్టీసి మరియు ఆర్టీఓ అధికారులు మా మీద కక్షసాధింపు చర్యలు సాగిస్తున్నారని వారు వాపోతున్నారు. మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్టీసి కందుకూరు డిపో డిఎం ।నివాసశర్మ మరియు ఆర్టిఓ అధికారుల సహకారంతో ఆటోలకు అన్నీ సర్టిఫికేట్లు ఉన్న వాటిపై కేసులు నమోదు చేస్తున్నారని వారు తెలిపారు. ఆటో నడిపితే గానీ కుటుంబం గడవడం కష్టంగా ఉందని 1వ తేదీ కల్లా ఫైనాన్స్ కట్టలేక కష్టాలు పడుతుంటే ఇలాంటి కేసులు బనాయిస్తుంటే మేము ఎలా జీవనోపాధి కొనసాగించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎస్ఐ హజరత్తయ్య సంఘటనా స్థలానికి చేరుకొని ఆటోవాలాలు సర్దిచెప్పి అక్కడ ధర్నాను విరమింపజేశారు. ఇక నుంచి ఇటువంటివి పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కందుకూరు డీఎం శ్రీనివాసశర్మ, పై అధికారులతో ఫోన్లో మాట్లాడి విషయాన్ని వారికి వివరించి ధర్నాను విరమింపజేశారు. ఈయన వెంట ఏఎంవీఐ రాములు, ట్రాఫిక్ స్క్వాడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా పర్యవేక్షణ



విద్యార్థులకు టీకాలు ఇస్తున్న వైద్య సిబ్బంది

సింగరాయకొండ రూరల్: మండలంలోని శానంపూడి, ఊళ్ళపాలెం, పెదకనుమళ్ళ, గవ దగట్లపాలెంలో మంగళవారం డా. క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు, పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. మండలంలో 16,496 మంది గాను 6,900 లమంది మంగళవారం వ్యాక్సిన్‌ను వేయడం జరిగింది. మొత్తం వీరి వెంట సయ్యద్ మసూద్ అలీ, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన కారెం శివాజీ

కొండపి: కొండపిలోని పొదిలి రోడ్డులోని కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన వివాహానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ హాజరయ్యారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు యనమద్ని వెంకటేశ్వర్లు కుమార్తె హరిత వివాహానికి హాజరై శివాజీ వధూ వరులను ఆశీర్వదించారు. కారెం శివాజీ వెంట శింగరాయకొండ సీఐ బీమా నాయక్, కొండపి తహసీల్దార్ శ్రీశిల్ప, కొండపి, జరుగుమల్లి ఎస్సైలు అంబటి చంద్రశేఖర్, సోమశేఖర్ ప్రోటోకాల్ ప్రకారం పాల్గొన్నారు. అనంతరం వివాహానికి కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టీడీపీ జిల్లా నాయకుడు దామచర్ల పూర్ణ చంద్రరావు, కొండపి ఏఎంసీ ఛైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమందనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే స్వామి



శూడి గేదెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు : గ్రామీణ ప్రాంతాలో పశుసంపద అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. డీఆర్‌డీఏ-వెలుగు, పశుసంవర్ధక శాఖలు సంయుక్తంగా డ్వాక్రా గ్రూపుల్లోని ఎస్సీ మహిళలకు శూడి పడ్డల పంపిణీ చేపట్టారు. ఈ పథకం ద్వారా మండలానికి మంజూరైన గేదెలను మంగళవారం పశువుల ఆసుపత్రిలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా 75శాతం సబ్సిడీతో ఎస్సీ డ్వాక్రా మహిళలకు అందిస్తున్న శూడి పడ్డలను సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు.గ్రామాల్లో పాడి, పంటలకు ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సాహాన్ని అందిస్తుందని, పేద మహిళల పేరున శూడి పడ్డల పంపణీతో పాటుగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తున్నట్లు వెల్లడించారు.పడ్డల పంపిణీతోనే ప్రభుత్వం సరిపుచ్చుకోవడం లేదని, వాటి పోషణ బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తుందన్నారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ద్వారా పశుపోషకులకు ఎకరా గడ్డి పెంపకానికి రూ25 వేలు,అలాగే జొన్న గడ్డి పెంపకం అయితే ఎకరాకు రూ15వేలు ప్రభుత్వమే ఉచితంగా కౌలుగా అందిస్తుందని, ఇదంతా పశువుల పెంపుదల, పాడి అభివృద్ధికేనన్నారు. పశు గ్రాస క్షేత్రాల ద్వారా పెంచుకున్న గడ్డిని వారికి కావలసిన మేరకు వినియోగించుకుంటే మిగిలిన గడ్డిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.దీని ద్వారా పశుపోషకుల కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు కలుగుతుందని, వారికి పనితోపాటుగా కుటుంబ పోషణ జరుగుతుందన్నారు.కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఈ పథకం ద్వారా రూ.73.80లక్షల విలువైన 123 యూనిట్లను 123 మంది లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. వీటికిగాను లబ్ధిదారుల వాటాగా రూ.18.45లక్షలు చెల్లించారని, ప్రభుత్వం సబ్సిడీగా రూ.55.35 లక్షలు చెల్లించిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు ఒక ప్రత్యేక అవకాశం లబ్దిదారులకు కల్పిస్తుందని, గేదె ఈనగానే పెంపకానికి ఇబ్బందులున్న వారు అమ్ముకునే అవకాశం ఇచ్చిందన్నారు.సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు మాట్లాడుతూ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని వారి జీవనప్రమాణాలు పెంపొందించుకోవాలని సూచించారు. పశుగ్రాస క్షేత్రాల కోసం ముందుకొస్తున్న రైతులందరికీ అవకాశం కల్పించాలని కోరారు.ఎకరాలోపు రైతులకూ ఇందులో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పటాపంజుల కోటేశ్వ రమ్మ, ఎంపీటీసీలు భారతి, పద్మ, మండల పశువైద్యా ధికారి డాక్టర్ సుధీర్, పశువుల ఆసుపత్రి ఏడీ పా ల్గొన్నారు.

నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన



మాట్లాడుతున్న కరస్పాండెంట్ గీతారాణి

సింగరాయకొండ రూరల్: సోమరాజుపల్లి పరిధిలో పిఎన్‌సిపి డిగ్రీ కళాశాల నందు మంగళవారం ఉదయం ఏపీఎస్ఎస్‌డీసీ వారి ఆధ్వర్యంలో స్కిల్స్ డెవలప్ మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పీఎన్‌సీపీ విద్యా సంస్థల అధినేత్రి డా. ఎ న్. గీతారాణి వ్యవ హరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీఎస్ ఎస్‌డీసీ నందు పీన్‌సీపీ కళాశాల రిజిస్టర్ అవడం చాలా ఆ నందంగా ఉందని దీని ద్వారా విద్యా ర్థులు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌తో పాటు అనేక నైపుణ్యాలను అభి వృద్ధి చేసుకొని పూర్తిగా రాణిం చవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఏపీ ఎస్ఎస్‌డీసీ ప్ర కాశం జిల్లా మేనేజర్ ఎస్‌కె మీ రావలి హా జరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వి ద్యార్థులకు 2 గంటల పాటు స్కిల్ డెవలప్‌మెంట్ అవగాహన కార్య క్రమాన్ని ముఖాముఖి పద్దతిలో నిర్వహించామని ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రభుత్వ పాత్ర అలాగే ఎటువంటి ఫీజు చెల్లించకుండానే అన్ని రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగాలు సం పాదించుకునేందుకు అవసరమైన అన్ని అంశాలలో శిక్షణ అం దిస్తామని అందుకొరకు ప్రతి డిగ్రీ విద్యార్థి దీనిలో రిజిస్టర్ అవ్వాలని కోరారు. విద్యార్థులకు ఏపీఎస్ ఎస్ డీసీకి సంబంధించి అడిగిన ప్రశ్న లకు సమాధానం ఇచ్చి వారిని సం తృప్తి పరిచారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ మెంబర్ సంజీవ్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమ ణయ్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీని వాసులు తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభాలు

● ఏవో సుచేంద్రప్రసాద్

పీసీపల్లి : అంతర పంటలు సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని ఏవో ఎం. సుచేంద్రప్రసాద్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెదయిర్లపాడులో సాగు కోసం సిద్ధంగా ఉంచిన పొలాలను రైతులతో ఆయన పరిశీలించారు. కందిలో అంతర పంటగా సజ్జ సాగు చేసుకోవాలని సూచించారు. వరిపంట సాగుకు ముందు అపరాలు, చిరుధాన్యాలు వేసుకుంటే రైతులకు ఆదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. వరిలో యదసాగు శ్రేయస్కరమన్నారు. వరి గట్లపై కందిసాగు చేయటం ద్వారా అదనపు ఆదాయం లభిస్తోందన్నారు. ఏఈవో షేక్ షబానాబేగం, ఎంపీఈవోలు జాకీర్‌హుస్సేన్, మనోహర్,ఓంకారం, పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు

పీసీపల్లి : ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో డీ. సురేష్‌బాబు హెచ్చరించారు. తన కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఉపాధి హామీ నిబంధనల మేరకు పనులు చేయించాలన్నారు. పనికావాలని కోరిన వారందరికీ ఉపాధి కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎండిన, బతికిన మొక్కలను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరుగకుండా టీఏలు జియోట్యాగ్ చేయాలన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణంలో క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఉద్యాన పంటలు సాగుచేసుకునే రైతులకు అంచనాలు తయారుచేసి త్వరితగతిన మొక్కలు సరఫరా చేయాలన్నారు. పనిచేసిన వారికి వేతనాలు చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు. పొలాల్లో ఫారంపాండ్స్ తీయించుకునేలా రైతులకు అవగాహనకల్పించాలన్నారు. ఐకేపీ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయ పరుచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీవో అబ్దుల్లా, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
కనిగిరి
ప్రకాశం • బుధవారం 9 ఆగస్టు 2017

శతశాతం రాయితీపై సూక్ష్మ పోషకాలు

కనిగిరి : ప్రభుత్వం శతశాతం రాయితీపై అందించే సూక్ష్మపోషకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో అర్చనా దీప రైతులకు సూచించారు. కాశీపురం, కొత్తూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ రైతులు ఈ - క్రాప్ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సజ్జ, కంది పంటలను పరిశీలించారు. సేంద్రియ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని సలహా ఇచ్చారు. కౌలు రైతులు సాగుధ్రువీకరణ పత్రాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

భూమి కోసం మహిళ ఆందోళన

పీసీపల్లి : తన భూమిని ఇతరుల పేరిట రాశారంటూ ఓ మహిళా తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆందోళన చేపట్టింది. కొత్తపల్లికి చెందిన అంకమ్మకు పీసీపల్లిలో వారసత్వం ద్వారా కొంత భూమి సక్రమించింది. రెవెన్యూ సిబ్బంది వేరేవ్యక్తి పేరిట ఆ భూమిని ఆన్‌లైన్ చేశారు. గతంలో దీనిపై ఆర్డీవోకు, పోలీసులకు పిర్యాదు చేసినట్టు చెప్పారు. వివాదం తేలేవరకూ ఆ భూమిలోకి ఎవరూ ప్రవేశించవద్దని ఉన్నతాధికారులు సూచించినప్పటికీ, తన ప్రత్యర్థి వర్గం మంగళవారం భూమిలోకి చొరబడ్డారని ఆమె పిర్యాదు చేశారు. అయితే ఆ భూమి తనది కాదని తహసీల్దార్ పేర్కొనడంతో మహిళ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భూమిని ఇతరులకు ఎలా ఆన్‌లైన్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు మహిళను శాంతింప జేశారు. భూవివాదం తేలేవరకూ ఎవరూ ప్రవేశించకూడదని సూచించడంతో మహిళ నిరసన విరమించింది. దీనిపై తహసీల్దార్ మౌలాసాహెబ్‌ను వివరణ కోరగా, మహిళ పేర్కొంటున్న భూమి 1976లో తాళ్ళూరు దేవదాసు పేరుమీద పట్టా ఇచ్చారన్నారు. 1998లో పట్టాదారు పాసుపుస్తకం కూడా ఇచ్చారన్నారు. ఆర్డీవో ఆదేశాల మేరకు 1బీ, అడంగల్, రిపోర్టును ఆర్డీవోకు పంపించామన్నారు. ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకుంటామన్నారు.


తహసీల్దార్‌ను నిలదీస్తున్న మహిళ

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

హనుమంతునిపాడు : వర్షాల కోసం గ్రామ దేవత పోలేరమ్మకు మంగళవారం హాజీపురం గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక పీర్లచావిడి వద్ద ఏర్పాటు చేసిన పోలేరమ్మ ఆలయానికి చేరుకున్న గ్రామస్థులు వరుణ పూజ చేశారు.

పొలం పిలుస్తోంది

పామూరు : వేరుశనగ పైరును ఆశించే లద్దెపురుగు నివారణకు చర్యలు పాటించాలని ఏఈవో లెక్కల మాల్యాద్రి రెడ్డి సూచించారు.కాటంవారిపల్లి, వెంకటాపురంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశనగ, జొన్న పైర్ల పంటలను పరిశీలించారు. లద్దెపురుగు నివారణకు ట్రైజోయోపాస్, సువాన్ మందును నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

ఇంటర్వ్యూ


కె. గురువర కుమార్, ఏపీవో, హనుమంతునిపాడు

173 కుటుంబాలకు వంద రోజుల పని

ప్రశ్న : ఎన్ని కుటుంబాలకు 100 రోజులు పని కల్పించారు?

సమాధానం : 173 కుటుంబాలకు కల్పించాం.

ప్ర : ఎన్ఆర్ఈజీఎస్ తరపున ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు?

స : పండ్లతోటల పెంపకం, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటటం, శ్మశానాలు మెరుగుపరచడం, స్కూల్ ప్లే ఫీల్డ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్ర : ఒక వ్యక్తికి బదులు వేరే వ్యక్తి పనులకు విమర్శలపై మీ స్పందనేమిటి?

స : వాటిని అంగీకరించం.

ప్ర : ఈ ఏడాది జాబ్‌కార్డులు ఎన్ని ఇచ్చారు?

స : 18 ఏళ్ళు నిండిన 39 మందికి ఇచ్చాం.

ప్ర : ఈ ఏడాది కూలీలకు ఎంత మొత్తం చెల్లించారు?

స : రూ. 2.26 కోట్లు.

- హనుమంతునిపాడు

నేడు ఉపాధి హామీ గ్రామసభ

పామూరు : ఉపాధిహామీ పథకంలో కూలీలుగా పనిచేస్తున్న వారికి జాబ్‌కార్డుతో ఆధార్‌కార్డు లింకు చేయుటకు బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఉపాధి కూలీలు జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ తీసుకొని రావాలని కోరారు.

నేటి నుంచి టెలీకాన్ఫరెన్స్

కంభం : మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఈ నెల 9, 10 తేదీల్లో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు ఎంఈవో సీహెచ్ మాధవకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సగంమంది ఉపాధ్యాయులు ఒక రోజు మిగిలిన వారు మరసటి రోజు హాజరుకావాలన్నారు. అలాగే 11న జరిగే టెలికాన్ఫరెన్స్‌కు ఉన్నత పాఠశాలల నుంచి తెలుగు, గణితం, ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : ఫిదా

సుదర్శన్ : నక్షత్రం

ఎంఆర్ టీకాలతో వ్యాధుల మాయం

కనిగిరి : ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకుంటే ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరవని డాక్టర్ ఏ. నాగరాజ్యలక్ష్మి అన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ తీరును మంగళవారం ఆమె పరిశీలించారు. గోమతి, శ్రీచైతన్య, ప్రభుత్వ హైస్కూల్‌లో సుమారు 1512 మంది పిల్లలకు టీకాలు వేశారు. కార్యక్రమం ప్రిన్సిపాల్ పవని మురళి, హెల్త్‌హెడ్‌కేటర్ ఎంపీ విజయభాస్కర్, సూపర్‌వైజర్ రత్నశోభ, ఆరోగ్య సిబ్బంది చిన్నలక్ష్మి, నిర్మల, సుభాషిణి, రజని కుమారి పాల్గొన్నారు. నేలటూరి గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 55 విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వైద్యసిబ్బంది వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పీ. సత్యగోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్. హృదయరంజన్, ఎంపీహెచ్ఏ షేక్ జిలానిబాషా,ఎం. పద్మజ, షేక్ అమర్‌బాషా, కార్యకర్త సౌభాగ్యమ్మ, ఆషా వర్కర్ సుజాత, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, అంజనేయులు, రామకృష్ణారెడ్డి, రాఘురామయ్య, సుజాత,శ్రీదేవి పాల్గొన్నారు.

పామూరులో...

పామూరు : ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకుంటే ప్రాణాంతక వ్యాధుల నుంచి బయటపడవచ్చునని హెచ్ఎస్ కమిటీ చైర్మన్ టీ. అహ్మద్ ఉస్మాన్ పేర్కొన్నారు. బొట్లగూడూరు,మోపాడు పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ టీకాలు వేశారు. ప్రభుత్వం ఉచితంగా అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్లు పీ రాజశేఖర్, ఏ సునీత, సీహెచ్‌వో మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు

ఉపాధి సిబ్బందికి ఎంపీడీవో సురేష్‌బాబు హెచ్చరిక


మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు

పీసీపల్లి : ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో డీ. సురేష్‌బాబు హెచ్చరించారు. తన కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఉపాధి హామీ నిబంధనల మేరకు పనులు చేయించాలన్నారు. పని కావాలని కోరిన వారందరికీ ఉపాధి కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎండిన, బతికిన మొక్కలను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరుగకుండా టీఏలు జియోట్యాగ్ చేయాలన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణంలో క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఉద్యాన పంటలు సాగుచేసుకునే రైతులకు అంచనాలు తయారుచేసి త్వరితగతిన మొక్కలు సరఫరా చేయాలన్నారు. పనిచేసిన వారికి వేతనాలు చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు. పొలాల్లో పారంపాండ్స్ తీయించుకునేలా రైతులకు అవగాహనకల్పించాలన్నారు. ఐకేపీ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయ పరుచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీవో అబ్దుల్లా, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక లాభాలు

● ఏవో సుచేంద్రప్రసాద్

పీసీపల్లి : అంతర పంటలు సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని ఏవో ఎం. సుచేంద్రప్రసాద్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెదయిర్లపాడులో సాగు కోసం సిద్ధంగా ఉంచిన పొలాలను రైతులతో ఆయన పరిశీలించారు. కందిలో అంతర పంటగా సజ్జ సాగు చేసుకోవాలని సూచించారు. వరిపంట సాగుకు ముందు అపరాలు, చిరుధాన్యాలు వేసుకుంటే రైతులకు ఆదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. వరిలో యదసాగు శ్రేయస్కరమన్నారు. వరి గట్లపై కందిసాగు చేయటం ద్వారా అదనపు ఆదాయం లభిస్తోందన్నారు. ఏఈవో షేక్ షబానాబేగం, ఎంపీఈవోలు జాకీర్‌హుస్సేన్, మనోహర్,ఓంకారం, పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఏవో సుచేంద్రప్రసాద్

బదిలీ టీచర్‌కు సన్మానం

పామూరు : విరాట్‌నగర్ కాలనీలో పనిచేసి వేరే ప్రాంతానికి బదిలీ అయిన ఉపాధ్యాయురాలు నీరజాను మంగళవారం ఘనంగా సన్మానించారు.పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ విరాట్‌నగర్‌లో సుమారు 8 ఏళ్ళపాటు ఉత్తమ సేవలు అందించారని ప్రశంసించారు. ఉపాధ్యాయ వృత్తికి ఆమె వన్నెతెచ్చారనికొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యార్థులకు పోటీలు

మార్కాపురం వన్‌టౌన్ : పట్టణంలోని స్థానిక కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి చిత్రలేఖనం పోటీలు, రాష్ట్ర స్థాయి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పిన్నిక నాగేశ్వరరావు, కాశంగి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం, సంస్థ 20వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ నెల 10న స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో 16 సంవత్సరాలలోపు బాలబాలికలకు పోటీలు జరుగుతాయన్నారు.

ఆంధ్రజ్యోతి
5
కనిగిరి
ప్రకాశం • బుధవారం 9 ఆగస్టు 2017

డాక్టర్ ఆనంద్‌బాబు బాధ్యతలు స్వీకరణ

కనిగిరి టౌన్ : కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు స్పెషల్ సర్జన్ డాక్టర్ ఆనంద్ బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన వైద్యుల కౌన్సెలింగ్‌లో దర్శి ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ ఆనందబాబును కనిగిరికి విచ్చేసినట్టు సూపరింటెండెంట్ పీ. విజయలక్ష్మి తెలిపారు. ఈయన గర్భకోశ వ్యాధులు, హెర్నియా,మూత్రపిండ, హైడ్రోసిల్ వంటి వ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయటంలో నిపుణులని తెలిపారు.ఎమ్మెల్యే కదిరి చొరవతో కొత్త డాక్టర్ నియామకం జరిగిందని చెప్పారు. మత్తుడాక్టర్ అతిత్వరలో రానున్నా రని ఆమె తెలిపారు.

వర్షాకాలంలోనూ దాహం కేకలు



కమ్మవారిపాలెంలో అలంకారప్రాయంగా మంచినీటి పథకం

కనిగిరి నియోజకవర్గంలోని వంద గ్రామాల్లో తాగునీటి ఎద్దడి

అడుగంటిన భూగర్భ జలాలు : తల్లడిల్లుతున్న గ్రామీణులు



పొలంలో కలుషిత నీటి కోసం తరలి వచ్చిన మహిళలు

కనిగిరి : వర్షాకాలంలో దాహం కేకలు తప్పడం లేదు. కనిగిరి నియోజకవర్గంలో 100 గ్రామాల్లో ఈ సమస్య నెలకొంది. ఇప్పటికే వందలాది బోర్లు ఒట్టిపోయాయి. రక్షిత మంచినీటి పథకాలు మొరాయిస్తున్నాయి. చందవరం చెరువులో సాగర్‌నీరు అడుగంటిపోవడంతో 70కి పైగా గ్రామాలకు సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది. 400 అడుగుల లోతున బోర్లు వేసినా నీటిజాడ కనిపించడం లేదు. కనిగిరి పట్టణంలో నీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి. ఆగస్టులోనూ మండు వేసవి తరహాలో ఉష్ణోగ్రత పెరగడంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. పట్టణంలో బిందెడు తాగునీటి కోసం రూ.5లు వెచ్చించి కొనుగోలు చేస్తుండగా వెయ్యి లీటర్ల నీటి ట్యాంకు రూ.250లకు కొనుగోలు చేస్తున్నారు. వాడుక నీటికి ప్రజల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. రామతీర్థం రిజర్వాయర్ నీరు కొండ కింద నీటి సంపులకు వస్తుండగా ప్రజలు అక్కడికి వెళ్లి తెచ్చుకోవాలి. 29 డీప్‌బోర్లు ఉండగా 10డీప్‌బోర్లు నీరులేక ఎండిపోయాయి. మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా రోజు 300 ట్రిప్పులు సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా బీసీ కాలనీ, రాజీవ్‌కాలనీ, మంగలమాన్యం, పాతకూచిపూడిపల్లి, కొత్తపేటల్లోనీటి ఎద్దడి ఉంది. 600 అడుగుల లోతు వేసిన బోర్లల్లో నీరుపడక వాడుకనీటి కోసం అవస్థలు పడుతున్నారు. దేవాంగనగర్‌లో 10 బోర్లు ఉండగా, సగం బోర్లు నీరులేక అడుగంటిపోయాయి. శంఖవరం, చింతలపాలెం, కేశీపురం నీటి సమస్య తీవ్రంగా ఉంది.



పనిచేయని డీప్‌బోరు

నీటి సమస్యతో ఇబ్బందులు

హనుమంతునిపాడు, పీసీపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో నీటి సమస్య నెలకొనింది. పీసీపల్లి మండలంలోని విఠలాపురం గ్రామంలో 100 కుటుంబాల్లో 350 మంది జనాభా ఉండగా రెండుచేతిపంపులు భూగర్భజలాలు అడుగంటంతో గంటల కొద్ది కొట్టిన బిందెడు నీరుకూడా రాకుండా పోయింది. దీంతో ఆ గ్రామ ప్రజలకు, పశువులకు నీటి కష్టాలు తప్పడం లేదు. కనీస అవసరాలు తీర్చేందుకూ కూడా నీరు లభించడం లేదు. ఎంపీ నిధులతో ఏర్పాటు చేసినా డిప్‌బోర్‌కూడా నీటి తగ్గటంతో అర్ధగంట మాత్రమే నీరు వస్తోంది. డిప్‌బోర్ కింద ఏర్పాటు చేసిన కొళాయిలు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. పశువుల దాహర్తిని తీర్చలేక కుటుంబ పోషణకు ఆధారంగా గేదెలకు అమ్ముకోవాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హనుమంతునిపాడు మండలంలో నీటి సరఫరా నిలిచిపోవటంతో ఓవర్‌హెడ్ ట్యాంకులు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. హనుమంతునిపాడు, ఆవులవారిపల్లి, వేములపాడు, కొండారెడ్డిపల్లి, కొటతిప్పల, రషీద్‌పురం,ఎలికావారిపల్లి, వెంగపల్లి, హాజీపురం, సీతారామాపురం, కూటగుండ్ల, హనుమంతాపురం, ముప్పళ్ళపాడు తదితర గ్రామపంచాయితీలోని సాగర్‌ట్యాంకులకు నీరు అందడం లేదు. బోరు నీటిలో ఫ్లోరైడ్ ప్రభావం నెలకొనడంతో చాలామంది పొలాల్లోని బావులను ఆశ్రయిస్తున్నారు. వేరేదారి లేక సాగర్ పైప్‌లైన్లు గాలితొట్టేల్లో అడుగంటిన నీటిని వినియోగిస్తున్నారు. ఆర్థిక స్తోమత కలిగన వారు బబుల్స్ నీటిని కొనుగోలు చేస్తున్నారు. సాగర్‌నీరు అందుబాటులోకి వచ్చాక పూర్వపు నీటి పథకాలు మూలనపడ్డాయి. పామూరు పట్టణంతోపాటు మండలంలో తాగునీటి సమస్య జటిలమైంది. రఘునాథపురం, బొంప్పెద్దుపాడు, కమ్మవారిపాలెం, రేణిమడుగు, పి కట్టకిందిపల్లి, పుట్టంనాయుడుపల్లి, రావిగుంటపల్లి, అయ్యవారిపల్లి, చెంచిరెడ్డిపల్లి, దాదిరెడ్డిపల్లిలో తాగునీటి సమస్య నెలకొంది. మండలంలో పీడబ్ల్యూస్ 21, డీప్‌బోర్లు 55 స్కీంలు ఉండగా 8 స్కీంలుకు నీళ్లు అందక మూతపడ్డాయి. పీసీపల్లి, వెలిగండ్ల మండలాలోని పలు గ్రామాల్లో బోర్లులో నీటిమట్టం తగ్గిపోయింది. సాగరు నీరు అరకొరగా వస్తుండటంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఎండలు వేసవిని మించి ఉండడంతో ఇటీవల వర్షాలకు వచ్చిన కొద్ది పాటి నీరు అడుగంటిపోయింది. దీంతో దాహం కేకలు నెలకొన్నాయి.




బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు

బాలికా విద్యకు ప్రోత్సాహం

కనిగిరి టౌన్ : బాలిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు చెప్పారు. గార్లపేట రోడ్డులోని మోడల్ స్కూల్ విద్యార్థినులకు మంగళవారం ఎమ్మెల్యే కదిరి సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించేందుకు మోడల్ స్కూల్ ద్వారా ప్రభుత్వం ప్రతిభా విద్యార్థులను తయారు చేస్తోంది. అనంతరం 2016-17కు సంబంధించి స్టేట్ ఇండియన్ టాలెంట్ టెస్ట్‌లో 6వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ ఇంగ్లీష్‌లో స్టేట్ 6వ ర్యాంకు, 7వ తరగతికి చెందిన పద్మావతి 4వ ర్యాంకు, 8వ తరగతికి చెందిన యశ్వంత్‌కు సైన్స్‌లో 10వ ర్యాంకు, 9వ తరగతికి చెందిన మోహన్ కృష్ణ మ్యాథ్స్‌లో 19వ ర్యాంకు సాధించి ప్రతిభ కనపరిచి కాంస్యపతకం సాధించారు. వారిని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అభినందించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ చిరంజీవి, ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రాచమల్ల శ్రీను, నాయకులు గాయం తిరుపతిరెడ్డి, అహమ్మద్, నజిముద్దిన్, మస్తాన్‌వలి, పొలిచర్ల రహీం, లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ పీ. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు హుస్సేన్‌పీరా, గౌస్, రమేష్, కుమార్, మంజుషా పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లు అధ్వానం

కనిగిరి : గ్రామీణ రోడ్లు ఆధ్వానంగా తయారైయ్యాయి. కనిగిరి నియోజకవర్గంలో మెటల్ రోడ్లు ఏళ్ళ తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తూరు-కలగట్ల, నిమ్మమహేశ్వరపురం, రాచగుండ్లపాడు నందన మారెళ్ళ-బడుగులేరు,కనిగిరి-తుమ్మకుంట, వంగపాడు-లద్ధిమల్లాపురంల్లు, బల్లిపల్లి-యర్రబల్లి, తాళ్ళూరు-వెంకటేశ్వరపురంరోడ్డు, వెలిగండ్ల మండలంలోని హుస్సేన్‌పురం-నర్సమందాపురం,బల్లవరం రోడ్లు ఆధ్వానంగా ఉన్నాయి. వాహనాల రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లతో నిండిపో యాయి. పంచాయితీ రాజ్ అధికారులు కనీసం చిల్లచెట్లు తొలగించి రోడ్లను మరమ్మతులు చేసే పరిస్థితి లేకుండా పోయింది.



రాళ్లు తేలిన కలగొట్ల రహదారి

సేంద్రియ ఎరువులే మేలు



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారులు

సీఎస్‌పురం (పామూరు) : రైతులు సేంద్రియ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధిం చవచ్చునని ఏవో మణిపార్థసారథి అన్నారు. పెదగోగులపల్లి, వెంగనగుంటగ్రామాల్లో మంగళవారం పోలంపిలుస్తోంది కార్యక్రమంనిర్వహించారు. రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

త్వరితగతిన గృహాలు నిర్మించుకోవాలి

- హౌసింగ్ ఏఈ రామనాథం -

సీఎస్‌పురం(పామూరు) : ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్ళు మంజూరుచేయించుకున్న లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఏఈ రామనాధం అన్నారు. మండలంలోని అరివేముల, చెన్నపునాయునిపల్లి గ్రామాల్లో హౌసింగ్ లబ్ధిదారుల గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఏఈ మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డుకలిగి, అర్హుడైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం గృహాలు మంజూరుచేస్తుందని అర్హత కలిగిన వారుగృహాల మంజూరుకోసం దరఖాస్తులు చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు.గ్రామసభల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు, హౌసింగ్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో సంప్రోక్షణ

చినగంజాం : మండల పరిధిలోని ఆలయాల్లో చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సంపూర్ణ చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి 12.48 గంటల వరకు ఆలయాలను మూసివేశారు. అనంతరం ప్రాతఃకాలంలో దేవాలయాల్లో సంప్రోక్షణ, ఆలయశుద్ధి చేసి తదనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

మార్టూరు: రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రం పొందాలని మండల వ్యవసాయాధికారి కె.వెంకటకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ద్రోణాదుల, చిమ్మిరి బండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులకు నూరు శాతం సబ్సిడీతో దుక్కిలో వేసుకునే జింక్ సల్ఫేట్, పంటపై పిచికారి చేసే సిలేటెడ్ జింక్‌ను సరఫరా చేస్తామన్నారు. బోరాను, జిప్సంను కూడా నూరుశాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామన్నారు. అనంతరం పత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెంట్యాల సత్యన్నారాయణ శివరామకృష్ణ, ఏఈవో మౌలాలి, పెంట్యాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన దొంగ అరెస్టు

మార్టూరు: పట్టణంలోని నాగరాజుపల్లి సెంటర్‌లో మంగళవారం సాయంత్రం అంతర్‌జిల్లాల నేరస్తుడు గుంటూరు జిల్లా యడ్డపాడుకు చెందిన బత్తుల సాంబశివరావును మార్టూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అరెస్టు చేశారు. ఈ నెల 2వ తేదీన స్టేట్ బ్యాంక్ వెనుక ఉన్న మట్టా ప్రవీణ్‌బాబుకు చెందిన మోటారుసైకిల్ చోరీకి గురైంది. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి అద్దంకి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

బదిలీ సందర్భంగా సన్మానం

చినగంజాం : చినగంజాం రైల్వేస్టేషన్ బుకింగ్ క్లర్కులుగా పనిచేస్తున్న పెరుగు సాంబశివరావు, సయ్యద్ సిరాజ్‌లు బదిలీపై వేటపాలెం, బాపట్లకు వెళుతున్న సందర్భంగా మంగళవారం అభినందన కార్యక్రమం జరిగింది. అనంతరం వారిని సత్కరించారు. ఒంగోలు రైల్వేస్టేషన్ నుంచి కిషోర్‌కుమార్, సుష్మలు ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఎస్ కె.ఎం.మీనా, స్టేషన్ కమర్షియల్ క్లర్కు రాజశేఖర్, ఎలక్ట్రీషియన్ కోమట్ల గంగాధర్‌రెడ్డి, రిటైర్డ్ గార్డు కుక్కల వెంకటేశ్వరరెడ్డి, టెలికాం ఆపరేటర్ నాగేశ్వరరావు, రైల్వే సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

ఇసుక దర్శిలో ఇంటింటి సర్వే

- రక్త నమూనాల సేకరణ
- పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో


ఇసుక దర్శిలో పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవీలత

మార్టూరు: మండలంలోని ఇసుక దర్శి గ్రామంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారు. గ్రామంలో విష జ్వరాలకు గురైన వారి వివరాలు సేకరించారు. సోమవారం గ్రామానికి చెందిన షేక్ ఇంతియాజ్ బేగం విషజ్వరం, ఇతరత్రా అనారోగ్య కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే. అంతేకాకుండా గత వారంరోజుల నుంచి గ్రామంలో ఎక్కువ మంది విష జ్వరాలతో బాధపడుతున్నారు. వారిలో 20 మందికి పైగా చిలకలూరిపేటలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నా రు. అయితే సోమవారం వివాహిత మృతిచెందడంతో డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవీ లత ఆమె ఇంటికి వచ్చారు. వివిధ మెడికల్ రిపోర్టులను పరిశీలించారు. ఇంకా ద్రోణాదుల పీహెచ్‌సీ పరిధిలోని 15 మంది ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు భూపతి, ఒంగోలు నుంచి వచ్చిన ఏఎంవో మధుసూదనరావులు గ్రామంలో సర్వే చేస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి నీటి తొట్లలో ఎబెట్, సైడ్ కాలువల్లో దోమల గుళికలు, రక్త పరీక్షలు చేశారు. వైద్యులు భానుప్రకాష్, పాపారావులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సైడు కాల్వల పూడికతీత, మురుగు కాలువల్లో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టారు.


రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

50 శాతం రాయితీపై రైతులకు జీలుగు విత్తనాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో మేరమ్మ

చినగంజాం : జీలుగు విత్తనాలు 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎన్.మేరమ్మ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నీలాయిపాలెం, పూలవారిపాలెం గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వరినారుమడిలో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలని వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. రైతులు సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని అన్నారు. సమగ్రపోషక యాజమాన్యంలో భాగంగా భూమిలో జింక్, ఇనుము లోపాలు సవరించుకోవాలని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకుని సాగు ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడు లు సాధించాలని అన్నారు. సేంద్రీయ ఎరువుల తయారీ విధానాన్ని గురించి రైతులకు వివరించారు. వరి పంటలో నారు మడి యజమాన్యం, విత్తన మోతాదు, విత్తనశుద్ధి తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భరత్, ఎంపీఈవో చెన్నయ్య, రైతులు ఆర్.సురేంద్ర, మండవ రంగారావు, టి.ఆదినారాయణ, ఎం.సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు ప్రాంతంలో భారీ వర్షం

- శివారు కాలనీల్లోకి చేరిన నీరు
- విరిగిపడిన చెట్లు
- 5 గంటల పాటు నిలిచిన విద్యుత్ సరఫరా

పర్చూరు: పర్చూరు ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోతలా సుమారు రెండు గంటలపాటు వర్షం కురవటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వర్షంతో పాటు ఈదురు గాలులు వీయటంతో పలుచోట్ల చెట్లు విరిగిపడి సుమారు 5 గంటల పాటు విద్యుత్ సరఫరా చిలిచిపోయింది. రాత్రి 9 గంటలకు అధికారులు శ్రమించి గృహాలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. భారీ వర్షం వల్ల మెట్టపైర్లకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, వర్షం లేక ఎండిపోతున్న పత్తి పంటకు మేలు చేకూర్చిందని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్టూరులో విరిగిన స్థంభం

మార్టూరు: మార్టూరు ప్రాంతంలో మంగళవారం సాయంత్రం అరగంట సేపు ఓ మోస్తరు వర్షం కురిసింది. మార్టూరు, వలపర్ల గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో రాజుపాలెం గ్రానైట్ పరిశ్రమలు ఉన్న రోడ్డులో ఓ విద్యుత్ స్థంభం పడిపోయింది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కొణిదెన రోడ్డులో షాపుల వద్ద నీళ్లు నిలబడిపోగా నాగరాజుపల్లి సెంటర్ వద్ద పంచాయతీరాజ్ గృహం వద్ద భారీగా వర్షపునీరు నిలిచాయి. వలపర్ల గ్రామంలో సినిమా హాలు వద్ద నుంచి మార్కండేయ నగర్, జడ్పీ స్కూల్ వరకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. ముస్లిం కాలనీలోని రోడ్లన్నీ మురుగు కాలువలతో విపరీతమైన దుర్వాసన వ్యాపించాయి. రాజుపాలెం, మార్టూరు, ద్రోణాదుల, జాగర్లమూడి గ్రామాల్లో జూట్ పంట వేసిన రైతులు వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


మార్టూరు పంచాయతీరాజ్ అతిథిగృహం ముందు నిలిచిన నీరు



పర్చూరులో భారీ వర్షంతో కాలువలను తలపిస్తున్న రహదారులు, దేవరపల్లిలో జలమయమైన శివారు కాలనీలు

యోగా పోటీల్లో శంకరరావుకు గోల్డ్ మెడల్

నాగులుప్పలపాడు : యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులో నిర్వహించిన పోటీల్లో అండర్-35 విభాగంలో ఉప్పుగుండూరుకు చెందిన తామిశెట్టి శంకరరావు గోల్డ్ మెడల్ సాధించారు. గ్రామానికి చెందిన దండి సాయికిరణ్ 8 నుంచి 11 సంవత్సరాల విభాగంలో మూడో స్థానం సాధించారు. మంగళవారం ఉప్పుగుండూరులోని యోగా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు.

ఉపాధి కూలీల
వేతన వెతలు

- రెండు నెలలుగా అందని కూలి
- రూ. 30లక్షలకు పైగా నిలిచిన చెల్లింపులు
- పట్టించుకోని అధికారులు



నాగులుప్పలపాడు : ఉపాధి కూలీలను వేతన కష్టాలు వెంటాడుతున్నాయి. రెండు నెలలుగా కూలి సొమ్ము అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అటు వ్యవసాయ పనులు లేక, ఇటు ఉపాధి కూలి చెల్లింపులు జరక్క కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోతున్నారు. మండలంలో 23 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే రూ. 30లక్షల మేర చెల్లింపులు నిలిచిపోయాయి. కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం విషయంలో నెలకొన్న సమస్య ఇందుకు కారణమైంది. పరిస్థితిని చక్కదిద్దాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోకపోవడంతో అనేక కుటుంబాలు పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొంది.

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులు జరుగుతున్నాయి. రోజుకు సుమారు 8వేల మంది కూలీలు హాజరవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా వర్షాలు లేని కారణంగా వ్యవసాయ పనులను ప్రారంభం కాలేదు. దీంతో కూలీలకు ఉపాధి హామీ పనులే ప్రధాన ఆధారమయ్యాయి. వీరిలో అధిక మందికి రోజువారీ వచ్చే కూలి సొమ్మే కుటుంబ పోషణకు ఆధారం. అయితే ఎనిమిది వారాల నుంచి ఉపాధి హామీ నగదు చెల్లింపులు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లోని కిరాణా దుకాణాల్లో ఇప్పటికే అప్పు పెరిగిపోవడంతో వ్యాపారులు కొత్తగా అప్పు ఇవ్వడం లేదు. పాత బాకీ చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు.

ఉపాధి హామీ కూలీలందరికీ వారివారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో కూలి నగదు జమ అవుతుంది. అయితే బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానంలో లోపాల కారణంగా రెండు నెలలుగా సుమారు రూ. 30లక్షలకు పైగా నగదు చెల్లింపులు నిలిచిపోయాయి. ఉపాధి కూలీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని డ్వామా అధికారులు చెప్తున్నప్పటికీ బ్యాంకు సిబ్బంది మాత్రం పని ఒత్తిడి అంటూ ఆ ప్రక్రియను చేపట్టడం లేదు. కొందరు ఇప్పటికే ఒకటి రెండుసార్లు ఆధార్ అనుసంధానం చేసుకున్నప్పటికీ కూలి సొమ్ము అందని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించి వారంవారం నగదు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

కుటుంబ పోషణ భారం



ఉపాధి హామీ ద్వారా వచ్చే కూలి మాత్రమే మాకు ఆధారం. అయితే రెండు నెలలుగా అది అందలేదు. దీంతో కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కిరాణా షాపుల్లో అప్పు కూడా ఇవ్వడం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

- బండారు సరోజిని

పొదుపు డబ్బులు కట్టేందుకూ ఇబ్బంది



ఉపాధి పనుల ద్వారా వచ్చే కూలితో పొదుపు సొమ్ము కట్టేవాళ్లం. డ్వాక్రా గ్రూపుల ద్వారా తీసుకున్న రుణాలన చెల్లించే వాళ్లం. మిగిలిన సొమ్మును కుటుంబ అవసరాలకు వినియోగించే వాళ్లం. ఎనిమిది నెలలుగా కూలి డబ్బు అందక ఇబ్బంది పడుతున్నాం.

- వి. వైడూర్యం

విత్తన శుద్ధితో బహుళ ప్రయోజనాలు

చీమకుర్తి: విత్తనశుద్ధి వలన రైతులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని ఊబచెత్తపాలెంలో గ్రామీణ విత్తనాభివృద్ధి కింద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నారు పోసే ముందు కిలో విత్తనాలకు సూడోమోనాస్ 10 గ్రాములు కలిపి శుద్ధి చేయడం ద్వారా అగ్గి తెగులు నివారించుకోవచ్చని సూచించారు. నాట్లు వేయటానికి 15 రోజులు ముందు పొలాన్ని దమ్ము చేయడం మంచిదని తెలిపారు. కార్యక్రమంలో ఏవో గోపీచంద్, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల బహూకరణ

సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు చీమలదిన్నె వెంకటేశ్వర్లు, పరిటాల రాఘవ, మన్నం సుబ్బారావు మంగళవారం బీరువాలను బహూకరించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం దయాకరరావు, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం చవలం ఏసుదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగమూరులో క్రాఫ్టు టీచర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన టి. అంకయ్యను పాఠశాల ఛైర్మన్ రామారావు, హెచ్ఎం బాలినేని సుమతి తదితరులు ఘనంగా సన్మానించారు.

10న విద్యా సంస్థల బంద్

చీమకుర్తి : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్తబంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు శ్రీనాథ్ కోరారు. స్థానిక పంగులూరి కిష్టయ్య భవన్‌లో మంగళవారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పి. విజయ్, రాము, హరికృష్ణ, అజయ్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

తక్కెళ్లపాడు, కళ్లగుంటల్లో గ్రామసభలు

నాగులుప్పలపాడు : ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన గ్రామ సభలు మంగళవారం కె.తక్కెళ్లపాడు, కండ్లగుంట గ్రామాల్లో నిర్వహించారు. ప్రజాసాధికార సర్వే ద్వారా గుర్తించిన లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించారు. కె. తక్కెళ్లపాడులో ఈవోఆర్‌డీ బి. సుబ్బారావు, ఏఈ చలమయ్య, కండ్లగుంటలో తహసీల్దార్ జి. సుజాత, వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగాల లాజర్ పాల్గొన్నారు.

ఉప్పుగుండూరును సందర్శించిన మెడికోలు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): స్వస్థ విద్యా వాహిని పథకం కింద మెడికోలో మంగళవారం ఉప్పుగుండూరు గ్రామాన్ని సందర్శించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్దబ్బాయి నుంచి పలు వివరాలు సేకరించారు.



ఏర్పాట్లు చేస్తున్న వారికి సూచనలు ఇస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

శిద్దా షష్టిపూర్తి వేడుకలకు భారీ ఏర్పాట్లు

చీమకుర్తి : రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు షష్టిపూర్తి వేడుకలకు చీమకుర్తిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే శిద్దాకు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలోని టీడీపీ నాయకులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని హరిహర క్షేత్రంలో బుధ, గురువారాల్లో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించనున్నారు. ఆ ఏర్పాట్లను మంత్రి శిద్దా మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు క్రాంతి గడ్డ రమణయ్య, మన్నం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

క్వారీల్లో జీరో స్థాయికి ప్రమాదాలు

- రెండో రోజూ క్వారీలను తనిఖీ చేసిన డీడీఎంఎస్‌లు

చీమకుర్తి : గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకు వచ్చేందుకు యజమానులు, కార్మికులు సమన్వయంతో కృషి చేయాలని మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్లు నీరజ్‌కుమార్, రాములు సూచించారు. భద్రతా వారోత్సవాల్లో రెండోరోజైన మంగళవారం కూడా వారు చీమకుర్తి పరిసరాల్లోని పలు క్వారీలను సందర్శించారు. అనంద్, సదరన్, సూర్యా, బీవీఎల్, హరిప్రియ కంపెనీలకు చెందిన క్వారీలకు వెళ్లి అక్కడ భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ఆనంద్ క్వారీలో మొక్కలు నాటారు. వారి వెంట వారోత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ ఆనంద్, మైన్స్ మేనేజర్లు, క్వారీ యజమానులు పాల్గొన్నారు.



క్వారీని పరిశీలిస్తున్న డీడీఎంఎస్‌లు



కర్నూల్ రోడ్డులో నిల్వ ఉన్న నీరు

చీమకుర్తిలో భారీ వర్షం

చీమకుర్తి : మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు గంట సేపు ఎడతెరిపి లేకుండా పడింది. పట్టణంలోని కర్నూలు రహదారిపై వర్షపు నీరు భారీగా చేరడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సూర్యనగర్‌లోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. ఈ వర్షంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

83 మంది టీచర్లకు సత్కారం

- చీమకుర్తి ఎంఈవో కొత్త సంప్రదాయం

చీమకుర్తి : మండల విద్యాశాఖాధికారి టి. కిషోర్‌బాబు సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసి ఇటీవల బదిలీ అయిన 83 మంది ఉపాధ్యాయులను సొంత ఖర్చులతో సన్మానించారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు, రమేష్, ఏపీటీఎఫ్ నాయకులు ఎం. శ్రీనివాసులు, బి. నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థల సేకరణ లేకుండా ఏ విధంగా గృహాలు నిర్మిస్తారు

ఒంగోలు కలెక్టరేట్ : స్థల సేకరణ చేయకుండానే లక్షల గృహాలు నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ నగర సమితి కార్యదర్శి యు. ప్రకాశరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇళ్లు లేని నిరుపేదలు గృహాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. నగరంలో మూడేళ్ల నుంచి ఎన్ని గృహా నిర్మాణాలు నిర్మించారని ప్రశ్నించారు. స్థల సేకరణ చేసి అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

● వర్షం వచ్చే.. మురుగు తెచ్చే


నెల్లూరు బస్టాండ్‌లో వాన


24వ డివిజన్‌లో ఇంట్లోకి వచ్చిన నీటిని బయటపోస్తున్న మహిళ


వాననీటిలోనే వెళ్తున్న మహిళ


వర్షం కురవడంతో పూల పూల మొక్కలు కొంటున్న మహిళలు


పాతమార్కెట్ సెంటర్‌లో..


బండ్లమిట్ట సెంటర్‌లో భారీ నిర్మాణానికి తవ్వి వదిలేయడంతో స్థానికుల ఇక్కట్లు

నగరంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి మురుగుకాలువలు, రోడ్లు పొంగిపొర్లాయి. ఏకబిగిన గంట కురవడంతో చాలాచోట్ల కాలువల సామర్థ్యానికి మించి వాననీరు రావడంతో వ్యర్థాలన్నీ రోడ్డుపైకితేలాయి. ఇంకొన్ని బజార్లలో ప్రణాళికారహితంగా కాలువలు నిర్మించడంతో రోడ్డెక్కిన మురుగు వల్ల ప్రజలు ఇబ్బందిపడ్డారు. బండ్లమిట్ల సెంటరు, నెల్లూరుబస్టాండ్, రాజాపానగల్ రోడ్డు, పాతమార్కెట్టు, తులసీరాంథియేటరు, ఆర్టీసీబస్టాండు తదితర ప్రాంతాల్లో రోడ్లపైనే వర్షపు నీరునిల్వ చేరింది. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత చాలా ప్రాంతాల్లో నిదానంగా మురుగు వెళ్లడంతో ప్రజల ఇక్కట్లు తొలగాయి.


దర్గా సెంటర్ వద్ద


పీవీఆర్ బాలికల పాఠశాల వద్ద విరిగిన చెట్టు

నగరంలో నేడు

నేడు ప్రభుత్వ సలహాదారు పరకాల రాక

ఒంగోలు కలెక్టరేట్ : ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ బుధవారం జిల్లాకు రానున్నారు. ఉదయం ఏడుగంటలకు విజయవాడలో బయలు దేరి 9గంటలకు ఒంగోలు చేరుకుంటారు. ఉదయం పది గంటలకు ఒంగోలులో బయలు దేరి వినోదరాయునిపాలెం చేరుకుంటారు. అక్కడ జరిగే కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు వినోదరాయునిపాలెంలో బయలు దేరి విజయవాడకు వెళ్తారు.

బొద్దులూరివారిపాలెం సర్పంచ్ శ్రీధర్ మృతికి నివాళి

ఒంగోలు రూరల్ : మండలంలోని బొద్దులూరివారిపాలెం సర్పంచ్ మలినీడి శ్రీధర్(40) మంగళవారం తెల్లవారుజా మున గుండెనొప్పితో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహానికి ఈఓఆర్‌డీ ఎ. బాలచెన్నయ్య, వెలుగు సీసీ వై.సాంబయ్య, గ్రామ కార్యదర్శి ఎన్. శ్రీనివాసరావు, సందర్శించి నివాళి అర్పించారు. చంద్రన్న భీమా పథకం కింద సహజ మరణం అయినందున ఐదు వేల రూపాయల నగదును మృతుని భార్యకు అందజేశారు.

తాగునీటి కష్టాలు తీర్చాలి

ఒంగోలు కార్పొరేషన్ : నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలో తాగునీటి కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. కార్పొరేషన్‌లో విలీనమైన ఆరేళ్లు కావస్తున్నా నేటికీ అక్కడి ప్రజల అవసరాలు తీరడం లేదు. తాగునీరు సరఫరా లేకపోవడంతో అధికారులు ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నారు. అవి అరకొరగా వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వ పాఠశాల ఏరియా, శివాలయం వెనుక బజారు కాలనీల మహిళలు వాపోయారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి తాగునీటిని సమృద్ధిగా సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

అన్న క్యాంటిన్ ఏర్పాట్లకు స్థల పరిశీలన


పాత రిమ్స్ ఆవరణలో అన్న క్యాంటిన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్ : నగరంలో నూతనంగా నిర్మించనున్న అన్న క్యాంటిన్‌ల ఏర్పాటుకు కార్పొరేషన్ అధికారులు చర్యలు వేగవంతం చేశారు. ఈ మేరకు నగర కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ, మునిసిపల్ ఇంజనీర్ డి. సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కే వెంకటేశ్వర్లు పలువురు సిబ్బంది స్థల పరిశీలన చేశారు. రిమ్స్, పాత రిమ్స్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లోని రైతు బజార్, మంగమూరు రోడ్, ఫ్లైఓవర్ బ్రిడ్జి, దక్షిణ బైపాస్ ప్రాంతాల్లో పర్యటించారు. సెప్టెంబరు మొదటి వారం నాటికి అన్న క్యాంటిన్‌లు ప్రారంభించనున్నట్లు కమిషనరు తెలిపారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా
రత్నమహల్--- ఫిదా
గోపి --- దర్శకుడు
సాయిసరోజ్ -- దర్శకుడు
తులసీరాం --- బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్
జయరాం --- దువ్వాడ జగన్నాథం
గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----
నక్షత్రం, గౌతమ్‌నంద, నిన్నుకోరి, జబ్ హరీమిట్ సీజల్

రెండు వ్యాధులకు ఒకే మందును వేయించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌తో కలిసి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు రెండు వ్యాధులకు కలిపి ఒకే టీకాను వేయించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లయన్స్ క్లబ్ ఒంగోలు ఉమెన్ సిటిజన్స్ అధ్యక్షురాలు మేడికొండ రచన పేర్కొన్నారు. మంగళవారం నెక్స్‌జన్ స్కూలులో రచన ఆధ్వర్యంలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను పిల్లలకు వేశారు. నగరంలోని అన్ని పాఠశాలల్లో 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శిరీషా రాణి, సభ్యులు పగడాల సుప్రజ, శైలజ, హేమవతి, మల్లిక పాల్గొన్నారు.


బాలికకు టీకా వేయిస్తున్న లయన్స్ క్లబ్ ఉమెన్ సిటిజన్స్ సభ్యులు

ఒంగోలు నుంచి విజయవాడ వైపు..

రైలు నెం.	రైలు పేరు	నుంచి-వరకు	సమయం
12709	సింహపురి	గూడూరు-సికింద్రాబాద్	20:40
17487	తిరుమల	తిరుపతి-విశాఖపట్నం	00:53
22802		చెన్నై - విశాఖపట్నం (ఆదివారం)	01:28
12829		చెన్నై - భువనేశ్వర్ (శనివారం)	01:28
12852		చెన్నై -బిలాస్ పూర్ (మంగళ)	01:28
22870		చెన్నై-విశాఖపట్నం (బుధవారం)	01:28
12664	తిరుచ్చి	తిరుచునాపల్లి-హౌరా (బుధ,శని)	03:10
12666		కన్యాకుమారి-హౌరా (ఆది)	03:10
15929		చెన్నై - ఎగ్మోర్-గౌహతి (శుక్ర)	03:10
12897		పాండిచ్చేరి-భువనేశ్వర్ (గురు)	03:10
22646	అహల్య నగరి	త్రివేండ్రం-ఇండోర్ (ఆది)	03:30
22648	కోర్బా	త్రివేండ్రం-కోర్బా (మంగళ, శుక్ర)	03:30
12522		ఎర్నాకులం- బరోని (శని)	03:30
12512	రప్తీసాగర్	త్రివేండ్రం-ఘోరక్‌పూర్(సోమ,బుధ,గురు)	03:30
12840	మెయిల్	చెన్నై - హౌరా	03:45
13352	బొకోరో	అలప్పీ-ధనబాద్-టాటా	04:27
17229	శబరి	కొచ్చివేలి-హైదరాబాదు	04:40
12864	యశ్వంత్‌పూర్	యశ్వంతపూర్-హౌరా	06:53
12611	గరీబ్ రథ్	చెన్నై-నిజాముద్దీన్(శని)	09:50
17405	కృష్ణా	తిరుపతి-అదిలాబాద్	09:58
16031	అండమాన్	చెన్నై-జమ్ముతావి(బుధ,గురు,ఆది)	10:26
16093	లక్నో	చెన్నై-లక్నో (మంగళ, శని)	10:26
12515	గౌహతి	త్రివేండ్రం-గౌహతి	10:50
12509		బెంగుళూరు-గౌహతి(గురు,శుక్ర,శని)	10:50
16309		యర్నాకులం-పాట్నా(మంగళ,బుధ)	10:50
12077	జనశతాబ్ది	చెన్నై-విజయవాడ (మంగళ మినహా)	11:45
12643		త్రివేండ్రం-నిజాముద్దీన్(బుధ)	11:36
12645	మిలీనియం	యర్నాకులం-నిజాముద్దీన్ (ఆది)	11:36
12390		చెన్నై - గయా (మంగళ)	12:01
12842	కోరమాండల్	చెన్నై-హౌరా	12:50
16317	హిమసాగర్	కన్యాకుమారి-జమ్ముతావి (శని)	13:45
15905		కన్యాకుమారి-బిబ్రానగర్ (పట్టణం) (ఆది)	21:05
16687	నవయుగ	మంగళూరు-జమ్ముతావి (మంగళ)	13:33
12659	గురుదేవ్	నాగర్‌కోయిల్-షాలిమార్ (సోమ)	13:45
12656	నవజీవన్	చెన్నై-అహ్మదాబాద్	13:57
22641		త్రివేండ్రం-షాలీమార్ (శుక్ర,ఆది)	14:31
12507		త్రివేండ్రం-షాలీమార్ (బుధ)	14:31
15901		యశ్వంత్‌పూర్-దిబ్రూఘర్ టౌన్(మంగళ)	14:31
22611		చెన్నై-న్యూజల్పాయిగురీ (బుధ)	15:05
17480		తిరుపతి-పూరి (గురు,ఆది లేదు)	15:22
17482		తిరుపతి-బిలాస్‌పూర్ (గురు, ఆది తప్ప)	15:22
22880		తిరుపతి-భువనేశ్వర్ (ఆది)	16:45
18568		కొల్లం-విశాఖ (శని)	16:45
16359		ఎర్నాలకులం-పాట్నా(ఆది)	17:45
15119		రామేశ్వరం-మద్వాండ్ (గురు)	17:45
12712	పినాకినీ	చెన్నై- విజయవాడ	18:29
22613	హల్దియ	చెన్నై-హల్దియ (గురు)	19:00
22852	వివేక్	మంగుళూరు-సంత్రాగచ్(ఆది)	19:00
12890		యశ్వంతపూర్-టాటా (సోమ)	19:00
12375		చెన్నై-అసన్‌సోల్(శని)	19:00
12890		యశ్వంత్‌పూర్-టాటా(సోమ)	19:00
12295	సంఘమిత్ర	బెంగళూరుసిటీజంక్షన్-పాటలీపుత్ర రోజూ	19:54
12578	భాగ్‌మతి	బెంగళూరు-దర్భంగా (శని)	20:37
12763	పద్మావతి	తిరుపతి-సికింద్రాబాద్(గురు, ఆది లేదు)	20:50
15905		కన్యాకుమారి-దిబ్రూనగర్(శుక్ర)	21:00
22860		చెన్నై-పూరి (సోమ)	21:00
22826		చెన్నై-షాలిమార్ (గురు)	21:00
22606		విల్లుపురం-పుర్లియా (శని)	21:00
12603	హైదరబాదు	చెన్నై-హైదరాబాద్	21:27
12669	గంగా-కావేరి	చెన్నై-చాప్రా (సోమ, శని)	21:45
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	21:59
12733	నారాయణాద్రి	తిరుపతి-సికింద్రాబాద్	22:18
17643	సర్కారు	చెన్నైఎగ్మోర్ - కాకినాడ	22:37
12759	చార్మినార్	చెన్నై-హైదరాబాదు	22:43
12615	జీటీ	చెన్నై-ఢిల్లీ సరై రోహిల	23:25
17401		తిరుపతి-మచిలీపట్నం	23:37
12253		యశ్వంత్‌పూర్-బాగల్‌పూర్(శని)	23:53
16864		మన్నార్‌గుడి-భగత్‌కోటి(మంగళ)	00:30

ప్యాసింజర్ రైళ్ల సమయాలు

57641	బిట్రగుంట-విజయవాడ	05:30
57257	తిరుపతి-కాకినాడ	07:25
57277	గూడూరు-విజయవాడ	09:10
67257	ఒంగోలు-తెనాలి	12:35
67260	ఒంగోలు-విజయవాడ	14:35
67279	గూడూరు-ఒంగోలు	18:15
67297	ఒంగోలు-విజయవాడ	18:35
57329	తిరుపతి-గుంటూరు	20:19

ఉద్యోగ విరమణ వయస్సు పెంపుపై ఎన్ఎంయూ హర్షం


ఒంగోలు వ్యవసాయం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును 58 నుంచి 60 ఏళ్లకు పెంచినందుకు ఏపీ ఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ ప్రకాశం రీజియన్ సెక్రటరీ ఎస్‌పీ రావు మాట్లాడుతూ తాము అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి ఆర్టీసీ ఉద్యోగుల వయో పరిమితిని పెంచాలని కోరామని, దాంతో స్పందించి మంగళవారం జీవో నెంబరు 138 జారీ చేశారని హర్షం వెలిబుచ్చారు. దీనివల్ల ఆర్టీసి కార్మికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతి

ఒంగోలు క్రైం : అనుమానాస్పద రీతిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న వెంకటేశ్వర డార్మెంటరీ వద్ద మంగళవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. దొనకొండ మండలం బీబీపురానికి చెందిన సయ్యద్ నజీర్ రెహమాన్ ఇంటి దగ్గర నుంచి ఒంగోలు వచ్చి అర్ధరాత్రి సమయంలో ఆటోలో కూర్చుని నిద్రపోయాడు. తెల్లవారు జామున ఆటో డ్రైవర్ లేపే సరికి రెహమాన్ నిద్రలేవలేదు. పరిసర ప్రాంత వాసులు 108 సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి పరిశీలించి రెహమాన్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు ఎస్సై శివనాచారయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేదాలను భావితరాలకు అందించాలి

ఒంగోలు కల్చరల్ : వేదాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కళాతపస్వి కె.విశ్వనాథ్ చెప్పారు. మంగళవారం ఉదయం ఆయన మంగమూరు రోడ్ ఆదిశంకరనగర్‌లోని జగద్గురు ఆదిశంకర వేద స్మార్త పాఠశాలను సందర్శించారు. అక్కడ వేద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో ఆయన కొద్దిసేపు వేదాల ప్రాశస్త్యం గురించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులను ఆయన శాలువతో సత్కరించి ఆశీర్వదించారు. అంకితభావంతో వేదపాఠశాలను నడుపుతున్న నిర్వాహకులు గూడా రామ్మోహన్, విజయలక్ష్మి దంపతులను ఆయన అభినందించారు. వేదపాఠశాల పండితులు కె.విశ్వనాథ్‌ను పట్టువస్త్రాలతో, వేదోక్త ఆశీర్వచనంతో సత్కరించారు.


సినీ దర్శకుడు విశ్వనాథ్

అట్రాసిటి కేసు నమోదు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, గౌతమబుద్ధిని విగ్రహాల దిమ్మెలను కూల్చిన అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఐఎల్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సుందరం డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లో విగ్రహాల దిమ్మెలు కూల్చిన ప్రాంతంలో మంగళవారం జరిగిన ధర్నాలో వరప్రసాద్, బాబు బ్రహ్మాజి, దాసరి సంగీతరావు, చీదర్ల నారాయణ, అంజయ్య, దాసరి మారుతి, ఉమామహేశ్వరరావు, చింతా లక్ష్మయ్య, శివకృష్ణ, నరసింహారావు, శ్రీను, పేరయ్య, కోటయ్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

ఆత్మవిశ్వాసమే ఆలంబన

- జడ్జీ రాజావెంకటాద్రి

ఒంగోలులీగల్ : ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని జయించి లక్ష్యాలను చేరుకోవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి టి.రా జావెంకట్రాద్రి పేర్కొన్నారు. నగరంలోని బధిరుల పాఠశాలను మంగళవారం జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యనభ్యసించడం ద్వారా సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగవచ్చన్నారు. శారీరక వైకల్యం ఉన్న వారందరూ అధైర్య పడాల్సిన పనిలేదని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయానంద్, వైస్ ప్రిన్సిపాల్ బాలక్రిష్ణ, ఉపాధ్యాయులు నిర్మలాదేవి, పద్మజ, లలితమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్జి రాజావెంకటాద్రి

ఈవీఎంల అప్‌డేట్‌ను పరిశీలించిన కలెక్టర్


ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు కలెక్టరేట్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం)ల మొబైల్ యాప్ అప్‌లోడ్‌ను జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ పరిశీలించారు. స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం ఈ ప్రక్రియను ప్రారంభించారు. 2016కు ముందు తయారు చేసిన 69 ఈవీఎంలను మొబైల్ యాప్‌ద్వారా డేటాను అప్‌లోడ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఆర్డీవో కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వర్షాలు పడితే వరి పంట సాగు చేయాలి

ఒంగోలు రూరల్ : కరణం బలరామకృష్ణమూర్తి ఎత్తిపోతల పథకం కింద గుండ్లకమ్మలో నీటి పరిస్థితిని బట్టి వరి సాగు చేసుకోవాలని ఏవో వేణుగోపాల్ చెప్పారు. మండలంలోని బొద్దులూరివారిపాలెంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రిజర్వాయర్‌కు నీరు సమృద్ధిగా నీరు రాకుంటే వరి సాగు చేయవద్దని సూచించారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా పొలాలకు ఎరువుల వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కంజుల రామకృష్ణారెడి, భూమన పద్మిని పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఎండీని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు


విజయ్‌కుమార్‌ను అభినందిస్తున్న ఏపీఆర్ఎస్ఏ నేతలు

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా పర్యటనకు వచ్చిన ఎస్సీ కార్పొరేషన్ ఎండీ, జిల్లా పూర్వ కలెక్టర్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. విజయకుమార్‌ను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు కలిశారు. స్థానిక ఎన్ఎస్‌పీ అతిథిగృహంలో మంగళవారం రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేవెల్ నరసింహారావు ఆధ్వర్యంలో విజయకుమార్‌ను కలిసి బొకే ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పిన్నిక మధుసూదన్, జిల్లా కోశాధికారి జమ్ములమడుగు దానియేలు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు ఊతకొలు శ్రీనివాసులు, తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.